


# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక



## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326



రంగారెడ్డి | సంపుటి : 3 | సంచిక : 230 | పేజీలు : 12 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | ఆదివారం 28 డిసెంబర్ 2025 | వెల : 4/-


# కేబినెట్ విస్తరణపై సీఎం కసరత్తు



- కొత్త ఏడాదిలో కాబోయే మంత్రులు వీరేనా?
- కొత్త సంవత్సరంలో కొత్త కేబినెట్. ఎవరికి దక్కేనో ఛాన్స్?
- ఇదే ఇప్పుడు తెలంగాణ కాంగ్రెస్‌లో చర్చ
- ఖాళీగా ఉన్న బెర్త్‌లను భర్తీ చేసి.. ఫుల్ టీమ్‌తో సరికొత్త పాలనకు శ్రీకారం చుట్టేందుకు రేవంత్ కసరత్తు చేస్తున్నారు
- ఇంతకీ.. కేబినెట్‌లో ఎవరికి చోటు దక్కబోతోంది?
- పదవులు ఆశించి భంగపడ్డ వారికి పార్టీ ఎలాంటి న్యాయం చేయబోతోంది?
- డిప్యూటీ స్పీకర్‌గా రామచంద్రనాయక్

హైదరాబాద్

తెలంగాణ సీఎం రేవంత్ మరోసారి ఢిల్లీ బాటపట్టారు. శనివారం జరగబోయే అచిఅ సమావేశంలో పాల్గొనబోతున్నారాయన. ఆ తర్వాత పార్టీ పెద్దలతో రేవంత్ భేటీ అవుతారు. ఫుల్ కేబినెట్ కూర్పు కోసం అధిష్టానంతో రేవంత్ చర్చలు జరుపుతారని పార్టీలో జోరుగా ప్రచారం జరుగుతోంది. జనవరి 1 తర్వాత.. విస్తరణ ఉంటుందనే ప్రచారం కూడా ఉంది. ఇద్దరికి మాత్రమే అవకాశం రేవంత్ కేబినెట్‌లో ప్రస్తుతం ఇద్దరికి మాత్రమే ఖాళీ ఉంది. ఆ రెండు బెర్త్‌ల కోసం పలువురు కీలక నేతలు పోటీ పడుతున్నారు. ముఖ్యంగా ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి పేర్లు వినిపిస్తున్నాయి. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కోటాలో మంత్రి పదవి ఆశిస్తున్నారు మల్‌రెడ్డి రంగారెడ్డి. పార్టీ రాష్ట్ర ఇంచార్జ్ మీనాక్షితో పాటు పీసీసీ చీఫ్ గతంలోనే హామీ ఇచ్చారని చెప్తున్నారాయన. గత విస్తరణ - మిగతా3లో



## మరో దేశవ్యాప్త ప్రజా ఉద్యమానికి రెడీ

- సీడబ్ల్యూసీలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే
- ఎంజీఎన్ఆర్ఈజీఏ రద్దుతో కోట్లాది పేదలకు ఉపాధి కరువు
- పథకాన్ని రద్దు చేయడం(పేరు మార్చడం)మహాత్మా గాంధీకి అవమానమే
- యూపీఏ హయాంలో.. దళితులు, ఆదివాసీలు, మహిళలకు భరోసా ఇచ్చిన పథకం
- అలాంటి పథకాన్ని ఎలాంటి అధ్యయనం లేకుండా రద్దు చేశారు

# పంచాయతీ ఎన్నికలు క్వార్టర్ ఫైనల్ మాత్రమే

- ఇంకా సెమీ ఫైనల్, ఫైనల్ ఉన్నయ్ : కేటీఆర్
- పంచాయతీల నిధులు ఎవని అత్త సొమ్ము కాదు
- 'బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి రావాలె, కేసీఆర్ మళ్లీ సీఎం కావాలె' అన్నది మనందరి కోరిక, ఈ రాష్ట్ర ప్రజల అందరి కోరిక
- కార్యకర్తలు ఒక్కొక్కరు ఒక్కో కేసీఆర్‌లా అద్భుతంగా కొట్లాడిండ్రు
- దేశంలో ఎక్కడా లేని విధంగా పల్లెలను తీర్చిదిద్దుకున్నం



మహబూబాబాద్

రాష్ట్రంలో ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికలు క్వార్టర్ ఫైనల్ మాత్రమేనని, సెమీ ఫైనల్, ఫైనల్ పోటీలు ముందుముందు ఉన్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. సెమీ ఫైనల్, ఫైనల్‌లో కూడా అద్భుత ఫలితాలు సాధించాలని సూచించారు. మహబూబాబాద్‌లో సర్పంచ్‌లో సన్మాన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. 'బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి రావాలె, కేసీఆర్ మళ్లీ సీఎం కావాలె' అన్నది మనందరి - మిగతా3లో




## ఉపాధి హామీ పేదల పని హక్కు

- జనవరి 5 నుంచి 'ఎంజీనరేగా బచావో అభియాన్' నిరసనలు
- ఉపాధి హామీ పథకం రద్దు పేద ప్రజలపై దాడి అని అభివర్ణించిన రాహుల్ గాంధీ
- కేంద్రం ఏకపక్ష నిర్ణయాలపై కాంగ్రెస్ పోరాడుతూనే ఉంటుందని వ్యాఖ్య
- మన దేశంలో పాలన వన్ మ్యాన్ షోగా మారిపోయింది



## రవాణా టెక్నాలజీలో చైనా సంచలనం!

- రెండు సెకన్లలో 700 కి.మీ. వేగం...
- మాగ్లెవ్ టెక్నాలజీలో చైనా సరికొత్త ప్రపంచ రికార్డులు
- కేవలం రెండు సెకన్లలో గంటకు 700 కి.మీ వేగం అందుకున్న రైలు
- మరో ప్రయోగంలో గంటకు 800 కి.మీ వేగంతో దూసుకెళ్లిన మోడల్
- నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ డిఫెన్స్ టెక్నాలజీ ఆధ్వర్యంలో పరీక్షలు
- హైపర్‌లూప్, ఏరోస్పేస్ రంగాల్లో ఈ టెక్నాలజీ వినియోగంపై దృష్టి
- జపాన్ పేరిట ఉన్న పాత రికార్డులను అధిగమించిన చైనా

# మూడు కార్పొరేషన్‌లుగా మహా నగరం

## రాష్ట్రానికే మణిహారం

- జీహెచ్ఎంసీ పాలకమండలి గడువు పూర్తయ్యాక విభజన
- జోన్లు, సర్కిళ్ల పునర్ వ్యవస్థీకరణ చేపట్టిన సర్కారు
- మూసీకి దక్షిణం వైపున 4, ఉత్తరాన 8 మున్సిపల్ జోన్లు
- నాలుగు జోన్లకో కార్పొరేషన్
- పాలకమండలి గడువు పూర్తయ్యాకే




హైదరాబాద్

బృహత్ నగరం తాత్కాలికమే. రెండు వేల చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంతో ఏర్పాటైన విశాల నగరం హైదరాబాద్. త్వరలోనే మూడు భాగాలుగా ఏర్పాటు కానుంది. గ్రేటర్ హైదరాబాద్ పాలక మండలి గడువు పూర్తయ్యాక ఈ విభజన ప్రక్రియ ప్రారంభమవుతుంది. ఆ విషయాన్ని దృష్టిలో ఉంచుకునే రాష్ట్ర ప్రభుత్వం జోన్లు, సర్కిళ్ల పునర్ వ్యవస్థీకరణ ప్రక్రియ చేపట్టింది. మూసీ నదికి దక్షిణం వైపున నాలుగు జోన్లు, ఉత్తరాన 8 జోన్లను ఏర్పాటు చేసింది. బాహ్య వలయ రహదారి (ఓఆర్ఆర్) వరకు ఉన్న ప్రాంతాలన్నింటినీ కలిపి రాష్ట్ర ప్రభుత్వం టీసీయూఆర్ (తెలంగాణ అర్బన్ కోర్ రీజియన్)గా అభివర్ణించింది. రాజధానిలో పట్టణీకరణ శరవేగంగా జరుగుతున్నందున అన్ని ప్రాంతాలను ఒకే గొడుగు కిందకు తీసుకొచ్చి ప్రణాళికాబద్ధమైన అభివృద్ధిని సాధించాలని సీఎం రేవంత్‌రెడ్డి లక్ష్యంగా పెట్టుకున్నారు. మూసీకి దక్షిణాన ఉన్న నాలుగు జోన్ల వరకు జీహెచ్ఎంసీని పరిమితం చేసి, ఉత్తరం వైపున భాగాన్ని రెండు మహానగరపాలక సంస్థలుగా ఏర్పాటు చేసే ఉద్దేశం ఉన్నట్లు - మిగతా3లో



## డ్రగ్స్ కేసులో సెలబ్రిటీల పేర్లు బయటకొచ్చాయి


- 2017లోని ఆధారాలు ఏమయ్యాయి?
- "డ్రగ్స్" కేసుపై బాంబు పేల్చిన బండి సంజయ్
- పండుగలప్పుడే డ్రగ్స్ కేసులు నమోదు చేస్తారా?
- అకున్ సబర్వాల్ ఆధ్వర్యంలో నాటి డ్రగ్స్ కేసు విచారణ ఏమైంది?
- కేసీఆర్ కుటుంబ సభ్యులకు సైతం తమతోపాటు డ్రగ్స్ తీసుకున్నారని నిందితులు వాంగ్మూలమిచ్చారు
- నిందితుల వాంగ్మూలంతోపాటు ఆడియో, వీడియోలను రికార్డు చేసింది
- కుటుంబ సభ్యుల భవిష్యత్తు నాశనమవుతుందనే భయంతో కేసీఆర్ ప్రభుత్వం ఆ కేసును నీరుగార్చింది

హైదరాబాద్

'పండుగలు, నూతన సంవత్సరం వేడుకల సమయంలోనే డ్రగ్స్ కేసుల నమోదుకు పరిమితం అవుతున్నారే తప్ప రాష్ట్ర పభుత్వం సీరియస్ గా వ్యవహరించడం లేదని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆగ్రహం వ్యక్తం - మిగతా3లో

# పాకిస్థాన్ చరిత్రలోనే అతిపెద్ద మేధో వలస

- దేశాన్ని భారీగా వీడుతున్న వైద్య, ఇంజినీరింగ్, ఫైనాన్స్ నిపుణులు!
- నానాటికీ కుదేలవుతున్న పాకిస్థాన్ ఆర్థిక వ్యవస్థ
- భవిష్యత్తుపై నమ్మకం కోల్పోతున్న విద్యావంతులు
- 2,144 శాతం పెరిగిన నర్సుల వలస
- ఇది 'బ్రెయిన్ డ్రెయిన్' కాదన్న ఆర్మీ చీఫ్ పై ప్రజల ఆగ్రహం
- రాజకీయ వ్యవస్థను సరిచేయాలన్న మాజీ సెనేటర్ ముస్తఫా



# మరో దేశవ్యాప్త ప్రజా ఉద్యమానికి రెడీ

**ఢిల్లీ:** ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నేతృత్వంలో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ(అచిఅ) సమావేశం జరిగింది. పార్టీ ప్రధాన కార్యాలయం ఇందిరా భవన్‌లో జరుగుతున్న ఈ భేటీకి సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, కేసీ వేణుగోపాల్, జైరాం రమేష్, దిగ్విజయ్ సింగ్, ఇతర సీనియర్‌లు.. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల సీఎంలు హాజరయ్యారు. జాతీయ ఉపాధి హామీ పథకం పేరును వీబీ జీ రామ్ జీ మార్చడంపై కాంగ్రెస్ అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్న సంగతి తెలిసిందే. మహాత్మా గాంధీ పేరును బీజేపీ ప్రభుత్వం తుడిచి వేసే ప్రయత్నం చేస్తుందని మండిపడుతోంది. ఈ నేపథ్యంలో.. ఈ అంశంపైనే దేశవ్యాప్త పోరాటాలు చేయాలని నిర్ణయించింది. ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే మాట్లాడుతూ.. ఎంజీఎన్ఆర్ఈజీఏ రద్దుతో కోట్లాది పేదలకు ఉపాధి కరువు. పథకాన్ని రద్దు చేయడం(పేరు మార్చడం)మహాత్మా గాంధీకి అవమానమే. యూపీఏ హయాంలో.. దళితులు, ఆదివాసీలు, మహిళలకు భరోసా ఇచ్చిన పథకం. అలాంటి పథకాన్ని ఎలాంటి అధ్యయనం లేకుండా రద్దు చేశారు. హయాంలో అమలైన హక్కులను కావాలనే కూల్చేస్తున్నారు. పని హక్కు మీద మోదీ సర్కార్ చేస్తున్న క్రూర దాడి ఇది. పేదల కంటే కార్పొరేట్ల లాభాలే కేంద్ర ప్రభుత్వానికి ముఖ్యం. మూడు నల్ల వ్యవసాయ చట్టాల తరహాలోనే. .. ఎంజీఎన్ఆర్ఈజీఏ ఓఉఔఖీఇఉంపై దేశవ్యాప్త పోరాటం అవసరం. కాంగ్రెస్ ప్రజా ఉద్యమానికి సిద్ధం. ఇందుకు సంబంధించి కార్యాచరణ



ప్రణాళిక సిద్ధం" అని ప్రకటించారాయన. అలాగే.. ఈడీ, ఐటీ, సీబీఐలాంటి దర్యాప్తు సంస్థలను కేంద్రం దుర్వినియోగం చేస్తోంది. ఎస్ఐఆర్ పేరుతో ఓటర్ల హక్కులపై కుట్ర జరుగుతోంది. దళితులు, ఆదివాసీలు, మైనారిటీల పేర్లు తొలగించొద్దు. నేషనల్ హెరాల్డ్ కేసులో న్యాయ పోరాటం కొనసాగుతోంది. బంగ్లాదేశ్‌లో హిందూ మైనారిటీలపై దాడులు కాంగ్రెస్ పార్టీ ఖండిస్తోంది. అలాగే.. దేశంలో సామరస్యం దెబ్బతీసే ప్రయత్నాలపై ఆందోళన వ్యక్తం చేస్తున్నాం అని ఖర్గే పేర్కొన్నారు. కాంగ్రెస్ 'సంస్థా శ్రీజన్ అభియాన్' కొనసాగుతోంది. ఇప్పటికే 500 జిల్లాల్లో జిల్లా అధ్యక్షుల నియామకం పూర్తి అయ్యింది. బూత్ స్థాయి వరకూ పార్టీ బలోపేతం చేస్తాం. 2026లో జరగబోయే ఎన్నికలకు కాంగ్రెస్ సిద్ధంగా ఉంది అని ఖర్గే అన్నారు.

**థరూర్ పరుగు.. నమస్తే**

చాలాకాలంగా కాంగ్రెస్ కీలక సమావేశాలకు సైతం దూరంగా ఉంటూ.. హట్ టాపిక్‌గా మారిన తిరువనంతపురం ఎంపీ శశిథరూర్ ఎట్టకేలకు ఇవాళ సీడబ్ల్యూసీ భేటీకి హాజరయ్యారు. ఆ సమయంలో మీడియా కెమెరాలు ఆయన వైపే తిప్పాయి. దీంతో ఆయన వేగంగా పరిగెత్తుకుంటూ డోర్ దాకా వెళ్లారు. అక్కడ నుంచి అందరి చూస్తూ నమస్కారం చేసి లోపలకు వెళ్లిపోయారు. అంతకు ముందు.. ఇందిరా భవన్ ప్రాంగణంలో కనిపించిన ప్రతీ ఒక్కరికీ షేక్‌హ్యాండ్ ఇస్తూ చిరునవ్వుతో పలకరించారాయన. గత కొంతకాలంగా పార్టీ వ్యతిరేక లైన్ అంశాలపై మాట్లాడుతున్న ఆయన.. పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో భాగంగా రాహుల్ గాంధీ అధ్యక్షతన జరిగిన కీలక భేటీ సహా మూడు సమావేశాలకు డుమ్మా కొట్టిన సంగతి తెలిసిందే. అయితే రష్యా అధ్యక్షుడు పుతిన్ గౌరవార్థం కేంద్రం రాష్ట్రపతి భవన్‌లో ఇచ్చిన విందులో థరూర్ పాల్గొని కాంగ్రెస్ సీనియర్లతోనే విమర్శలు ఎదుర్కొన్నారు.

**సోనియా, రాహుల్‌తో రేవంత్ భేటీ**


ఇటు తెలంగాణ నుంచి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి దామోదర రాజనర్సింహా, అటు ఏపీ నుంచి సీడబ్ల్యూసీ సభ్యులు రఘువీరారెడ్డి, గిడుగు రుద్రరాజులు హాజరయ్యారు. సీడబ్ల్యూసీ సమావేశానికి ముందు సోనియా గాంధీ, రాహుల్ గాంధీతో రేవంత్ కాసేపు ప్రత్యేకంగా భేటీ అయ్యారు.

# రవాణా టెక్నాలజీలో చైనా సంచలనం!

రవాణా టెక్నాలజీలో చైనా మరోసారి ప్రపంచాన్ని నివ్వెరపరిచింది. అత్యంత వేగవంతమైన మాగ్నెటిక్ లెవిటేషన్ (మాగ్లెవ్) రైళ్ల ప్రయోగాల్లో సరికొత్త ప్రపంచ రికార్డులను నెలకొల్పింది. కేవలం రెండు సెకన్ల వ్యవధిలోనే గంటకు 700 కిలోమీటర్ల వేగాన్ని అందుకుని ఒక రికార్డు సృష్టించగా, మరో ప్రయోగంలో గంటకు 800 కిలోమీటర్ల వేగాన్ని నమోదు చేసి చరిత్ర సృష్టించింది. ఈ విజయాలతో హై-స్పీడ్ రవాణా రంగంలో చైనా తన ఆధిపత్యాన్ని మరోసారి చాటుకుంది. చైనా నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ డిఫెన్స్ టెక్నాలజీ (ఔజఉ) పరిశోధకులు ఈ అద్భుత విజయాన్ని సాధించారు. సుమారు ఒక టన్ను బరువున్న సూపర్ కండక్టింగ్ ఎలక్ట్రిక్ మాగ్లెవ్ టెస్ట్ వాహనాన్ని 400 మీటర్ల పొడవైన ట్రాక్‌పై పరీక్షించారు. ఈ ప్రయోగంలో వాహనం కేవలం రెండు సెకన్లలోనే గంటకు 700 కిలోమీటర్ల వేగాన్ని అందుకొని, అంతే సురక్షితంగా ఆగింది. అతివేగవంతమైన ఎలక్ట్రోమాగ్నెటిక్ ప్రొపల్షన్, సస్పెన్షన్ గైడెన్స్, హై-ఫీల్డ్ సూపర్ కండక్టింగ్ మాగ్నెట్స్ వంటి కీలక సాంకేతిక సవాళ్లను అధిగమించినట్లు చైనా అధికారిక మీడియా సంస్థ సీసీటీవీ తన కథనంలో పేర్కొంది. ఇదిలా ఉండగా, వుహాన్‌లోని ఈస్ట్ లేక్ లేబొరేటరీ కూడా మరో ప్రపంచ రికార్డును ప్రకటించింది. గత నవంబర్ 24న నిర్వహించిన ఈ పరీక్ష వివరాలను తాజాగా వెల్లడించింది. ఈ ప్రయోగంలో 1,110 కిలోల బరువున్న హై-స్పీడ్ రైల్ మోడల్‌ను 5.3 సెకన్లలో గంటకు 800 కిలోమీటర్ల వేగానికి చేర్చినట్లు తెలిపింది. భవిష్యత్ హై-స్పీడ్ రవాణా వ్యవస్థలకు భద్రతా ప్రమాణాలను నిర్ధారించడంలో ఈ ప్రయోగం పునాదిగా నిలుస్తుందని ల్యాబ్ ఒక ప్రకటనలో తెలిపింది.

**జపాన్ రికార్డు బద్దలు**

చైనా ఈ కొత్త రికార్డులతో.... 2015లో జపాన్ నెలకొల్పిన రికార్డును అధిగమించినట్లయింది. అప్పట్లో జపాన్‌కు చెందిన ఎల్0 సిరీస్ మాగ్లెవ్ రైలు సిబ్బందితో కలిసి గంటకు 603 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించి ప్రపంచ రికార్డు




సృష్టించింది. తాజా ప్రయోగాలు సిబ్బంది లేకుండా జరిపినప్పటికీ, వేగం విషయంలో జపాన్‌ను చైనా అధిగమించింది. ఈ ఏడాది ఫిబ్రవరిలోనే చైనా ఏరోస్పేస్ సైన్స్ అండ్ ఇండస్ట్రీ కార్పొరేషన్ (అయాఎఅ) తమ 'టి-ఫ్లైట్' ట్రైన్‌ను వాక్యూమ్ ట్యూబ్‌లో గంటకు 623 కిలోమీటర్ల వేగంతో పరీక్షించడం గమనార్హం.

**భవిష్యత్ లక్ష్యాలు**

ఈ ప్రయోగాలు కేవలం రైళ్ల వేగానికి మాత్రమే పరిమితం కాదని నిపుణులు భావిస్తున్నారు. వాక్యూమ్-పైప్‌లైన్ రవాణా (హైపర్‌లూప్) వ్యవస్థల అభివృద్ధికి, అలాగే ఏరోస్పేస్ రంగంలో ఉపగ్రహాలను ప్రయోగించడానికి ఈ టెక్నాలజీని ఉపయోగించే అవకాశాలను చైనా అన్వేషిస్తోంది. అయాఎఅ చేపట్టిన టి-ఫ్లైట్ ప్రాజెక్టులో భాగంగా ప్రస్తుతం ఉన్న 2 కిలోమీటర్ల ట్రాక్‌ను 60 కిలోమీటర్లకు పెంచి, గంటకు 1,000 కిలోమీటర్ల వేగాన్ని అందుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. అయితే, ఈ రికార్డులకు సంబంధించిన ప్రకటనలు చైనా ప్రభుత్వ అనుబంధ మీడియా సంస్థల ద్వారా వెలువడ్డాయని, స్వతంత్ర సంస్థల నుంచి ఇంకా ధృవీకరణ రావాల్సి ఉందని అంతర్జాతీయ మీడియా కథనాలు పేర్కొంటున్నాయి.

# పాకిస్థాన్ చరిత్రలోనే అతిపెద్ద మేధో వలస

దాయాది దేశం పాకిస్థాన్ తన చరిత్రలోనే అతిపెద్ద మేధో వలసను ఎదుర్కొంటోంది. దేశంలో కుదేలవుతున్న ఆర్థిక పరిస్థితులు, రాజకీయ అస్థిరత, భవిష్యత్తుపై నమ్మకం కోల్పోవడం వల్ల చదువుకున్న యువత భారీ సంఖ్యలో దేశాన్ని విడిచిపెడుతోంది. గత రెండేళ్లలోనే వేల సంఖ్యలో డాక్టర్లు, ఇంజినీర్లు, అకౌంటెంట్లు పాకిస్థాన్‌ను వదిలి విదేశాలకు వెళ్లిపోయారు. తాజాగా వెలుగులోకి వచ్చిన ప్రభుత్వ నివేదిక ఈ పరిస్థితి ఎంత ప్రమాదకరంగా మారిందో స్పష్టంగా చూపిస్తోంది. ఆ నివేదిక ప్రకారం గత 24 నెలల్లో పాకిస్థాన్ నుంచి సుమారు 5వేల మంది డాక్టర్లు, 11 వేల మంది ఇంజినీర్లు, 13 వేల మంది అకౌంటెంట్లు ఇతర దేశాలకు వలస వెళ్లారు. ఇది కేవలం గణాంకాల పరమైన నష్టం మాత్రమే కాదు... దేశ భవిష్యత్తును నడిపించాల్సిన మేధస్సు బయటకు వెళ్లిపోతున్న దారుణ స్థితికి ప్రతీక. ఈ వలసతో ముఖ్యంగా ఆరోగ్య, ఇంజినీరింగ్, ఫైనాన్స్ వంటి కీలక రంగాలు తీవ్రంగా దెబ్బతింటున్నాయి. ఈ పరిస్థితిపై పాకిస్థాన్ ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునీర్‌పై విమర్శల వర్షం కురుస్తోంది. ఇటీవల ఆయన ఈ భారీ వలసను "బ్రెయిన్ డ్రెయిన్ కాదు, బ్రెయిన్ గైన్" అంటూ సమర్థించేందుకు ప్రయత్నించారు. కానీ వాస్తవ గణాంకాలు మాత్రం ఆయన వ్యాఖ్యలకు పూర్తిగా విరుద్ధంగా ఉన్నాయి. చదువుకున్న యువత దేశంలో అవకాశాలు లేక బయటకు వెళ్లిపోతుంటే, దాన్ని 'లాభం'గా చెప్పడం ప్రజలను మరింత ఆగ్రహానికి గురి చేస్తోంది. ఈ అంశాన్ని మాజీ సెనేటర్ ముస్తఫా నవాజ్ ఖోఖర్ బహిరంగంగా ప్రస్తావించారు. రాజకీయ వ్యవస్థను సరిచేయకపోతే ఆర్థిక వ్యవస్థ నిలదొక్కుకోదని ఆయన హెచ్చరించారు. ప్రపంచంలోనే నాలుగో అతిపెద్ద ఫ్రీలాన్సింగ్ హబ్‌గా గుర్తింపు పొందిన పాకిస్థాన్... తరచూ జరిగే ఇంటర్నెట్ షట్‌డౌన్‌ల వల్ల ఏకంగా 1.62 బిలియన్ డాలర్ల నష్టాన్ని చవిచూసిందని తెలిపారు. దీని కారణంగా దాదాపు 23.7 లక్షల ఫ్రీలాన్సింగ్ ఉద్యోగాలు ప్రమాదంలో పడ్డాయని



ఆయన పేర్కొన్నారు. పాకిస్థాన్ బ్యూరో ఆఫ్ ఇమిగ్రేషన్ అండ్ ఓవర్సీస్ ఎంప్లాయ్‌మెంట్ విడుదల చేసిన తాజా డేటా ఈ పరిస్థితిని మరింత ఆందోళనకరంగా చూపిస్తోంది. 2024లో 7,27,381 మంది విదేశీ ఉద్యోగాల కోసం నమోదు చేసుకోగా... ఈ ఏడాది నవంబర్ నాటికే 6,87,246 మంది ఇప్పటికే రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. ఒకప్పుడు గల్ఫ్ దేశాలకు కూలీ పనుల కోసం వెళ్లే వారు ఎక్కువగా ఉండేవారు. కానీ ఇప్పుడు పరిస్థితి పూర్తిగా మారింది. డిగ్రీలు, వృత్తి నైపుణ్యాలు ఉన్న వైట్ కాలర్ ఉద్యోగులు కూడా పెద్ద సంఖ్యలో దేశాన్ని వదిలి వెళ్లిపోతున్నారు. ఇందులో అత్యంత ఆందోళన కలిగించే అంశం ఆరోగ్య రంగం. డాక్టర్లతో పాటు నర్సుల వలస కూడా ప్రమాదకర స్థాయికి చేరింది. 2011 నుంచి 2024 మధ్య కాలంలో నర్సుల వలస ఏకంగా 2,144 శాతం పెరిగినట్లు నివేదికలు చెబుతున్నాయి. ఈ ఏడాది కూడా అదే ధోరణి కొనసాగుతోంది. దీని ప్రభావం పాకిస్థాన్ ఆరోగ్య వ్యవస్థపై తీవ్రంగా పడనుంది. చదువుకున్న వర్గం దేశం విడిచిపెడుతుండటంతో షెహబాజ్ షరీఫ్ ప్రభుత్వం అప్రమత్తమైంది. విమానాశ్రయాల్లో నియంత్రణలను కఠినతరం చేసింది. 2025లో ఇప్పటివరకు 66,154 మంది ప్రయాణికులను వివిధ కారణాలతో విమానాశ్రయాల్లోనే నిలిపివేసినట్లు తెలుస్తోంది. మొత్తానికి పాకిస్థాన్ ఎదుర్కొంటున్న ఈ మేధో వలస కేవలం తాత్కాలిక సమస్య కాదు. ఇది దేశ ఆర్థిక వ్యవస్థ, ఆరోగ్య సేవలు, సాంకేతిక పురోగతిపై దీర్ఘకాల ప్రభావం చూపించే ప్రమాదం ఉంది. పరిస్థితిని సరిచేయాలంటే రాజకీయ స్థిరత్వం, ఆర్థిక సంస్కరణలు, యువతకు అవకాశాలు కల్పించడం అత్యవసరం. లేదంటే దేశం తన అత్యంత విలువైన సంపద అయిన మానవ వనరులను పూర్తిగా కోల్పోయే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

## ఉపాధి హామీ పేదల పని హక్కు



ఉపాధి హామీ పథకం రద్దు పేద ప్రజలపై దాడి అని కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ అన్నారు. ఉపాధి హామీ పథకం రద్దుకు వ్యతిరేకంగా జనవరి 5 నుంచి 'ఎంజీనరేగా బచావో అభియాన్' పేరుతో దేశవ్యాప్తంగా నిరసనలు చేపట్టనున్నట్లు ఆయన వెల్లడించారు. ఢిల్లీలో కాంగ్రెస్ నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం రద్దు చేసి దాని స్థానంలో కొత్త చట్టాన్ని తీసుకురావడాన్ని తప్పుబట్టారు. ఉపాధి హామీ కేవలం పథకం కాదని, పేదల పని హక్కు అని ఆయన పేర్కొన్నారు. సంబంధిత మంత్రులను సంప్రదించకుండానే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సొంతగా ఈ నిర్ణయం తీసుకున్నారని ఆరోపించారు. మన దేశంలో పాలన వన్ మ్యాన్ షోగా మారిపోయిందని విమర్శించారు. నరేంద్ర మోదీ ఏది కోరుకుంటే దేశంలో అదే అమలవుతోందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ నియంతృత్వ చర్యలకు వ్యతిరేకంగా పోరాడటానికి ముందుకు రావాలని ప్రతిపక్ష నాయకులకు పిలుపునిచ్చారు. ఉపాధి హామీ ప్రపంచ ప్రఖ్యాతి పొందిన పథకమని, దీనిని ఎలా రద్దు చేస్తారని ప్రశ్నించారు. యువతకు ఉద్యోగాలు ఇవ్వడం లేదని, ఇప్పుడు గ్రామీణ పేదలకు కూడా ఉపాధి లేకుండా చేశారని ధ్వజమెత్తారు. ఏళ్ళుగా పేదలకు ఆర్థిక భరోసాను ఇచ్చిన, అన్నం పెట్టిన ఈ పథకాన్ని రద్దు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. కేంద్రం తీసుకుంటున్న ఏకపక్ష నిర్ణయాలపై కాంగ్రెస్ పోరాడుతూనే ఉంటుందని అన్నారు.

## 'జాబితా'లో భారీ ప్రక్షాళన.. రెండు కోట్లపై మాటే!



**లక్నో:** ఉత్తరప్రదేశ్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (సర్)ప్రక్రియ ముగిసింది. ఓటర్ల జాబితాలో పెను మార్పులు చోటుచేసుకున్నాయి. ఈ భారీ కసరత్తులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా సుమారు 2.89 కోట్ల మంది ఓటర్ల పేర్లను జాబితా నుండి తొలగించనున్నారు. దేశంలో అతిపెద్ద రాష్ట్రమైన యూపీలో మొత్తం ఓటర్లలో దాదాపు 18.7 శాతం మంది పేర్లు గల్లంతు కావడం ఇప్పుడు రాజకీయ వర్గాల్లో కలకలం సృష్టిస్తోంది. డిసెంబర్ 31న ఎన్నికల కమిషన్ అధికారికంగా ముసాయిదా ఓటర్ల జాబితాను ప్రచురించనున్నది. ఈ భారీ కసరత్తుకు సంబంధించి అధికారులు గణాంకాలను వెల్లడించారు. తొలగించిన పేర్లలో దాదాపు 1.25 కోట్ల మంది ఓటర్లు శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు వలస వెళ్లినట్లు బూత్ లెవల్ అధికారులు గుర్తించారు. అలాగే సుమారు 45.95 లక్షల మంది ఓటర్లు మరణించగా, 23.59 లక్షల మంది పేర్లు రెట్టింపు (డూప్లికేట్) అయినట్లు నిర్ధారించారు. మిగిలిన వారిలో సుమారు 84 లక్షల మంది ఓటర్లు క్షేత్రస్థాయిలో అందుబాటులో లేకపోవడం (మిస్సింగ్) గమనార్హం. ముఖ్యంగా రాజధాని లక్నోలోనే ఏకంగా 12 లక్షల మంది ఓటర్ల పేర్లు గల్లంతైనట్లు సమాచారం. ఈ పరిణామాల నేపథ్యంలో అటు అధికార యంత్రాంగం, ఇటు రాజకీయ పార్టీలు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నాయి. ఎన్నికల పారదర్శకత కోసమే ఈ చర్యలు చేపట్టామని అధికారులు చెబుతుండగా, క్షేత్రస్థాయిలో అర్హులైన ఓటర్ల పేర్లు తొలగించకుండా చూడాలని పౌర సంఘాలు కోరుతున్నాయి. లక్నో పరిధిలోని మలిహాబాద్, మోహన్‌లాల్‌గంజ్ తదితర నియోజకవర్గాల్లో 83 శాతం మంది దరఖాస్తులు సమర్పించగా, లక్నో కంటోన్మెంట్ వంటి పట్టణ ప్రాంతాల్లో ఈ శాతం తక్కువగా ఉన్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. చట్టబద్ధంగా అభ్యంతరాలు వ్యక్తం చేసేందుకు ఎన్నికల సంఘం తగిన సమయాన్ని కేటాయించింది. ప్రస్తుతం ఈ ప్రక్రియ ముగింపు దశకు చేరుకుంది. డిసెంబర్ 31న ప్రకటించనున్న ముసాయిదా జాబితాపై అభ్యంతరాలు లేదా సవరణలు ఉంటే 2026, జనవరి 30లోపు ఓటర్లు ఫిర్యాదు చేయవచ్చు. తుది ఓటర్ల జాబితాను 2026, ఫిబ్రవరి 28న అధికారికంగా వెల్లడించనున్నారు. ఈ భారీ మార్పులు 2027లో జరిగే యూపీ అసెంబ్లీ ఎన్నికల్లో ఏమేరకు ప్రభావితం చేస్తాయనేది ఆసక్తి రేకెత్తిస్తోంది.

## కర్ణాటకలో 200కు పైగా ఇళ్లు కూల్చివేత..

## నిరాశ్రయులైన 400 ముస్లిం కుటుంబాలు



**బెంగళూరు:** కర్ణాటకలో 200కుపైగా ఇళ్లను అధికారులు కూల్చివేశారు. దీంతో సుమారు 400 ముస్లిం కుటుంబాలు నిరాశ్రయులయ్యారు. ఉత్తరాది రాష్ట్రాల బుల్డోజర్ చర్యను ఇక్కడ అమలు చేయడంపై విమర్శలు వెల్లువెత్తాయి. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రతిపక్షాలు మండిపడ్డాయి. డిసెంబర్ 22న తెల్లవారుజామున 4 గంటల సమయంలో బెంగళూరు శివారు కోగిలు గ్రామంలోని ఫకీర్ కాలనీ, వాసిం లేఅవుట్‌లోని సుమారు 200కు పైగా ఇళ్లను అధికారులు కూల్చివేశారు. బెంగళూరు సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ లిమిటెడ్ నిర్వహించిన ఈ డ్రైవ్‌లో నాలుగు జేసీబీలు వినియోగించారు. 150 మందికి పైగా పోలీసు సిబ్బందిని మోహరించారు. ఉర్దూ ప్రభుత్వ స్కూల్‌కు ఆనుకుని ఉన్న సరస్సు ప్రాంతంలోని ప్రభుత్వ భూమిలో అక్రమంగా ఇళ్లు నిర్మించుకున్నారని కర్ణాటక ప్రభుత్వం ఆరోపించింది. ఐదు ఎకరాల ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొంది. కాగా, వందల సంఖ్యలో ఇళ్లను కూల్చివేయడంతో సుమారు 400కు పైగా కుటుంబాలు నిరాశ్రయులయ్యాయి. వీరిలో ఎక్కువగా ముస్లిం కుటుంబాలే ఉన్నాయి. తమకు ముందస్తు నోటీసు అందలేదని, పోలీసులు బలవంతంగా తమను ఖాళీ చేయించి ఇళ్లను కూల్చివేశారని నివాసితులు ఆరోపించారు. తీవ్ర చలికాలంలో వృద్ధులు, పిల్లలతో పాటు వందలాది మంది తాత్కాలిక గుడారాల కింద తలదాచుకుంటున్నట్లు వాపోయారు. మరోవైపు ఇళ్ల కూల్చివేతల నేపథ్యంలో కర్ణాటకలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు వెల్లువెత్తాయి. ఉత్తరాది రాష్ట్రాల్లో అమలు చేస్తున్న బుల్డోజర్ రాజ్యాన్ని ఇక్కడ అమలు చేస్తున్నారని వామపక్ష పార్టీలు మండిపడ్డాయి. కేరళ సీఎం పినరయి విజయన్ దీనిపై సీరియస్‌గా స్పందించారు. కాంగ్రెస్ పార్టీ 'మైనారిటీ వ్యతిరేక' రాజకీయాలకు పాల్పడుతున్నదని ఆయన విమర్శించారు.

సూర్య

ఆదివారం 28 డిసెంబర్ 2025

# పంచాయతీ ఎన్నికలు క్వార్టర్ ఫైనల్ మాత్రమే

-మొదటిపేజీ తరువాయి

కోరిక, ఈ రాష్ట్ర ప్రజల అందరి కోరిక అని చెప్పారు.
కేటీఆర్ ఏమన్నారో ఆయన మాటల్లో.. 'పంచాయతీ ఎన్నికలు క్వార్టర్ ఫైనల్ మాత్రమే. ఆ తర్వాత సెమీ ఫైనల్ ఉన్నది. ఎంపీటీసీ, జడ్పీటీసీ, మున్సిపల్ ఎన్నికలే సెమీఫైనల్. ఆ తర్వాత 2028 అసెంబ్లీ ఎన్నికలు ఫైనల్. ఈ అన్ని దశల్లో అద్భుత ఫలితాలు సాధిస్తూ ఫైనల్‌లో విజయం సాధించాలె. మళ్లీ కేసీఆర్ గారు ముఖ్యమంత్రి కావాలన్నదే మనందరి కోరిక. ఈ రాష్ట్ర ప్రజల అందరి కోరిక. ఎందుకంటే పాడై పోయిన వ్యవసాయాన్ని బాగుచేసింది కేసీఆర్. రైతులకు రైతుబంధు ఇచ్చింది కేసీఆర్' అని గుర్తుచేశారు.
'ఆడపిల్లల పెళ్లిళ్ల కోసం కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పేరుతో లక్ష చొప్పున ఆర్థిక సాయం అందించింది కేసీఆర్. వ్యవసాయం కోసం 24 గంటల కరెంటు ఇచ్చింది కేసీఆర్. వెనుకబడ్డ మహబూబాబాద్‌ను జిల్లా కేంద్రం చేసింది కేసీఆర్. మహబూబాబాద్‌లో ఒక మెడికల్ కాలేజీని, ఒక నర్సింగ్ కాలేజీని, ఒక సూపర్‌స్పెషాలిటీ హాస్పిటల్‌ను పెట్టింది కేసీఆర్. అందుకే మల్లొక్కసారి కేసీఆర్ అధికారంలోకి రావాలె అంటున్న' అని కేటీఆర్ చెప్పారు.

**పంచాయతీల నిధులు ఎవని అత్త సొమ్ము కాదు : కేటీఆర్**

గ్రామ పంచాయతీలకు ఫైనాన్స్ కమిషన్ ఇచ్చే నిధులు ఎవని అత్త సొమ్ము కాదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఇవాళ మహబూబాబాద్‌లో జరిగిన బీఆర్ఎస్ సర్పంచ్‌ల అభినందన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ తరఫున గెలిచిన సర్పంచ్‌లను అధికార పార్టీ ఎమ్మెల్యేలు ఇబ్బందులకు గురిచేసే ప్రయత్నం చేస్తారని చెప్పారు. మీ పంచాయతీకి నిధులు ఇవ్వం అని బెదిరిస్తారని, ఆ నిధులు ఎవని అబ్బ సొత్తో, అత్త సొమ్మో కాదని వ్యాఖ్యానించారు. కేటీఆర్ ప్రసంగిస్తూ.. 'మహబూబాబాద్‌లో మనం ఎన్ని పంచాయతీలు గెలిచినం అన్నది లెక్కగాదు. మనం నూట ముప్పయో.. నూటా నలభయో గెలిచినం. వాళు తొండిచేసి మనం గెలిచిన మరో పదో, ఇరవయో పంచాయతీలను లాక్కున్నరు. అయినా మనం బాధపడేది లేదు. భయపడేది లేదు. పంచాయతీ ఎన్నికల్లో గెలిచి వచ్చిన సర్పంచ్ సోదరులారా.. ఇప్పుడు మీ మీద ఒత్తిడి ఉంటది. మీ ఎమ్మెల్యే మీకు నిధులు ఇయ్యనంటడు. మీకు ఇందిరమ్మ ఇళ్లు ఇయ్యనంటడు. మిమ్మల్ని ఇబ్బంది పెడుతడు. కానీ నేను ఒక్కటే చెబుతున్నా.. మీమీ గ్రామ పంచాయతీలకు వచ్చే నిధులు ఎవరి అబ్బ సొత్తో, ఎవరి అత్త సొమ్మో కాదు. అది ప్రభుత్వ సొమ్ము' అని చెప్పారు.
'బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ప్రకారం.. దేశంలో ఐదు అంచెల్లో ప్రభుత్వాలు ఉన్నాయి. పైన కేంద్ర ప్రభుత్వం ఉంటది. ఆ తర్వాత రాష్ట్ర స్థాయిలో రాష్ట్ర ప్రభుత్వం ఉంటుంది. మూడో అంచెలో జిల్లా స్థాయిలో జిల్లాపరిషత్‌ల రూపంలో ప్రభుత్వాలు ఉంటయి. ఆ తర్వాత నాలుగో అంచెలో పల్లెల్లో మండల పరిషత్‌లు, పట్టణాల్లో మున్సిపాలిటీలు ఉంటయ్. ఐదో అంచెలో గ్రామస్థాయిలో



పంచాయతీలు ఉంటయ్. రాష్ట్రానికి ముఖ్యమంత్రి ఎట్లనో గ్రామానికి సర్పంచ్ గూడా గట్లనే. గ్రామంలో మీదే పవర్. పంచాయతీకి వచ్చే నిధులను ఏ ఎమ్మెల్యే, ఏ ఎంపీ అడ్డుకోలేదు. అడ్డుకునే ప్రయత్నం చేసినా అది చెల్లదు. ఎందుకంటే అంబేద్కర్ రాసిన రాజ్యాంగం మీకు అండగా ఉంటది. అందులో నిధులు, విధుల గురించి స్పష్టంగా రాసి ఉన్నది' అని తెలిపారు. 'ఫైనాన్స్ కమిషన్ నుంచి మీ గ్రామానికి ఒక్క రూపాయి నిధులు విడుదలైతే అందులో 85 పైసలు నేరుగా మీ గ్రామానికి వస్తయ్. వాటిని ముఖ్యమంత్రిని, మంత్రిని, ఎమ్మెల్యేని అని ఏ గొట్టంగాడు కూడా అడ్డుకోలేడు. ఫైనాన్స్ కమిషన్ నుంచి విడుదలయ్యే నిధుల్లో 85 పైసలు గ్రామ పంచాయతీ ఖాతాకు, మరో 10 పైసలు మండల పరిషత్ ఖాతాకు, మిగతా 5 పైసలు జిల్లా పరిషత్ ఖాతా వస్తయ్. ఇవి ఫైనాన్స్ కమిషన్ రాజ్యాంగబద్ధంగా మీకిచ్చే పైసలు. బీఆర్ఎస్ హయాంలో ఫైనాన్స్ కమిషన్ నుంచి రూపాయి నిధులు వస్తే.. దానికి రాష్ట్ర ప్రభుత్వం పల్లెప్రగతి కార్యక్రమం కోసం మరో రూపాయి కలిపి ఇచ్చేది. ఆ నిధులతోనే పల్లెలను అద్భుతంగా తీర్చిదిద్దుకున్నం' అని కేటీఆర్ వెల్లడించారు.
'ఇప్పుడు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినంక రెండేళ్లలో పల్లెలు మాసిపోయినయ్. ట్యాంకర్లల్ల నీళ్లు పోసేటోడు లేడు. ట్రాక్టర్లలో డీజిల్ పోసెటోడు లేడు. కరెంటు బుగ్గపోతే పెట్టించేటోడు లేడు. పారిశుద్ధ్యం కూడా సక్కగ లేదు. అందుకే నేను బీఆర్ఎస్ తరఫున గెలిచిన సర్పంచ్‌లను కోరుతున్నా. మీ పని తీరు ఈ ముఖ్యమంత్రికి, మంత్రులకు సిగ్గొచ్చే విధంగా ఉండాలె. 'బీఆర్ఎస్ నేతలు గెలిచిన 4 వేల ఊళ్లు కళకళలాడుతున్నయ్.. మిగతా ఊళ్లు వెలవెలబోతున్నయ్' అనే చెప్పుకునే విధంగా మీరు పనులు చేయాలె. మిమ్మల్ని చూసి కాంగ్రెస్ నాయకులకు సిగ్గు రావాలె' అని చెప్పారు.

**కార్యకర్తలు ఒక్కొక్కరు ఒక్కో కేసీఆర్‌లా అద్భుతంగా కొట్లాడిండ్రు**

పంచాయతీ ఎన్నికల సందర్భంగా బీఆర్ఎస్ కార్యకర్తలు ఒక్కొక్కరు ఒక్కో కేసీఆర్‌లా కొట్లాడిండ్రని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మెచ్చుకున్నారు. పెద్ద నేతలమని చెప్పుకునే కడియం శ్రీహరి లాంటివాళు పార్టీ మారినా.. కార్యకర్తలు పార్టీ గెలుపు కోసం శ్రమించారని అన్నారు. మహబూబాబాద్‌లో జరిగిన సర్పంచ్‌ల సన్మాన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ హయాంలో మహబూబాబాద్‌లో జరిగిన అభివృద్ధి గురించి వివరించారు. 'బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణకు, మహబూబాబాద్‌కు ఎంత మేలు జరిగిందో ఒక్కసారి ఆలోచించండి. ఒకటిగాదు, రెండుగాదు ఏకంగా 3,400 తండాలను గ్రామపంచాయితీలు చేసిన నాయకుడు ఎవరు..? కేసీఆర్. గిరిజనుల రిజర్వేషన్‌లను 6 శాతం నుంచి 10 శాతానికి పెంచింది ఎవరు..? కేసీఆర్. తండాలను గ్రామపంచాయితీలు చేయడం మాత్రమే గాదు, ఇయ్యాల ప్రతి తండాలో ఒక నీళ్ల ట్యాంకర్ ఉన్నది, ఒక ట్రాక్టర్ ఉన్నది, ఒక డంపింగ్ యార్డు ఉన్నది, ఒక వైకుంఠదామం ఉన్నది, ఒక నర్సరీ ఉన్నది, ప్రతి ఇంటి ముంగిట ఒక నల్లా ఉన్నది. ఇవన్నీ చేసింది ఎవరు..? కేసీఆర్' అని కేటీఆర్ చెప్పారు.
'ఒకప్పుడు ఏ పల్లెకుపోయినా నీళ్ల కోసం తిప్పలు ఉండె. తాగునీళ్ల కోసం మహిళలు కిలోమీటర్ల దూరం పోవాల్సి వస్తుండె. మాకు నీళ్లు కావాలె అని నేతలకు బిందెలు అడ్డం బెట్టి గడబిడ జేస్తుంటే. ఇయ్యాళ్ల ఆ పరిస్థితి ఉందా తెలంగాణలో. లేదు. దేశంలోనే బ్రహ్మాండమైన గ్రామ పంచాయతీలు ఎక్కడ ఉన్నయంటే తెలంగాణలోనే. మరి వాటిని తయారు చేసింది ఎవరంటే కేసీఆరే. బీఆర్ఎస్ హయాంలో దయన్న (ఎర్రబెల్లి దయాకర్) పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా, నేను మున్సిపల్ శాఖ మంత్రిగా పని చేసినం. మా ఇద్దరి మధ్య పోటీ ఉంటుండె. దయన్న ఎప్పుడూ 'హే.. మీ శాఖ కంటే మా శాఖకే ఎక్కువ జాతీయ అవార్డులు వచ్చినయ్' అంటుండె. అది వాస్తవమే. దేశ జానాభాలో కేవలం 3 శాతం మాత్రమే ఉన్న తెలంగాణకు జాతీయ అవార్డులు ఎక్కువగా వస్తుండె' అని ఆయన గుర్తుచేశారు.
'దేశంలో ఎక్కడా లేని విధంగా పల్లెలను తీర్చిదిద్దుకున్నం. నాడు నాయకులు ఇంత అభివృద్ధి చేయడానికి బలం ఇచ్చింది పార్టీ కార్యకర్తలే. పెద్దోళ్లమని చెప్పుకునే నాయకులు పార్టీలు మారినా, కార్యకర్తలు పార్టీలు మారలే. ఈ జిల్లాలో కడియం శ్రీహరి లాంటోళ్లు పార్టీ మారినా కార్యకర్తలు పార్టీ కోసం పని చేసిండ్రు. ఒక్కొక్కరు ఒక్కో కేసీఆర్‌లా అద్భుతంగా కొట్లాడిండ్రు. లగచర్ల గురించి మహబూబాబాద్‌లో 30 వేల మందితో బీఆర్ఎస్ మీటింగ్ పెడితే.. ఆ దెబ్బకు దిగొచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే లగచర్ల నోటిఫికేషన్ రద్దుచేసి, జైల్లో పెట్టిన గిరిజన బిడ్డలను విడిచిపెట్టింది. ఇయ్యాల కూడా నాకు మహబూబాబాద్‌కు వస్తుంటే గుండెలనిండా సంతోషం అనిపించింది' అని కేటీఆర్ అన్నారు.

# మూడు కార్పొరేషన్‌లుగా మహా నగరం

-మొదటిపేజీ తరువాయి

విశ్వసనీయ సమాచారం. సైబరాబాద్, సికింద్రాబాద్ పేర్లతో ఆయా నగరపాలక సంస్థలను ఏర్పాటు చేయాలని ఇటీవల సీఎం రేవంత్? రెడ్డి వద్ద జరిగిన ఓ సమావేశంలో చర్చ జరగడం గమనార్హం. పాలకమండలి గడువు వచ్చే ఫిబ్రవరి 10తో ముగుస్తుంది. తర్వాత 300 డివిజన్లను మూడు భాగాలుగా చేసే ప్రక్రియ మొదలుకానుంది. మార్చి లేదా ఏప్రిల్‌లో ఎన్నికలు ఉంటాయనే ప్రచారం జోరుగా జరుగుతోంది. జులై నాటికి నిర్వహించకపోతే 2027 వరకు జరిగే అవకాశం ఉండదని సంబంధిత అధికారులు విశ్లేషిస్తున్నారు. జనగణన పూర్తవుతుందని, కొత్త జనాభా లెక్కల ప్రకారం పునర్విభజన చేపట్టి ఎన్నికలకు వెళ్లే అవకాశం ఉందంటుని చెబుతున్నారు.

**4 వేల ఫిర్యాదుల తిరస్కరణ**

వంద, రెండు వందలు కాదు. ఏకంగా 4 వేలకుపైగా ఫిర్యాదులు ఈ సమస్యపై బుట్ట దాఖలయ్యాయి. డివిజన్లు పెంచండి, హద్దులు మార్చండంటూ రాజకీయ నేతలు, శివారు ప్రాంత ప్రజలు ఇచ్చిన ఫిర్యాదులను జీహెచ్ఎంసీ నిర్మొహమాటంగా తిరస్కరించడం పట్ల ఆందోళన నెలకొంది. అందులో 90 శాతం అర్జీలు వేర్వేరు రాజకీయ పార్టీల నేతలవి కావడం గమనించాల్సిన విషయం. ముందుగా నిర్ణయించుకున్నట్లుగానే డివిజన్ల పునర్విభజనను పూర్తి చేశారనే విమర్శలు పెద్ద ఎత్తున వస్తున్నాయి. జనాభా, విస్తీర్ణం దృష్ట్యా సమతూకం పాటించలేదని కొంతమంది గగ్గోలు పెడుతున్నారు.
నిర్ణయం తీసుకున్నారిలా..
వచ్చిన ఫిర్యాదులు : 5,935
పూర్తిగా పరిగణనలోకి తీసుకున్నవి : 1,127
కొంతమేర పరిగణించినవి : 516
తిరస్కరించినవి : 4,292 (మొత్తం ఫిర్యాదుల్లో 72.31 శాతం)




ప్రతిపాదిత జోన్లు, డివిజన్లు
హైదరాబాద్ జోన్
శంషాబాద్ : 17
రాజేంద్రనగర్ : 29
చార్మినార్ : 25
ఎల్బీనగర్ : 24
సికింద్రాబాద్ జోన్
సికింద్రాబాద్ : 28
కుత్బుల్లాపూర్ : 27
మల్కాజిగిరి : 26
ఉప్పల్ : 24
**సైబరాబాద్ జోన్**
శేరిలింగంపల్లి : 26
ఖైరతాబాద్ : 25
గోల్కొండ : 26
కూకట్‌పల్లి : 23

మున్సిపల్? జోన్లు, డివిజన్ల కొత్త మ్యాప్?ను గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ విడుదల చేసింది. నగర పౌరులు, ప్రజా ప్రతినిధుల నుంచి వచ్చిన అభ్యంతరాలు, సూచనలను పరిగణలోకి తీసుకొని తుది నోటిఫికేషనుకు అనుగుణంగా 12 జోన్లు, 60 సర్కిళ్లు, 300 వార్డుల సరిహద్దులతో కూడిన మ్యాప్?ను జీహెచ్?ఎంసీ అధికారికంగా ప్రకటించింది. ఐదు జిల్లాలు, 47 మండలాలు, 311 గ్రామాల సరిహద్దులను కలుపుతూ ఔటర్ రింగ్ రోడ్డు వరకు విస్తరించిన మ్యాప్?ను నగర ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చింది.

**దేశంలోనే అతిపెద్ద కార్పొరేషన్**

27 పట్టణ స్థానిక సంస్థల విలీనంతో, జీహెచ్?ఎంసీ అధికార పరిధి 650 చదరపు కిలోమీటర్ల నుంచి 2,053 చదరపు కిలోమీటర్లకు పెరిగింది. దీంతో రూ. 1.34 కోట్లకు పైగా జనాభాకు సేవలు అందించనున్న దేశంలోనే అతిపెద్ద మున్సిపల్ కార్పొరేషన్?గా జీహెచ్?ఎంసీ అవతరించింది. దీని ద్వారా ప్రజాప్రాతినిధ్యాన్ని మరింత బలోపేతం చేయడం, పరిపాలనా సామర్థ్యాన్ని పెంపొందించడం, తద్వారా విస్తరించిన పట్టణ ప్రాంతాల్లో పౌర సేవలను ప్రజలకు మరింత చేరువ చేయడం లక్ష్యంగా జీహెచ్?ఎంసీ పనిచేయనుంది.
ఈ విస్తరణతో జీహెచ్ఎంసీ పరిధితో సరిపడా భూలభ్యత, రవాణా, నివాసం, వర్షపు నీటి పారుదల, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాల్లో సమగ్ర మెట్రోపాలిటన్ ప్రణాళికలు అమలు చేసే అవకాశం లభించనుంది. అలాగే కొత్తగా విలీనమైన ప్రాంతాలకు జీహెచ్ఎంసీ నిధులు, సాంకేతిక నైపుణ్యం, పారిశుధ్యం, ఘన వ్యర్థాల నిర్వహణ, ప్రజారోగ్యం, దోమల నివారణ, అత్యవసర సేవలు వంటి ప్రామాణిక పౌర సేవలు మరింత మెరుగ్గా అందనున్నాయి. ప్రపంచస్థాయి మెట్రోపాలిటన్ నగరంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దే దిశగా ఇది కీలక ఘట్టమని ప్రభుత్వం భావిస్తోంది.

# అంతా తానై... అన్నింటా తానై

**హైదరాబాద్ :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పార్టీలోనూ, ప్రభుత్వంలోనూ తనకు ఎదురు లేకుండా చేసుకుంటున్నారు. ఇతర రాష్ట్రాల మాదిరిగా ఆయనకు పోటీగా కాంగ్రెస్ లో మరొక నేత కనిపించడం లేదు. ఆ ప్రయత్నంలోనూ ఎవరూ లేరు. అందుకే తరచూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తాను పదేళ్ల పాటు ముఖ్యమంత్రిని అని ప్రకటించుకుంటున్నారు. పార్టీ పదవులు, ప్రభుత్వ పదవుల విషయంలోనూ రేవంత్ రెడ్డి తన మాట చెల్లుబాటు చేసుకునేలా వ్యవహరిస్తున్నారు. పార్టీలోనూ, ప్రభుత్వంలోనూ ఏ నియామకం జరిగినప్పటికీ అందుకు రేవంత్ రెడ్డి అంగీకరించాల్సిన పరిస్థితులు ఉన్నాయి. ఒకరకంగా చెప్పాలంటే తెలంగాణ కాంగ్రెస్ కు, ప్రభుత్వానికి అంతా తానే అయి వ్యవహరిస్తున్నారన్నది వాస్తవం.గతంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి అధికారంలో ఉన్నప్పుడు ఇలాంటి పరిస్థితులు కాంగ్రెస్ పార్టీలో కనిపించేవి. కానీ తర్వాత రోశయ్య, నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి హయాంలోనూ గ్రూపులు బాహాటంగా బయటపడేవి. కానీ మళ్లీ 2004 నాటి పరిస్థితులు కాంగ్రెస్ లో కనిపిస్తున్నాయన్నది వాస్తవం. కాంగ్రెస్ లో సీనియర్ నేతల నుంచి మంత్రుల వరకూ ఎవరూ రేవంత్ రెడ్డి నిర్ణయాన్ని ధిక్కరించే పరిస్థితులు లేవు. కాంగ్రెస్ పార్టీ నాయకత్వం కూడా రేవంత్ రెడ్డి కారణంగానే పార్టీ అధికారంలోకి వచ్చిందని బలంగా నమ్ముతుంది. అదే సమయంలో నాయకత్వం మరొకరికి చేతుల్లోకి బదిలీ చేసే ఆలోచన కూడా వారిలో కనిపించకపోవడం విశేషం. ఎందుకంటే సాఫీగా సాగుతున్న ప్రభుత్వంలో వేలు పెట్టడం ఇష్టం లేక మౌనంగా ఉంటుందిమరొకవైపు పార్టీలోనూ రేవంత్ రెడ్డి మాట చెల్లుబాటు అవుతుంది. పీసీసీ కార్యవర్గంలోనూ, అలాగే జిల్లా డీసీసీ అధ్యక్షుల ఎంపికలోనూ రేవంత్ చెప్పిన నేతల పేర్లే దాదాపుగా ఫైల్ అవుతున్నాయి. పీసీసీ చీఫ్ మహేష్ కుమార్, తెలంగాణ వ్యవహారాల ఇన్ ఛార్జి మీనాక్షి నటరాజన్ కూడా రేవంత్ మాటకు జై కొట్టాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. ఎన్నికల్లో గెలుపు, ఓటముల బాధ్యతను కూడా రేవంత్ రెడ్డి తానే స్వయంగా తీసుకుంటుండటం, ప్రత్యర్థి పార్టీలకు బలంగా సమాధానమిచ్చే మరొక నేత లేరు. అందుకే పార్టీలో వ్యతిరేక గళం విప్పే నేతలు సయితం నేడు సైలెంట్ అయిపోయారు. దీంతో రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలోనూ, ప్రభుత్వంలోనూ తిరుగులేని లీడర్ గా చెలామణి అవుతున్నారు.

## డ్రగ్స్ కేసులో సెలబ్రిటీల పేర్లు బయటకొచ్చాయి...

-మొదటిపేజీ తరువాయి

చేశారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో అకున్ సబర్వాల్ ఆధ్వర్యంలో జరిపిన 'డ్రగ్స్ కేసు' విచారణ నివేదికపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. ఈ సందర్భంగా నాటి డ్రగ్స్ కేసులో అనేక మంది బడా వ్యక్తుల పేర్లు, సినీ ప్రముఖులు ఉన్నారంటూ బండి సంజయ్ బాంబు పేల్చారు. డ్రగ్స్ కేసులో పట్టుబడిన వాళ్లను అకున్ సబర్వాల్ టీం నాడు విచారణ చేస్తే కేసీఆర్ కుటుంబ సభ్యులకు డ్రగ్స్ విక్రయదారులతో సంబంధాలున్నాయని తేలిందన్నారు. ఆ కుటుంబ సభ్యులు సైతం తమతో కలిసి డ్రగ్స్ తీసుకున్నారని డ్రగ్స్ కేసులో పట్టుబడి నిందితులు ఆనాడు అకున్ టీం ఎదుట వాంగ్మూలమిచ్చారని పేర్కొన్నారు. ఆ వాంగ్మూలంతో కూడిన ఆడియో, వీడియో రికార్డులు బయటకొస్తే తన కుటుంబ సభ్యుల రాజకీయ భవిష్యత్తు సమాధి అవుతుందని భయపడ్డ నాటి సీఎం కేసీఆర్ ఆకున్ సబర్వాల్ ను అర్ధాంతరంగా డ్రగ్స్ కేసు బాధ్యతల నుండి తప్పించారని తెలిపారు. అదే సమయంలో ఆ కేసుపై అకున్ సబర్వాల్ టీం రూపొందించిన నివేదికను, రికార్డు చేసిన ఆడియో, వీడియో, స్టేట్ మెంట్లన్నింటినీ నాటి సీఎస్ సోమేశ్ కుమార్ స్వాధీనం చేసుకున్నారని పేర్కొన్నారు. ఆ తరువాత డ్రగ్స్ కేసును పూర్తిగా నీరుగార్చారని మండిపడ్డారు. అకున్ సబర్వాల్ సేకరించిన ఆధారాలు, ఆడియో, వీడియో రికార్డులు, స్టేట్ మెంట్లను సోమేశ్ కుమార్ తదుపరి విచారణ టీంకు అప్పగించలేదని, వాటిని కోర్టుకు స్వాధీనం చేయలేదని తెలిపారు. ఈ మేరకు బండి సంజయ్ కుమార్ కొద్దిసేపటి క్రితం మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వానికి నిజంగా డ్రగ్స్ నిర్మూలనపై చిత్తశుద్ధి ఉంటే సీఎం ఆధ్వర్యంలో పనిచేస్తున్న "ఈగల్" టీం వెంటనే రంగంలోకి దిగి సోమేశ్ కుమార్ ను విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ఈగల్ టీం విచారణ తీరుపైనా ఈ సందర్భంగా బండి సంజయ్ అనుమానం వ్యక్తం చేశారు. ఈగల్ టీంకు నిజంగా లీగల్ గా అధికారాలున్నాయా? అని ప్రశ్నించారు. ఈగల్ టీంలో సమర్ధులైన అధికారులు ఉన్నప్పటికీ, ఒకరిద్దరు అధికారులు మాత్రం డబ్బులకు అమ్ముడుపోయి డ్రగ్ పెడ్లర్లతో రాజీపడుతున్నారని తెలిపారు. నిన్నటి ఈగల్ టీం దాడిలో పెడ్లర్ల నుండి డ్రగ్స్ కొనుగోలు చేసిన ఇంతవరకు ఎందుకు అరెస్ట్ చేయలేదు? అని ప్రశ్నించారు. రాష్ట్రంలో విచ్చల విడిగా పెరుగుతున్న డ్రగ్స్ విక్రయాలపై ఉక్కుపాదం మోపాలంటే... అకున్ సబర్వాల్ వంటి సమర్ధులైన అధికారులకు తిరిగి 'డ్రగ్స్ కేసు' విచారణ బాధ్యతలను అప్పగించాలని డిమాండ్ చేశారు. అట్లా కాకుండా డ్రగ్స్ కేసు విచారణ తేల్చకుండా తూతూ మంత్రంగా కేసులు నమోదు చేసినంత మాత్రాన రాష్ట్రంలో డ్రగ్స్ నిర్మూలన సాధ్యం కానేకాదని స్పష్టం చేశారు.
2017 నాటి కేసు దర్యాప్తులో సినిమా ప్రముఖులు, మరికొందరు ప్రముఖుల పేర్లు వినవచ్చాయని ఆయన గుర్తు చేశారు. నాడు వారిని విచారించినప్పుడు కేసీఆర్ కుటుంబ సభ్యుల పేర్లు కూడా వినవచ్చాయని అన్నారు. ఇందుకు సంబంధించి ఆడియో, వీడియో ఆధారాలు ఉన్నాయని గుర్తు చేశారు. అయితే వాస్తవాలు బహిర్గతం కాకుండా నాటి ముఖ్యమంత్రి కేసీఆర్... అకున్ సబర్వాల్‌ను హఠాత్తుగా బదిలీ చేసి కేసును నీరుగార్చారని ఆరోపించారు. ఈ ఆధారాలు ఏమయ్యాయని ప్రశ్నించారు. వాటిని కోర్టు ముందు ఎందుకు ప్రవేశపెట్టలేదని నిలదీశారు. ఆధారాలను, వీడియో, ఆడియో స్టేట్‌మెంట్ రికార్డులను నాటి సీఎస్ సోమేశ్ కుమార్ స్వాధీనం చేసుకున్నారని, ఆయనను అదుపులోకి తీసుకుని ప్రశ్నించాలని డిమాండ్ చేశారు. అప్పుడే ఈ డ్రగ్స్ కేసు వెనుక ఉన్న నిజాలు వెలుగు చూస్తాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి నూతన సంవత్సరం, పండుగల సమయంలో మాత్రమే డ్రగ్స్ గుర్తుకు వస్తున్నాయని ఎద్దేవా చేశారు. జీరో డ్రగ్స్ విధానం ఇదేనా అని ప్రశ్నించారు. సమర్థులైన అధికారులు ఉన్నప్పటికీ, కొంతమంది లంచాలకు మరిగి డ్రగ్స్ వ్యాపారులతో రాజీపడ్డారనే విశ్వసనీయ సమాచారం ఉందని బండి సంజయ్ పేర్కొన్నారు. డ్రగ్స్‌ను నిర్మూలించాలనుకుంటే అకున్ సబర్వాల్ లాంటి సమర్థులైన అధికారులకు దర్యాప్తును అప్పగించాలని డిమాండ్ చేశారు. ఎప్పుడో ఒకసారి చర్యలు తీసుకున్నంత మాత్రాన, తీసుకుంటామని చెప్పినంత మాత్రాన డ్రగ్స్ నిర్మూలన జరగదని అన్నారు. డ్రగ్స్ కేసులో పారదర్శక, వేగవంతమైన విచారణను డిమాండ్ చేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు.

## కేబినెట్ విస్తరణపై సీఎం కసరత్తు..

-మొదటిపేజీ తరువాయి

సమయంలోనే ఆయనకు పదవి రాకపోవడంపై బహిరంగంగానే అసంతృప్తి వ్యక్తం చేశారు. కులమే అడ్డంకి అయితే.. బీసీకి మంత్రి పదవి ఇవ్వాలనుకుంటే.. తానే స్వయంగా రాజీనామా చేసి బీసీని గెలిపించుకుంటానంటూ బాహాటంగానే చెప్పారాయన.

**పార్టీ హామీ ఇచ్చిందంటున్న రాజగోపాల్‌రెడ్డి**

ఇక.. కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి కూడా గతంలో పార్టీ హామీ ఇచ్చింది. తనకు మంత్రి పదవి ఖాయమైందంటూ ఇప్పటికే ఆయన పలుమార్లు ప్రకటించుకున్నారు. రాజగోపాల్‌రెడ్డి అనుచరులు ఫ్లెక్సీలు కూడా కట్టారు. పంచాయతీ ఎన్నికలు పూర్తైన తర్వాత కూడా తనకు మంత్రి పదవి వస్తుందంటూ బహిరంగంగానే చెప్పారు.
మరోవైపు బీసీ కోటాలో ఆదిశ్రీనివాస్, ఎస్టీ కోటాలో బాలు నాయక్ పేర్లు కూడా మంత్రి పదవి రేసులో వినిపిస్తున్నాయి. ఒక బీసీ, ఒక ఓసీకి ఇస్తారా.. లేదంటే, రెండూ ఓసీలకే ఇస్తారా అనేదే ఇప్పుడు సస్పెన్స్. కేవలం విస్తరణకే పరిమితమా.. లేక, శాఖల మార్పులు కూడా ఉంటాయా అనే దానిపైనా పార్టీలో చర్చ జరుగుతోంది.

**డిప్యూటీ స్పీకర్‌గా రామచంద్రనాయక్**

చీఫ్ విప్‌తో పాటు అడ్లూరి స్థానంలో ఖాళీ అయిన విప్ భర్తీపైనా పార్టీ ఫోకస్ పెట్టింది. మంత్రి పదవి దక్కని వాళ్లతో పాటు సీనియర్లు.. విప్ పదవి రేసులో ఉన్నారు. అదే సమయంలో డిప్యూటీ స్పీకర్‌గా రామచంద్రనాయక్‌ను నియమించేందుకూ రేవంత్ కసరత్తు చేస్తున్నారు. అన్ని పదవులు భర్తీ చేసి.. కొత్త ఏడాదిలో ఫుల్ కేబినెట్‌తో ముందుకెళ్లాలని రేవంత్ భావిస్తున్నారు. మరి.. ఎవరికి ఏ పదవి దక్కుతుందనేది వెయిట్.. అండ్ సీ.

## కడియంను తప్పించేశారు..

**వరంగల్ :** స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిని అనర్హత వేటు నుంచి తప్పించే ప్రయత్నాలు జరుగుతున్నాయని బీఆర్ఎస్ నేతలు ఆరోపిస్తున్నారు. కడియం శ్రీహరి 2023 శాసనసభ ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి స్టేషన్ ఘన్ పూర్ నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. అయితే ఆయన తర్వాత తన కుమార్తె కావ్యతో కలసి కాంగ్రెస్ పార్టీలో చేరిన విషయాన్ని ఈ సందర్భంగా బీఆర్ఎస్ నేతలు గుర్తు చేస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, అప్పటి కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్ ఛార్జి దీపాదాస్ మున్షీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారంటూ అప్పటి ఫొటోలను సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్నారు. దీంతో పాటు కడియం శ్రీహరి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం ఫొటోలను కూడా వైరల్ చేస్తున్నారు.బీఆర్ఎస్ నుంచి గత ఎన్నికల్లో గెలిచిన 10 మంది ఎమ్మెల్యేలపై అనర్హత పిటీషన్లను పరిశీలించి తగిన నిర్ణయం తీసుకోవాలంటూ సుప్రీంకోర్టు ఆదేశాలతో స్పీకర్ గడ్డం ప్రసాదరావు విచారణ ప్రారంభించారు. ఇప్పటికే ఐదుగురు ఎమ్మెల్యేలు పార్టీ మారారనడానికి ఎలాంటి ఆధారాలు లేవని క్లీన్ చిట్ ఇచ్చారు. అయితే తొలి నుంచి ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పై అనర్హత వేటు పడుతుందని భావించారు. దానం నాగేందర్ నేరుగా 2024 లో జరిగిన ఎన్నికల్లో సికింద్రాబాద్ పార్లమెంటు స్థానానికి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేయగా, కడియం శ్రీహరి కుమార్తె కావ్య వరంగల్ ఎంపీ పదవికి పోటీ చేశారు. ఆ ఎన్నికల్లో కడియం శ్రీహరి తన కుమార్తె గెలుపు కోసం పనిచేశారంటున్నారు.అంటే ఈ ఇద్దరు కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు స్పష్టమైన ఆధారాలున్నాయన్నది బీఆర్ఎస్ నేతల వాదన. కానీ కాంగ్రెస నాయకత్వం మాత్రం కేవలం ఖైరతాబాద్ నియోజకవర్గం నుంచి పోటీ చేసి గెలిచిన దానం నాగేందర్ ఒక్కరి విషయంలోనే నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్ నగరంలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో గెలుపుతో సిటీలో మరొక ఉప ఎన్నికలోనైనా సులువుగా గెలవాలని భావించి ఉండవచ్చు. అదే గ్రామీణ ప్రాంతమైన స్టేషన్ ఘన్ పూర్ లో ఉప ఎన్నికలు జరిపి చేయి కాల్చుకునే పరిస్థితుల్లో కాంగ్రెస నాయకత్వం లేదన్నది అర్థమవుతుంది. అందుకే తాను బీఆర్ఎస్ లోనే కొనసాగుతున్నట్లు కడియం శ్రీహరి స్పీకర్ కు ఇటీవల వివరణ ఇచ్చారంటున్నారు. మొత్తం మీద ఉప ఎన్నికల బరి నుంచి కాంగ్రెస్ నాయకత్వం తెలివిగా తప్పించిందన్న విమర్శలను బీఆర్ఎస్ పార్టీ ఘాటుగా చేస్తుంది. మరి స్పీకర్ నిర్ణయం ఎలా ఉంటుందో చూడాల్సి ఉంది.

# అత్తాపూర్ లో సర్దార్ వల్లభాయ్ పటేల్ కేసరి కుస్తీ పోటీలు








**పాల్గొన్న రంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్**

**రాజేంద్రనగర్,డిసెంబర్27(సూర్యరేఖ)** సర్దార్ వల్లభాయ్ పటేల్ కేసరి కుస్తీ పోటీలను నిర్వహిస్తూ ఎంతో మంది కుస్తీ పోటీదారులను ప్రోత్సహించడం సంతోషంగా ఉందని రంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ అన్నారు. శనివారం మూడవ రోజు అత్తాపూర్ రాంబాగ్ గ్రౌండ్లో నిర్వహిస్తున్న పోటీల్లో ఆయన ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ స్మారకార్థం నిర్వహిస్తున్న 7వ రాష్ట్ర స్థాయి కుస్తీ (మల్లయుద్ధం) పోటీలు 2025 డిసెంబర్ 26న ప్రారంభమయ్యాయి. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ...ఈ పోటీల్లో దేశంలోని వివిధ ప్రాంతాల నుండి సుమారు350 మంది మల్ల యోధులు (కుస్తీ క్రీడాకారులు) తమ ప్రతిభను చాటుకుంటున్నారు. సర్దార్ పటేల్ జయంతి,ఆయన స్మారకార్థం ఏటా ఈ పోటీలను నిర్వహిస్తుంటారని,ఈ ఏడాది కూడా క్రీడాకారులను ప్రోత్సహించడానికి భారీ స్థాయిలో ఏర్పాట్లు చేశారని వివరించారు. గ్రామీణ,పట్టణ ప్రాంతాల క్రీడాకారులకు జాతీయ స్థాయిలో గుర్తింపు లభించేలా ఈ వేదిక ఉపయోగపడుతుందన్నారు. ఈ క్రీడా పోటీలు యువ క్రీడాకారులలో ఉత్సాహాన్ని నింపడమే కాకుండా,భారతీయ సంప్రదాయ క్రీడ అయిన కుస్తీని భవిష్యత్తు తరాలకు అందించడంలో కీలక పాత్ర పోషిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో నారగూడెం మల్లారెడ్డి,గౌరిగే రాజు,మోంద్ర కొమురయ్య పి.మల్లేష్ యాదవ్,నరేందర్ రెడ్డి,మహాలింగం గౌడ్,ఎస్ బీ.హరినాథ్,కే.సోల్కర్ రెడ్డి,లకన్,భాస్కర్ రెడ్డి,పీఎస్ మల్లారెడ్డి బీ.శ్రీనివాస్ యాదవ్ యం.బాలు,శ్రీకాంత్,పవన్ భారతి,శివ,సాబాధ విజయ్ కుమార్,ప్రశాంత్ రెడ్డి,రవికాంత్ రెడ్డి,పి.సందీప్ ముదిరాజ్ కే.దేవేందర్,కే.సత్యం,వంశీ యాదవ్, హరికిషన్ విజయ్ రావుత్,కాకులారం కృష్ణ,లింగం రుకేష్,ఉమా హల్లలే విజయ్,అల్లి శివ సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.

# ధ్వన్యనుకరణ చక్రవర్తి వేణుమాధవ్



భారత్‌లో మిమిక్రీ కళకు ఆయన ఆద్యుడు, ఎంతో మంది ప్రముఖుల వందలాదిగా గొంతులను సునాయాసంగా, యథాతథంగా అనుకరించేవాడు. భారత్‌లో అనుకరించి నవ్వించే కళగా మాత్రమే ఉన్న మిమిక్రీని ఐరాస ప్రధాన కార్యాలయంలో ప్రదర్శించే స్థాయికి తీసుకెళ్లిన గొప్ప కళాకారుడు. రాష్ట్రపతులు, ప్రధానుల నుండి సామాన్యుల వరకూ దేశంలో ఆయన అపూర్వ, అపురూప కళను అభినందించని వారుండరంటే అతిశయోక్తి కాదు. ఇప్పుడు గుర్తు పట్టారనుకుంటా. ఆయనే వందలాది గొంతుకల వేణు మాధవుడు. ధ్వన్యనుకరణ సామ్రాట్ అనే బిరుదును పొందిన తెలంగాణ గర్వించదగ్గ ప్రపంచ ప్రఖ్యాత మిమిక్రీ కళాకారుడు నేరెళ్ళ వేణుమాధవ్ ( డిసెంబరు 28, 1932 – జూన్ 19, 2018 ) చిన్నప్పుడు ఉర్దూ మాధ్యమంలో చదువుకున్నాడు. అయినా ఆయన అమెరికా, బ్రిటన్ ఇంగ్లీష్ ఉచ్చారణలతో కూడా గొప్ప ప్రదర్శనలు ఇచ్చారు. ఆయన సొంతంగా ఈ కళను సాధన చేశారు. స్వీయ పరిశీలన, స్వయం అధ్యయనంతో తనను తాను మెరుగు పరచుకుంటూ అత్యున్నత స్థాయిని అందుకున్న ప్రతిభాశాలి. చిన్నతనంలో చిలకమర్తి లక్ష్మీనరసింహం రాసిన ప్రహసనాల్లో నటించి తన ప్రతిభను చాటుకున్నా అప్పటి ప్రముఖ నటులు చిత్తూరు నాగయ్య, వేమూరు గగ్గయ్య, మాధవపెద్ది వెంకట్రామయ్య తదితరుల సినిమాల ప్రభావంతో మిమిక్రీ కళపై మొగ్గు చూపాడు. 1947 నుంచి ఈయన మిమిక్రీ ప్రదర్శనలు ఇవ్వడం ప్రారంభించాడు. తెలుగులోనే కాక ఇతర భాషల్లో కూడా ప్రదర్శనలు ఇచ్చాడు. ఐక్యరాజ్య సమితిలో కూడా ప్రదర్శన ఇచ్చాడు. 1953 లో ఉపాధ్యాయ వృత్తిలో ప్రవేశించాడు. కేంద్రప్రభుత్వం ఈయనకు పద్మశ్రీ పురస్కారాన్నిచ్చి గౌరవించింది. విశ్వనాథ సత్యనారాయణ, సినారె మొదలైన ప్రముఖులు తమ రచనలను ఈయనకు అంకితమిచ్చారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం నుంచి కళా ప్రపూర్ణ, జె. ఎన్. టి. యు, కాకతీయ విశ్వవిద్యాలయాల నుంచి గౌరవ డాక్టరేట్లు అందుకున్నాడు. తిరుపతిలో ఈయనకు గజారోహణం, పౌరసన్మానం జరిగాయి. ఆయన స్వయంగా నేరెళ్ళ వేణుమాధవ్ సాంస్కృతిక సంస్థను స్థాపించి ప్రతి యేటా ఒక కళాకారుడిని సన్మానించాడు. హనుమకొండలో ఆయన పేరు మీదుగా డా. నేరెళ్ళ వేణుమాధవ్ కళాప్రాంగణం నిర్మించారు. నేరెళ్ళ వేణుమాధవ్ వరంగల్ పట్టణంలోని మట్టెవాడలో శ్రీహరి, శ్రీలక్ష్మి దంపతులకు 1932 డిసెంబరు 28న జన్మించారు. పండితుడైన తండ్రి, వరంగల్ పట్టణానికి వచ్చే ప్రముఖులందరికీ తన ఇంట్లోనే ఆతిథ్యం ఇస్తుండగా, అలా వచ్చిన వారిలో చెళ్లపిళ్ల వేంకటశాస్త్రి, వావిలికొలను సుబ్బారావు, వద్దాది సుబ్బారాయుడు, రాయప్రోలు సుబ్బారావు, శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రి, కాశీ కృష్ణాచార్యులు, యర్రమిల్లి జగ్గన్న శాస్త్రి వంటి గొప్పవారి సాహితీ గోష్ఠుల ప్రభావం వేణుమాధవ్ మీద పడింది. సినిమాలంటే ఎంతో ఇష్టం. చిత్తూరు నాగయ్య నటించిన గృహలక్ష్మి, వందేమాతరం, దేవత, స్వర్గసీమ, పోతన, వేమన సినిమాలు చూసి, నాగయ్య కూడా ధ్వన్యనుకరణ చేయగలవారు కావడంతో ఆయన పై అభిమానంతో కేవలం స్వయం పరిశీలనతోనే ఆ రంగంలో ప్రవేశించాడు. అలాగే వేమూరి గగ్గయ్య, మాధవపెద్ది వెంకట్రామయ్య నటించిన సినిమాలు చూసి, ఇంటికి రాగానే ఆ సినిమాల్లోని పాటలను, పద్యాలను యథాతథంగా అనుకరించి చూపేవాడు. అలా మొదలయ్యింది అయన మిమిక్రీ ప్రస్థానం. 1950 లో మెట్రిక్యులేషన్, 1952 లో వరంగల్ ఆర్ట్స్ అండ్ సైన్సు కాలేజీలో చేరారు. నాటి ప్రిన్సిపాల్ బారు వెంకట రామనర్సు, ఇతర లెక్చరర్లు వారించినా వినకుండా, గుడ్ కాండక్టు కింద వేణుమాధవ్ కు ఆ రోజుల్లో అరవై రూపాయల స్కాలర్ షిప్ ( బర్సరీ ) మంజూరు చేశారు. ఆ డబ్బుతో పలు ఇంగ్లీషు సినిమాల్ని చూసి వాటిల్లోని ఆర్టిస్టుల గొంతులు, ముఖ్యమైన సన్నివేషాలు బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్ నోట్స్‌తో సహా వినిపిస్తే, రామనర్సు పరమానందభరితులై "యూ విల్ బికం ఎ గ్రేట్ ఆర్టిస్ట్ ఇన్ ద వరల్డ్" అని, అయితే నీవు నా రెండవ కుమారుడవు అని మనసారా ఆశీర్వదించారు. ఆ దీవెనలే వీరిని 'విశ్వ విఖ్యాత ధ్వన్యనుకరణ సామ్రాట్' గా ఎదిగేలా చేసాయి. 1953 లో ప్రభుత్వ పాఠశాల (జి సి ఎస్ స్కూలు హనుమకొండ) లో ఉపాధ్యాయుడుగా ప్రవేశించి, ధర్మ సాగరం, హనుమకొండలోని ప్రాక్టీసింగ్ స్కూలు, మట్వాడ ఉన్నత పాఠశాల, జనగామ, శంభునిపేట పాఠశాలల్లో పనిచేశారు. అనంతరకాలంలో ప్రైవేటుగా బీ.ఏ. బీ. కాం పాసయ్యారు. తొలి ప్రదర్శన 1947 లో ఇచ్చారు. మలి ప్రదర్శన 1953 లో రాజమండ్రిలో జరిగిన థియేటర్స్ ఫెడరేషన్ కాన్ఫరెన్స్ లో బలరాజ సహానీ గారి అధ్యక్షతన, గరికపాటి రాజారావు, దాడి గోవిందరాజులు, స్థానం నరసింహారావు, చాగంటి సన్యాసిరాజు గారల సమక్షంలో ఇచ్చారు. ఆయన ప్రదర్శనలు చూసిన పలువురు రాజకీయ ప్రముఖుల్లో సర్వేపల్లి రాధాకృష్ణన్, ఇందిరాగాంధీ, పీవీ నరసింహారావు లాంటి ఎంతోమంది ఉన్నారు. ఆస్ట్రేలియా,ఫిజీ దీవులు –1965, సింగపూర్,మలేషియా – 1968, పశ్చిమ జర్మనీ, ఇంగ్లండ్, ఫ్రాన్స్, అమెరికా, కెనెడా, లెబనాన్ – 1971 ఐక్యరాజ్య సమితిలో ప్రదర్శన – 1971, సింగపూర్,మలేషియా – 1975, అమెరికా, కెనెడా – 1976 దక్షిణాఫ్రికా, మారిషస్,సీషెల్స్ – 1976, సింగపూర్, మలేషియా –1977, అమెరికా, కెనెడా – 1982 యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ – 1987, మారిషస్ – 1990 తదితర దేశాలలో పర్యటించి ప్రదర్శనలు ఇచ్చాడు. వేణుమాధవ్ గారు నిర్వహించిన పదవుల్లో ఎం.ఎల్.సీ (1972–78) ఎఫ్.డీ.సీ డైరెక్టర్ (1976–77) సంగీత నాటక అకాడమీ సభ్యుడు (1974–78), సౌత్ జోన్ కల్చరల్ కమిటీ, తంజావూరు సభ్యుడు, దూరదర్శన్ ప్రోగ్రాం అడ్వయిజరీ కమిటీ సభ్యుడు (1993–94), టెలికాం అడ్వయిజరీ కమిటీ సభ్యుడు (1993–96), రైల్వే జోనల్ యూజర్స్ కమిటీ సభ్యుడు (1993–96), ఏ.పి.లెజిస్లేటివ్ లైబ్రరీ కమిటీ సభ్యుడు (1972–75), రవీంద్ర భారతి కమిటీ సభ్యుడు (1974–78), ప్రభుత్వ అకాడమిక్ రివ్యూ కమిటీ సభ్యుడు (1975–76) తదితర పదవులు నిర్వహించాడు. ధ్వన్యనుకరణ సామ్రాట్, మిమిక్రీ సామ్రాట్, చుపే రుస్తుం ధ్వన్యనుకరణ చక్రవర్తి, కళాసరస్వతి, స్వర్ కే రాజా, ధ్వన్యనుకరణ ప్రవీణ, ధ్వన్యనుకరణ కళానిధి, మిమిక్రీ రత్న, విశ్వవిఖ్యాత ధ్వన్యనుకరణ సార్వభౌమ, మున్నగు బిరుదులు వరించాయి. 1977 ఆంధ్రా విశ్వవిద్యాలయం నుండి కళాప్రపూర్ణ బిరుదు, 1982 రాజాలక్ష్మి ఫౌండేషన్ అవార్డు, 1987 జవహర్ లాల్ నెహ్రూ టెక్నాలజీ విశ్వవిద్యాలయం, 1992 కాకతీయ విశ్వవిద్యాలయం నుండి గౌరవ డాక్టరేటు...1997 కనకాభిషేకం, 1998 ఎన్టీఆర్ ఆత్మ గౌరవ పురస్కారం, 2001 పద్మశ్రీ, 2005 తెలుగు విశ్వవిద్యాలయం నుండి సాంస్కృతిక రంగంలో విశిష్ట పురస్కారం, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ పురస్కారాలు – 2018లో భాగంగా జూన్ 2న తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా పురస్కారం అందజేయబడింది. తిరుపతి పట్టణంలో గజారోహణం, పౌరసన్మానం జరిగాయి. పద్మశ్రీ నేరెళ్ల వేణుమాధవ్ 2018, జూన్ 19వ తేదీ తమ 85వ యేట కన్నుమూశారు. హనుమకొండ పట్టణంలో నిర్మింపబడ్డ 'డా.నేరెళ్ళ వేణుమాధవ్ గారి కళాప్రాంగణం ' సాహిత్య, సాంస్కృతిక కార్యక్రమాలకు చక్కని వేదికగా ఉపయోగ పడుతున్నది. నేరెళ్ళ వేణుమాధవ్ కల్చరల్ ట్రస్ట్' ను స్థాపించి ప్రతియేటా తన పుట్టినరోజైన డిసెంబర్ 28న ప్రముఖ కళాకారులను పదివేల రూపాయల పురస్కారంతో సత్కరిస్తున్నారు.

# భారత శిక్షాస్మృతి సృష్టికర్త

లార్డ్ మెకాలే.. ఈ పేరు వినగానే వెంటనే స్ఫురణకు వచ్చేది భారత దేశంలో ఆంగ్ల విద్యకు పునాది వేసిన వ్యక్తి. కానీ చాలా మందికి తెలియని విషయం...మెకాలే భారత శిక్షా స్మృతి (ఇండియన్ పీనల్ కోడ్ 1860) సృష్టికర్త అని. ఆయన లా కమిషన్ ఛైర్మన్‌గా నేటికీ చెక్కుచెదరని మూల రూపం గల ఐపిసి చిత్తు ప్రతి తయారు చేయబడిందని. 19వ శతాబ్దపు కవి, చరిత్రకారుడు, రాజనీతివేత్త, లార్డ్ మెకాలే (థామస్ బాబింగ్టన్ మెకాలే, ఫస్ట్ బేరన్ మెకాలే పి.సి. (1800 అక్టోబరు 25..1859 డిసెంబర్ 28) వర్ధంతి సందర్భంగా, ఇండియన్ పీనల్ కోడ్ పూర్వా పరాలను తెలుసుకుందాం. 1830కి ముందు, భారతదేశంలో, 'ది ఇంగ్లీష్ క్రిమినల్ లా', అనేక చట్ట సవరణలతో, నాటి ప్రెసిడెన్సీ టౌన్లు.. బొంబాయి, కలకత్తా, మద్రాసులలో అమలు జరిగేది. లార్డ్ మెకాలే, నాటి "ఫ్రెంచి పీనల్ కోడ్", "లివింగ్‌స్టోన్స్ కోడ్ ఆఫ్ లూసియానా" అనే రెండు ప్రామాణిక గ్రంథాలను ఆదర్శంగా తీసు కుని, ఇండియన్ పీనల్ కోడ్ 'చిత్తుప్రతి'ని తయారు చేసాడు. భారతీయుల ప్రామాణిక గ్రంథాలైన మనుస్మృతిని, యాజ్ఞవల్క్య స్మృతిని, నాటి వైదిక పండితుల సలహా, సహాయం కూడా తీసుకున్నాడు. శిక్షల విషయంలో, ఆనాటి పెద్దలు, పండితులు, రాజులు అభిప్రాయాలను కూడా లెక్కలోకి తీసుకున్నాడు. లార్డ్ మెకాలే మహా మేధావి అయినా, తన అభిప్రాయాల కంటే, నాటి భారత దేశ మత, సాంఘిక, సామాజిక వ్యవస్థలకు, ఆచార వ్యవహారాలకు విలువ ఇచ్చి, వారి అభిప్రాయాలను గౌరవించి, తన మేధస్సుతో 'ఇండియన్ పీనల్ కోడ్' చిత్తుప్రతి తయారు చేశాడు. ఇండియన్ పీనల్ కోడ్ 1837 లోనే నాటి గవర్నర్ జనరల్ ఆఫ్ ఇండియా ఇన్–కౌన్సిల్‌కి నివేదించినా,1860 సంవత్సరం వరకూ అది వెలుగు చూడలేదు. లార్డ్ మెకాలే తయారుచేసిన 'చిత్తు ప్రతి' ని, నాటి ఛీఫ్ జస్టిస్ సర్ బార్నెస్ పీకాక్, కలకతా సుప్రీమ్ కోర్టు న్యాయాధిపతి (ఇతను నాటి లెజిస్లేటివ్ కౌన్సిల్ సభ్యుడు కూడా) సునిశితంగా, సుదీర్ఘంగా, పరిశీ లించి, పరీక్షించాడు. అయన సుదీర్ఘ పరిశీలన తర్వాత ఇండి యన్ పీనల్ కోడ్ 1860 అక్టోబరు 6 నాడు చట్టసభ ఆమోదం పొందింది. ఇండియన్ పీనల్ కోడ్ మూలాలు 1860 నాటి ఆంగ్లేయుల వలస పాలనలో (బ్రిటిష్ ఇండియా) ఉన్నాయి. 1860 నాటి బ్రిటిష్ ఇండియా చేసిన 45వ చట్టం ద్వారా ఇండియన్ పీనల్ కోడ్ అమలులోకి వచ్చింది. మొట్ట మొదటి ఇండియన్ పీనల్ కోడ్ చిత్తుప్రతి 1860 లో, మొదటి లా కమిషన్ అజమా యిషిలో జరి గింది. మొదటి లా కమిషన్ ఛైర్మన్ లార్డ్ మెకాలే (థామస్ బాబింగ్టన్ మెకాలే). మొదటి ఇండియన్ పీనల్‌కోడ్ 1862 సంవత్సరంలో, అమలులోకి వచ్చింది. నాటినుంచి ప్రపంచం లోను, భారతీయ సమాజాలలోను,విద్యాపరంగా, వైజ్ఞానికంగా, అనేక రంగాలలో,అనేక రకాలుగా జరిగిన సమస్తమైన మార్పుల ప్రాతిపదికగా భారతీయ శిక్షాస్మృతి అనేకమైన మార్పులు, చేర్పులకు గురి అవుతూ, నేటి రూపాన్ని పొందింది. అందుకు గృహ హింస సెక్షన్ 498–ఎ ఒక ఉదాహరణగా తీసుకోవచ్చు. మన భారతీయ శిక్షాస్మృతి లో 511 సెక్షన్లు ఉన్నాయి. వరకట్నం చట్టాలు మరో ఉదా హరణ. వరకట్న సమస్య, ఐరోపా, అమెరికా దేశాలలో లేదు కాబట్టి, వరకట్న చట్టాలు, శిక్షలు వారి శిక్షాస్మృతిలో లేవు. పాకిస్తాన్ స్వాతంత్ర్యం పొందిన తర్వాత, ఇండియన్ పీనల్ కోడ్ ను యథాతథంగా పాకిస్తాన్ తన దేశంలో అమలు చేసింది.

# సంపాదకీయం

## ప్రపంచానికి దిక్సూచి చైనా

సోవిట్ సోషలిస్ట్ నమూనా పతనం అనేది చైనా కమ్యూనిస్టు పార్టీ(సిపిసి)లో పెద్ద చర్చకు దారితీసింది. సిపిసి నాయకత్వం సోవియట్ మోడల్‌ని అనుసరించకుండా మార్క్సిస్ట్ సిద్ధాంతాన్ని, చైనాస్థానిక పరిస్థితులకు వర్తింపజేసే సోషలిస్టు నమూనాను ఎంచుకుంది. "చైనా లక్షణాలతో కూడిన సోషలిజం" అనే విధానాన్ని ఎంచుకుంది. అంటే మార్క్సిజం–లెనినిజం సిద్ధాంతం వెలుగులో చైనా దేశీయ లక్షణాలతో కూడిన సోషలిజం నమూనాను అమలు చేయాలని సిపిసి నిర్ణయించు కుంది. భారతదేశానికి స్వాతంత్రం 1947 ఆగస్టు 15న వచ్చింది. పీపుల్స్ రిపబ్లిక్ ఆఫ్ చైనా 1, అక్టోబర్ 1949లో ఏర్పడింది. మన స్వాతంత్రం తర్వాత రెండు సంవత్సరాల 35 రోజులకు చైనా ప్రజా రిపబ్లిక్ ఏర్పడింది. రెండు దేశాలకు అనేక పోలికలు ఉన్నాయి. కానీ చైనా అమెరికాను సవాలు చేస్తుంది. ప్రపంచ జీవన వ్యయ పోలిక (పిపిపి)ని అనుసరించి అమెరికాను చైనా అధిగమించింది. అనేక రంగాలలో అమెరికాను చైనా దాటిపోయింది. కానీ భారత్‌లో దారిద్ర్యం, ఆకలి, అన్నదాతల ఆత్మహత్యలు, వ్యవసాయ సంక్షోభం, నిరుద్యోగం, కాలుష్యం, పౌష్టికాహార లోపం, వెనక బాటుతం, విద్యారంగ దుస్థితి, పెచ్చరిల్లుతున్న నేరాలు, అనేక అసమానతలు తాండవిస్తున్నాయి. చైనా అత్యున్నత నాయకుడు డెంగ్ సియావో పింగ్ 1978లో ప్రారంభించిన "ఓపెనింగ్ అప్" కీలకమైన సంస్కరణలు చైనా సమగ్ర స్వరూపాన్ని సమూలంగా మార్చి వేశాయి. చైనా 85 కోట్ల మంది ప్రజల దారిద్ర్యాన్ని రూపుమాపింది. వారి ఆర్థిక సమగ్ర జీవన పరిస్థితులని సమూలంగా మార్చింది. ఇది ప్రపంచ మానవ అభివృద్ధిలో అసాధారణమైనది. 30 ఏండ్ల క్రితం ఆదేశ జనాభాలో 66శాతం ప్రజలు అత్యంత పేదరికంలో జీవించారు. అలాంటిది 2020 నాటికి చైనా ఆ దేశంలోని దారిద్ర్యాన్ని సంపూర్ణంగా నిర్మూలిం చింది. మొత్తం ప్రపంచ మానవాళి చరిత్రలో చైనా ప్రజల పేదరిక నిర్మూలన చారిత్రాత్మకమైన ఘట్టం. ఆశ్చర్యకరమైనదనీ ప్రపంచ ప్రముఖులు వర్ణిస్తున్నారు. అనేక దశాబ్దాలుగా ఆటోమొబైల్‌ను ఏలిన అమెరికా పచ్చిమయూరప్ ఆటో ఇండిస్ట్రీ చైనా పోటీకి బీటలు బారుతోంది. మొత్తం ప్రపంచ ఉత్పత్తిలో..స్టీల్ ఉత్పత్తిలో 53.9శాతం, సిమెంట్ ఉత్పత్తిలో 51.1శాతం, ఫెర్టిలైజర్స్, కెమికల్స్ లో 20– 30శాతం ఒక్క చైనాయే ఉత్పత్తి చేస్తున్నది. ప్రపంచంలోనీ హై స్పీడ్ రైల్ లైన్ మొత్తంలో ఒక్క చైనా 66శాతం కలిగి ఉంది. ప్రపంచ భారీ ఓడల నిర్మాణంలో చైనా ఒకటే 51శాతం నిర్మిస్తోంది. ప్రపంచ సముద్ర జలాల్లోకి వెళ్లే కొత్త భారీ ఓడల్లో సగం చైనా నిర్మించినవే. అవి కూడా ఏ దేశం నిర్మించనంత చౌకగా, నాణ్యంగా, గొప్ప సాంకేతికతతో చైనా నిర్మిస్తున్నది. రెండు దశాబ్దాల క్రితం ఓడల నిర్మాణంలో చిరునామాలేని చైనా దెబ్బకు అమెరికా పశ్చిమ యూరప్ షిప్ బిల్డింగ్ పరిశ్రమ కూలిపోగా, సౌత్ కొరియా జపాన్‌లు ఎదురీదుతున్నాయి. ఇండియా ఎక్కడో అడుగున ఉంది. సముద్ర జల రవాణాను వ్యూహాత్మకంగా విప్లవాత్మకంగా మార్చింది చైనా. అమెరికాను చైనా అనేక రంగాల్లో అధిగమించింది. మొత్తం ప్రపంచ ఉత్పత్తిలో 30 శాతం కేవలం చైనాదే అంటే ఆ దేశ ప్రగతి ఎంత వేగంతో సాగుతుందో అర్థం చేసుకోవచ్చు. ప్రపంచంలో ఆధిపత్యంలేని, అందరికీ సమానమైన న్యాయమైన బహుళ ధ్రువ ప్రపంచ వ్యవస్థ నిర్మాణం కొరకు, మంచి మార్పుల కోసం ఒక ప్రభల శక్తిగా చైనా నిలబడింది. అమెరికా ఇంగ్లాండ్ పశ్చిమ యూరోప్, జపాన్ లాంటి ఆధిపత్య వలసవాదానికి పూర్తి వ్యతిరేకమైన ఒక బలమైన మృదువైన శక్తిగా దక్షిణ ఆఫ్రికా ఖండ, దక్షిణ అమెరికా, ఆసియా, పశ్చిమ ఆసియా, సెంట్రల్ ఆసియా దేశాలతో కలిసి నిలబడింది. మానవీయ జీవన విలువల ప్రమాణాన్ని నిర్ణయించడం కోసం ప్రపంచంలో ఎక్కడా లేని "సోషల్ క్రెడిట్ సిస్టం(ఎస్‌సిఎస్)" ను చైనా నెలకొల్పింది. 700 మిలియన్ల ఫేషియల్ రికగ్నిషన్‌ను గుర్తించే శక్తివంతమైన కెమెరాలు దేశ ప్రజలతో పాటు, ఇతర దేశాల పర్యాటకులను పర్యవేక్షించి నియంత్రిస్తున్నాయి. చైనా తన ప్రజల్లో సామాజిక సామరస్యాన్ని నెలకొల్పుతున్నది. నేరాల రేటు గణనీయంగా పడిపోయింది. గత రెండు దశాబ్దాలుగా ప్రపంచంలో సురక్షితమైన దేశంగా గత రెండు దశాబ్దాల్లో చైనా మొదటి శ్రేణిలో నిలుస్తున్నది. 1990లో చైనా 170 పట్టణాలను కలిగి ఉండేది. నేడు అవి 700లకు పెరిగాయి. 17 మెగా సిటీలున్నాయి. షేన్జెన్ అనే ఒక చిన్న చేపలు పట్టే పట్టణం నేడు ప్రపంచానికి సిలికాన్ వాలీగా మారింది. డెంగ్ సియాఓ పింగ్ 'ఓపెనింగ్ అప్' చేసిన నాలుగు దశాబ్దాలలోనే చైనాలో ప్రపంచ మానవాళిని సమ్మోహన పరిచేలా, కండ్లు మిరుమిట్లు గొలిపేలా, అద్భుతమైన అభివృద్ధి జరిగింది. వీటన్నింటికీ ఒక్కటే సమాధానం. చైనాను అన్ని రంగాలలో ప్రపంచంలోనే శక్తివంతమైన దేశంగా తీర్చిదిద్దాలనే దృఢమైన సంకల్పం గల విప్లవాత్మక నాయకత్వానికి ఆ కీర్తి దక్కుతుంది. డెంగ్ సియాఓ పింగ్ "ఓపెనింగ్ అప్"తో, అమెరికా, పశ్చిమ, వివిధ దేశాల పెట్టుబడి దారులు చౌకైన శ్రమను కొల్లగొట్టడంకై తమ పరిశ్రమలన్నీ చైనాకు తరలించాయి. షరతు ప్రకారం కీలక సాంకేతికతలన్నీ చైనా గుప్పిట్లోకి వచ్చాయి. చైనా ప్రపంచ ఫ్యాక్టరీగా మారింది. ప్రపంచ ప్రజలు వినియోగించే 30శాతం పైగా వస్తువులు చైనా దేశానివే అంటే అతిశయోక్తి కాదు. చైనా విద్యుత్ వినియోగం చూస్తే కండ్లు తిరిగిపోతాయి. అమెరికా, యూరోపియన్ యూనియన్, ఇండియా, రష్యా, జపాన్ అన్నీ కలిసి ఎంత వినియోగిస్తాయో అంతకంటే ఎక్కువ కరెంటును చైనా వినియోగిస్తుంది. చైనా హైడ్రో పవర్ దాని పరిశ్రమకు వెన్నెముకగా ఉంది. 436 గిగా వాట్ కెపాసిటీ ప్రపంచంలోనే అతి పెద్దదిగా ఉంది. త్రీ గార్జెస్ డ్యామ్ ఒకటే 22,500 మె.వా. కాలుష్య రహిత విద్యుత్తును ఉత్పత్తి చేస్తున్నది. ప్రపంచంలోనే అతిపెద్ద, తన రికార్డును తానే తిరగరాస్తున్న చైనా త్రీ గార్జెస్ కంటే రెండింతల పెద్ద "మెడోగ్ హైడ్రో పవర్ స్టేషన్" (60 వేల మె.వా.)నిర్మాణం ప్రారంభించింది. ప్రకృతి హితమైన "నూతన ఉత్పత్తి శక్తులను నిర్మించడమే చైనా ఏకైక లక్ష్యంగా ఉంది". బొగ్గు విద్యుత్ వినియోగం ఇప్పటికీ గణనీయమైన 58శాతం అయినప్పటికీ, వేగంగా బొగ్గు ఆధారిత విద్యుత్తును తగ్గిస్తున్నది. న్యూక్లియర్ ఫ్యూజన్(కేంద్రక సంలీనం)తో సూర్యుడిలోని స్వచ్ఛమైన విద్యుత్తు ఉత్పత్తి ప్రక్రియను ఒక ఫ్యాక్టరీ రూపంలో చైనాలో నిర్మిస్తోంది. అది పూర్తయితే ప్రకృతికి హానిలేని అనంతమైన విద్యుత్తు అందుబాటులోకి వస్తుంది. ఇలా చైనా నూతన ఉత్పత్తి శక్తులను భారీ ఎత్తున అభివృద్ధి చేస్తోంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ భవిష్యత్తు అవసరాలకు సరిపడా విద్యుత్తును ఉత్పత్తి చేయడం చైనా లక్ష్యంగా పెట్టుకుంది. 2025కు 200 టెర్రావాట్ హవర్, 2030 కల్లా 600 టెర్రవాట్ విద్యుత్తును ఉత్పత్తి చేయాలని చైనా లక్ష్యం. ఒక్క 2024 లోనే చైనా 429 గిగా వాట్ విద్యుత్తును కొత్తగా చైనా ఉత్పత్తి చేసింది. కానీ ఇదే సమయంలో అమెరికా 51 గిగా వాట్ విద్యుత్తును మాత్రమే ఉత్పత్తి చేసింది. ఆర్టిఫిషియల్ఇంటలిజెన్స్(ఎఐ)డేటా సెంటర్లు, సూపర్ కంప్యూటర్లకు నిరంతర విద్యుత్తు భారీ ఎత్తున అవసరం. ఏఐ రేసులో అమెరికా కంటే అన్ని దేశాల కంటే ముందున్న చైనా, గెలుపు దిశగా వేగంగా అడుగులు వేస్తున్నది. 2024లో చైనా 9,852 టిడబ్ల్యూహెచ్ విద్యుత్తును వినియోగించింది. అంటే.. ఆసియా ఖండంలోని మొత్తం దేశాల విద్యుత్ డిమాండ్‌లో సగానికి పైగా ఒక్క చైనానే వినియోగించింది. 2025 చివరి నాటికి 10,498 టిడబ్ల్యూహెచ్‌కి చేరుకుంటుంది. సాంకేతిక రంగంలో అత్యున్నత స్థాయి ఇన్నోవేషన్ డెవలప్‌మెంట్ ప్రాతిపదికగా 2024లో చైనా ప్రభుత్వం పరిశోధనలకు 570 బిలియన్ డాలర్లు కేటాయించింది. సాఫ్ట్‌వేర్ నుండి హార్డ్‌వేర్‌తో రోబోట్ల ద్వారా అన్ని రంగాలలో మార్కెట్‌కు అనుగుణమైన బిజినెస్ మోడల్ తయారీ కొరకు కొత్త భాగస్వాములు, పెట్టుబడిదారులతో కూడిన ఉత్పత్తి కార్యకలాపాలను చైనా ప్రారంభించింది. ఇప్పటికే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగంలో రెండువందల కంపెనీలు పనిచేస్తున్నాయి. ప్రపంచంలోనే పేరెన్నికగన్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కంపెనీలు చైనాలో ఐదు వేలు ఉన్నాయని ఆ దేశ ప్రభుత్వం ప్రకటించింది. చైనా అభివృద్ధి నమూనా అనేది ఇతర దేశాలకు గుడ్డిగా ఎగుమతి చేసే సార్వత్రిక నమూనా కాదని సిపిసి నాయకత్వం కుండబద్దలు కొట్టినట్టు చెపున్నది. ప్రతి దేశం తన దేశీయ (శీతోష్ణస్థితి, భౌగోళిక, సాంస్కతిక, జీవవైవిధ్య, వాతావరణ, చరిత్ర) అనేక పరిస్థితు లకు అనువైన వైవిధ్యపూరితమైన విధంగా నిర్ణయించుకోవాలని, గుడ్డిగా అనుసరించవద్దని సిపిసి పేర్కొంటున్నది. చైనా ప్రతియేటా ఏడు మిలియన్ల కాలేజీ గ్రాడ్యుయేట్లను ఉత్పత్తి చేస్తుంది. చైనాలో ఎస్‌టిఈఎం (సైన్స్, టెక్నాలజీ, ఇంజనీ రింగ్, మ్యాథ్స్) విద్యార్థులు ప్రతియేటా ఐదు మిలియన్ల మంది బయటికి వస్తున్నారు. అమెరికాలో కేవలం ఎనిమిది లక్షల మంది ఎస్‌టిఈఎం విద్యార్థులు తమ విద్యను పూర్తి చేసుకుంటున్నారు.

# అయ్యప్ప స్వాములకు అల్పాహార బిక్ష ఏర్పాటు చేసిన నారాయణఖేడ్ ఎంఐఎం అధ్యక్షులు,న్యాయవాది మోహిద్ పాటిల్





**నారాయణఖేడ్ డిసెంబర్27(సూర్యరేఖ)** పట్టణం లోని రామమందిరంలో శుక్రవారం అయ్యప్ప స్వాములకు అల్పాహార బిక్షను నారాయణఖేడ్ ఎంఐఎం అధ్యక్షులు,న్యాయవాది మొహీద్ పటేల్ ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన అయ్యప్పస్వాములతో కలిసి అన్నప్రసాదం (బిక్ష)ను స్వీకరించారు. ఈ సందర్భంగా న్యాయవాది మొహీద్ పటేల్ మాట్లాడుతూ... అయ్యప్పస్వాములకు అల్పాహార బిక్ష ఏర్పాటు చేయడం తనకు ఎంతో సంతోషాన్ని కలిగించిందన్నారు. భారతదేశం అనేది విభిన్న మతాలు,సంస్కృతులు కలిసిన దేశమని, అన్ని మతాల పండుగలను పరస్పర గౌరవంతో, సంప్రదాయబద్ధంగా కలిసి జరుపుకోవాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అయ్యప్ప స్వాములు న్యాయవాది మొహీద్ పటేల్‌ను శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.

## వార్డు మెంబర్లను సన్మానించిన రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకయ్య..



**నిజాంపేట,డిసెంబర్27(సూర్యరేఖ)** మండల కేంద్రానికి చెందిన నూతనంగా గెలుపొందిన వార్డు మెంబర్లు బండారి ఎల్లం,3వ వార్డు,12వ వార్డు మెంబర్ కొమ్మాట పుష్ప సుధాకర్,లను శనివారం తెలంగాణ రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకయ్య శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...దళితులు అన్ని రంగా ల్లో వెనుకబడి ఉన్నారని,రాజకీయంగా విద్య పరంగా ఆర్థికంగా వీటన్నింటిని ఎదుర్కోవా లంటే రాజ్యాధికారమే లక్ష్యంగా ప్రతి ఒక్క దళితుడు పోరాటం చేయవలసిందిగా ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గరుగుల శ్రీనివాస్,స్వామి,ఉన్నారు

## 30న తిరుమల స్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి వేడుకలు..





**నిజాంపేట,డిసెంబర్27(సూర్యరేఖ)** మండల పరిధిలోని శ్రీతిరుమల స్వామి దేవస్థానంలో ఈనెల 30న ముక్కోటి ఏకాదశి వేడుకలు ప్రారంభమవుతాయని ఆలయపురోహితులు వెంకట రామ్మోహన్ శర్మ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మంగళవారం తిరుమల స్వామి వారికి ఉత్తర ద్వార దర్శనం,జనవరి 13న గోదాదేవి కళ్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని ఈ కళ్యాణ మహోత్సవ కార్యక్రమానికి గ్రామ ప్రజలే కాకుండా మండల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కరుణాకటాక్షాలు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ అక్కపల్లి రాంరెడ్డి,డైరెక్టర్లు బాజా రమేష్,ఎల్లా గౌడ్,కాకి రాజయ్య,సంగేపు నారాయణ,తదితరులు ఉన్నారు.

## ముల్కలలో స్వయంభు విజయదుర్గ అమ్మవారికి తొలి కానుక



**బెల్లంపల్లి,డిసెంబర్ 28 (సూర్యరేఖ)** ముల్కలలో వెలిసిన స్వయంభు విజయదుర్గ అమ్మవారికి బెల్లంపల్లి చెందిన నల్లుల సంగీత బిజెపి నాయకురాలు న్యాయవాది చిరు కానుకగా వస్త్రాలు, బంగారు ముక్కెరను తొలి కానుకగా సమర్పించారు. స్వయంభు అమ్మవారు ఈ ప్రాంతంలో వెలియడం భక్తుల్లో అపార ఆనందాన్ని కలిగిస్తోందని తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో అమ్మవారిని దర్శించుకుని తమ మొక్కులను ముడుపుల రూపంలో సమర్పిస్తూ అమ్మవారి ఆశీర్వాదాలు పొందుతున్నారు. ముల్కల స్వయంభు విజయదుర్గ అమ్మవారి ఆలయాన్ని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలతో అభివృద్ధి చేయాలని ఇందుకు ప్రభుత్వ సహకారం కూడా అవసరమని నల్లుల సంగీత పేర్కొన్నారు. అమ్మవారి ఆలయ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని నల్లుల సంగీత అడ్వకేట్ తెలిపారు.

## రూ.1.25 కోట్లతో ఉప్పల్ న్యూభారతనగర్ లో సీసీ రోడ్డు నిర్మాణం


అభివృద్ధి పనులను పరిశీలించిన ఉప్పల్ కార్పోరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి



**ఉప్పల్,డిసెంబర్27 (సూర్యరేఖ)** ఉప్పల్ డివిజన్ లో అభివృద్ధి పనులు వేగంగా సాగుతున్నాయి. కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. అందులో భాగంగానే రజితపరమే శ్వర్ రెడ్డి ఉప్పల్ సూర్యనగర్ లో విస్తృతంగా పర్యటించారు. ఈ కాలనీల్లో రూ. 1.25 కోట్లతో సీసీ రోడ్ల నిర్మాణం పనులను ఏఈ రాజ్ కుమార్,కాలనీ వాసులతో కలిసి పరిశీలించారు. తొందరలోనే న్యూభారతనగర్ కాలనీలో సీసీ రోడ్లు నిర్మాణం పనులు జరుగుతాయని కార్పొరేట ర్ రజిత పరమేశ్వర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్ర మంలో గౌరవ అధ్యక్షులు పూస మల్లేశం,వైస్ ప్రెసిడెంట్ మెట్టు కనకరెడ్డి,బండి మల్లారెడ్డి,సల్లా ప్రభాకర్ రెడ్డి,జనరల్ సెక్రెటరీ కప్పరి యెల్లేష్ కుమార్,గుడి కమిటీ సభ్యులు ఉపాధ్యక్షులు వేముల దుర్గారెడ్డి సుగామంచి చౌడమ్మ,గుండ్ల పల్లి మాలతి,తుంగ వెంకటమ్మ అన్నపురెడ్డి వెంక టరెడ్డి పంగ నరసింహారెడ్డి, దోమకొండ నర్సింలు, పూల లీగం, సల్ల ప్రభాకర్ రెడ్డి రవియాదవ్ మీశ్రీలాల్ గొందే,కే. వెంకటసుబ్బారావు, న్యూభరత్ నగర్ కాలనీ వాసులు పాల్గొన్నారు.

## అయ్యప్పస్వామి పూజల్లో పాల్గొన్న కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు



**ఉప్పల్,డిసెంబర్27(సూర్యరేఖ)** రామంతపూర్ డివిజన్ ఇంద్రనగర్‌లో డివిజన్ యువమోర్చా ప్రధాన కార్యదర్శి మసిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన 19వ మహా అయ్యప్పస్వామి మహాపడిపూజ కార్యక్రమంలో కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ. అయ్యప్ప స్వామి అపార మహిమలు కలిగిన దేవుడని,భక్తిశ్రద్ధలతో పూజిస్తే అన్ని శుభాలు కలుగుతాయని తెలిపారు. భక్తులందరూ నియమ నిష్ఠలతో స్వామిని ఆరాధించాలని సూచించారు. అలాగే శ్రీరమా సహిత సత్యనారాయణ స్వామి దేవాలయంలో నారాయణ గురుస్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన ఇరుముడి కార్యక్రమంలో కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు పాల్గొన్నారు. ఈ పూజా కార్యక్రమంలో వేముల తిరుపతయ్య,పెంటమ్ శైలేందర్,అల్లాడి నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

## కొల్చారం మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్ష పదవి ఎవరికి దక్కేనో..!

**కొల్చారం,డిసెంబర్27(సూర్యరేఖ)** నూతనంగా జరిగిన పంచాయతీ ఎన్నికల్లో కొల్చారం మండలం సర్పంచుల ఫోరం అధ్యక్ష పదవి ఎవరికి దక్కనుందో అని కొన్ని గ్రామాల సర్పంచులు సమావేశాలు జరుపుకున్నట్టు స్థానిక సమాచారం. కొల్చారం మండలంలోని 21 గ్రామపంచాయతీలో కొన్ని కాంగ్రెస్ పార్టీ సర్పంచులు,బీఆర్ఎస్ పార్టీ సర్పంచులు,ఇండిపెండెంట్ సర్పంచులు ఉన్నారు. గతంలో సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు పదవి రెడ్డిలకు ఇవ్వడంతో,ఇప్పుడు ఎవరికి సర్పంచ్ల ఫోరం అధ్యక్ష పదవి ఎవరికి ఇస్తారో అనేది వివిధ గ్రామాల సర్పంచులు ఆలోచనలో ఉన్నట్లు స్థానిక సమాచారం. బీసీ,ఎస్సీ,ఎస్టీ సర్పంచులకు ఇస్తారా లేదా అనేది,ఎవరికి ఇస్తారో వేచి చూడాల్సిందే..

## జోనల్ కమిషనర్ రాధిక గుప్తాను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నేతలు..




**ఉప్పల్,డిసెంబర్27(సూర్యరేఖ)** నూతనంగా ఏర్పడిన ఉప్పల్ జోనల్ కార్యాలయంలో జోనల్ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన రాధికగుప్తాను ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ సీనియర్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జనంపల్లి వెంకటేశ్వర్ రెడ్డి,ఉప్పల్ సర్కిల్ మాజీ మున్సిపల్ చైర్మన్ మేకల శివారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం రవికుమార్,మాజీ కౌన్సిలర్ కొండల్ రెడ్డి తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా వారు జోనల్ కమిషనర్ కు ఉప్పల్ సర్కిల్ కు సంబంధించిన పలు అంశాలను ప్రస్తావించి వాటిపై దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు.

## మహేశ్వరి నగర్ లో డ్రైనేజీ సమస్యను పరిష్కరించిన కాంగ్రెస్ నేత జనంపల్లి వెంకటేశ్వర రెడ్డి



**ఉప్పల్,డిసెంబర్ 27(సూర్యరేఖ)** హబ్సిగూడ డివిజన్ మహేశ్వరినగర్ కాలనీలో డ్రైనేజి పొంగిపొర్లుతున్న విషయం కాలనీవాసులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జనంపల్లి వెంకటేశ్వర రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. వెంకటేశ్వర్ రెడ్డి వెంటనే స్పందించి సివరేజి,జలమండలి అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన జలమండలి డిఈ సిబ్బందిని పంపించి సమస్యను పరిష్కరించారు. కొన్ని రోజులుగా డ్రైనేజీ సమస్యతో ఇబ్బంది పడుతున్న కాలనీవాసులు సమస్యను పరిష్కరించిన వెంకటేశ్వర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## రైతు వినూత్న ఆలోచన చార్జింగ్ సైకిల్ తో ఎంతో మేలు.!

రైతు కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు కనకరాజు..




**నిజాంపేట,డిసెంబర్27(సూర్యరేఖ)** ఉరుకుల పరుగుల జీవితాలలో మనిషికి ఎప్పుడు ఏమవుతుందో తెలియని పరిస్థితిలో మానవుడు జీవనం కొనసాగిస్తున్నాడు. ఈ నేపథ్యంలో ఆరోగ్యవంతులుగా ఉండాలంటే రోజు వ్యాయామం,వాకింగ్,సైకిల్ తొక్కితే ఆరోగ్యవంతులుగా ఉంటారని వైద్యులు సూచించడంతో రజాక్ పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు కనకరాజు వినూత్న ఆలోచనతో రూ. 25వేలతో చార్జింగ్ సైకిల్ ను కొనుగోలు చేయడం జరిగింది. ఈ సైకిల్ ఒకసారి ఛార్జింగ్ చేసినట్లయితే 45 కిలోమీటర్లు మేర ప్రయాణం చేయవచ్చని తెలిపారు. చార్జింగ్ స్కూటీలు కొనుగోలు చేసినట్లయితే ఎప్పుడు పాడవుతుందో తెలియదని,ఈ చార్జింగ్ సైకిల్ కొనుగోలు చేసినట్లయితే రెండు విధాలుగా వాడుకోవచ్చు అని దీని ద్వారా మనిషి ఆరోగ్యంతో పాటు జీవనశైలి మార్చుకోవచ్చు అని తెలిపారు. వ్యవసాయం ఉన్న రైతుకు ఇలాంటి సైకిల్ ఎంతో ఉపయోగపడతాయన్నారు.

# స్కానింగ్ సంబంధిత పూర్తి వివరాలు నిర్ణీత నమూనాలో తప్పనిసరిగా నమోదు చేయాలి





**జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.అనిత**

**మంచిర్యాల,డిసెంబర్27(సూర్యరేఖ)** జిల్లాలోని స్కానింగ్ కేంద్రాలలో సాంకేతిక వైద్య నిపుణులు సిబ్బంది,స్కానింగ్ చేసిన వివరాలను నిర్ణీత నమూనాలో తప్పనిసరిగా నమోదు చేయాలని జిల్లా అడ్వైజరీ కమిటీ చైర్ పర్సన్,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.అనిత అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో లింగనిర్ధారణ పరీక్షలు, పిసిపి ఏంటి యాక్టివ్ పై ఏర్పాటు చేసిన జిల్లా అడ్వైజరీ కమిటీ సమావేశంలో ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. అరుణశ్రీ జిల్లా పౌర సంబంధాల అధికారి ఎం. కృష్ణమూర్తిలతో కలిసి సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ... జిల్లాలో పిసిపిఎన్ డిటి యాక్ట్ ప్రకారం 53స్కాన్ కేంద్రాలు పని చేస్తున్నాయని ఇందులో 4ప్రభుత్వ పరంగా,49 ప్రైవేటు స్కానింగ్ కేంద్రాలు స్త్రీ వైద్య నిపుణులు రేడియాలిస్టులు,సూపర్ స్పెషలిస్టులు ద్వారా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి స్కానింగ్ కేంద్రంలో స్కానింగ్ ఎకరాలను నిర్వహిస్తున్న వైద్యుల వివరాలను నమోదు అయి ఉండాలని,అదే విధంగా ప్రతి కేంద్రంలో లింగ నిర్ధారణ పైన తీసుకుంటున్న చర్యల వివరాలపై ఫ్లెక్సీ,పోస్టర్ల ద్వారా అవగాహన కలిగించాలని తెలిపారు.లింగ నిర్ధారణ చేయడం జరగదని ఎవరైనా అడిగినా,వారికి చెప్పిన వారికి యాక్ట్ ప్రకారంగా చర్యలు చేపడుతామని వివరాలను ప్రదర్శించాలని స్కానింగ్ కేంద్రంలో గర్భవతులకు కుర్చీలు త్రాగునీటి సౌకర్యాలను కల్పించాలని తెలిపారు. వైద్యుల వివరాలు రుసుముల వివరాలు గోడపై అతికించాలని ఆదేశించారు.గర్భవతుల స్కానింగ్ పూర్తి వివరాలను ఫార్మ్ ఆఫ్ లో నమోదు చేయాలని,స్కానింగ్ చేసుకుంటున్న గర్భవతి సంతకం తీసుకోవాలని,ప్రైవేట్ ఆసుపత్రులు, స్కానింగ్ కేంద్రాలు గర్భవతులకు,తల్లులకు,ఇంటి వారికి అవగాహన కల్పించాలని తెలిపారు.కమిటీ సభ్యులు అడిగిన ప్రకారంగా మండలాల వారిగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని,గోడ ప్రతులు, కరపత్రాలు,స్థానిక ఛానళ్ల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు.బర్త్ రూట్ ఆసుపత్రికి సంబంధించిన స్కానింగ్ మెషిన్ ను అప్లోడ్ చేయడం జరిగిందని తెలిపారు.పిసిపి ఏంటి పోర్టల్ లో వచ్చిన వివరాలను తెలియజేసి తగు ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో హీల్ వాలంటరీ ఆర్గనైజేషన్ ఎన్.జి.ఓ.డా. చుంచురాజ్ కిరణ్, గైనకాలజిస్ట్ డా.నలుమాసు శ్రీదేవి,స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు,గైనకాలజిస్టు పెడియాట్రిషన్లు, ఫిజీషియన్లు,డిపిఓ ప్రశాంతి సిహెచ్ఓలు వెంకటేశ్వర్లు,దిశా సమన్వయకర్త రమేష్,సుమన్, సీనియర్ అసిస్టెంట్ హారిక,డిపిహెచ్ఎన్ పద్మ, వసుమతి మార్తా,జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# విజయాలకు నాంది గణిత శాస్త్రం

**ఆమాట్ టాపర్స్ కు బహుమతులు ప్రధానం..**

**గణితం జీవితాన్ని ప్రభావితం చేస్తుంది**

**అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి**






**మంచిర్యాల,డిసెంబర్27(సూర్యరేఖ)** గణిత శాస్త్రం చాలా కీలకమైనదని,పలు విజయాలకు నాంది పలుకుతుందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు. శనివారం స్థానిక గోదావరి రోడ్ లోని అల్ఫోర్స్ స్మార్ట్ స్కూల్ లో నిర్వహించినటువంటి ఆమాట్ టాపర్స్ కు సన్మాన మహోత్సవానికి ముఖ్య అతిథిగా నరేందర్ రెడ్డి హాజరై ప్రాంగణంలో ఏర్పాటు చేసినటువంటి రామానుజన్ చిత్ర పటానికి పూలమాలవేసి పుష్పాంజలి ఘటించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ... శ్రీనివాస రామానుజన్ చిన్ననాటి నుండి గణితశాస్త్రం పట్ల మక్కువ పెంచుకొని నూతన ఒరవడికి నాంది పలికారని అన్నారు.రామాను జన్ చేసిన సేవలు చారిత్రాత్మకమని,నేటికి నిష్ణాతులైన గణిత శాస్త్రవేత్తలు వారు రూపొందిం చిన సూత్రాలకు పరిష్కారం తెలుపలేకపోతు న్నారని అన్నారు. తమిళనాడులో జన్మించిన రామానుజన్ యొక్క జీవిత చరిత్ర చాలా స్ఫూర్తిదాయకమని ప్రతి ఒక్కరు రామానుజన్ వలె అంకిత భావాన్ని ఏకాగ్రతను పెంపొందించుకొని నూతన ఆవిష్కరణలకు బీజం వేయాలని కోరారు. విద్యార్థులకు గణిత శాస్త్రం పట్ల ప్రత్యేక ఉండాలని తెలిపారు.గణిత శాస్త్రం ద్వారా వివిధ స్థాయిలలో నిర్వహింపబడినటు వంటి వివిధ పరీక్షలలో ఘనవిజయం సాధిస్తారని అన్నారు. చక్కటి సాధనతో పాటు ఏకాగ్రత వహించిన వారికి గణితంలో అద్భుతాలు సృష్టించడమే కాకుండా, అద్భుతమైన అవకాశాలను సైతం సొంతం చేసుకోవచ్చని అన్నారు.రామానుజన్ బోధించిన టువంటి విషయాలు చాలా అమూల్యమైనవని వారి రూపొందించినటువంటి పలు సూత్రాలు నేటికీ ప్రపంచంలో కొనసాగడం వారి ఘనత మేధస్సుకు గొప్ప నిదర్శనమని అన్నారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో విద్యార్థులకు ప్రతిసాత్మక విద్యాసంస్థల్లో సీటు సాధించడమే లక్ష్యంగా గణితం బోధించడం జరుగుతుందని గుర్తు చేశారు.ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహింపబడినటువంటి గణిత ప్రతిభా పరీక్షలో గెలుపొందిన వారికి నేడు సన్మానం చేయడం జరుగుతుందని అన్నారు.గణిత శాస్త్ర అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నటువంటి గణిత ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించడం అదృష్టంగా భావిస్తున్నామని చెప్పారు.వేడుకలలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి పలు సాంస్కృతిక ప్రదర్శనలు ప్రధానంగా రామానుజన జీవితం-మార్గదర్శకం నాటిక ప్రతీ ఒక్కరినీ ఆలోచింపచేసింది. ప్రతిష్టాత్మకంగా నిర్వహింపబడినటువంటి ఆమాట్ పరీక్షలో గెలుపొందిన విద్యార్థులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. భవిష్యత్తులోనూ ఈ విజయ పరంపరను కొనసాగించాలని తల్లిదండ్రులకు కీర్తి తీసుకురావాలని అతిథులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వివిధ పాఠశాలల యజమాన్యాలు,గణిత ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లా అధ్యక్షునికి సన్మానం.



**కామారెడ్డి,డిసెంబర్27(సూర్యరేఖ)**కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నూతనంగా నియమకమైన ఎలే మల్లికార్జున్ కామారెడ్డి కాంగ్రెస్ పార్టీ కార్యాయానికి విచ్చేసిన సందర్భంగా పార్టీ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.శుభాకాంక్షలు తెలిపిన వారిలో మాజీ మున్సిపల్ చైర్మన్,మాజీ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్ గుప్తా,ప్రభుత్వ సలహాదారుల సోదరులు మొహమ్మద్ నయీం,జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి,పంచాయతీరాజ్ అభియాన్ సుభాష్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గూడెం శ్రీనివాస్ రెడ్డి,నియోజికవర్గ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుడుగుల శ్రీనివాస్,జిల్లా ఎన్ఎస్ యుఐ అధ్యక్షులు సందీప్,మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మి రజగౌడ్,సాయిపటేల్,ఎన్ఆర్ఐ భాస్కర్ రెడ్డి,మాజీ మున్సిపల్ కౌన్సిలర్ కైలాస్ లక్ష్మణ్,రవీందర్ గౌడ్, జమీల్,అరేపల్లి సర్పంచ్ భూమయ్య వలపి శట్టి భాస్కర్,యునూస్ సత్యం,జమీల్,కైఫ్,తదితరులు పాల్గొన్నారు.

## కాప్రాలో ఏర్పాటు చేసిన నాచారం సర్కిల్ కార్యాలయాన్ని వార్డు కార్యాలయానికి మార్చాలి..

**కార్పొరేటర్ శాంతిసాయిజన్ శేఖర్**



**ఉప్పల్,డిసెంబర్27 (సూర్యరేఖ)**కొత్తగా ఏర్పాటు చేసిన నాచారం సర్కిల్ ఏర్పాటు పట్ల నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతిసాయిజెన్ శేఖర్ అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ...పాత నాచారం వార్డు కార్యాలయం స్థానంలో కోటి యాభై లక్షల రూపాయలతో స్టిల్ట్+3 అంతస్తుల భవనాన్ని నిర్మించుకోవడం జరిగిందని,అందులోకి మారుస్తే ప్రజలకు సౌలభ్యంగా ఉంటుందని అధికారులకు విజ్ఞప్తి చేశారు. సర్కిల్ పరిధిలోకి వచ్చే హెచ్.బీ కాలనీ నాచారం, శక్తిసాయినగర్, మల్లాపూర్, హెచ్ఎంటినగర్ ల డివిజన్ ప్రజలకు అందుబాటులో ఉంటుందని,అధికారులు పునాలలోచన చేయాలని కోరారు.ఈ భవనాన్ని నాచారం సర్కిల్ కార్యాలయముగా వినియోగించుకోవలసిందిగా అధికారులను కోరారు.

## పంతం నెగ్గించుకున్నా శివరాంపల్లి గ్రామస్తులు

**శివరాంపల్లిని రాజేంద్రనగర్ డివిజన్ లో కలిపిన అధికారులు..**



**రాజేంద్రనగర్,డిసెంబర్27(సూర్యరేఖ)** జిహెచ్ఎంసి డివిజన్ ల విభజనలో శివరాంపల్లిని సులేమాన్ నగర్ డివిజన్ లో కలపడాన్ని వ్యతిరేకించిన గ్రామస్తులు ఎట్టకేలకు పంతం నెగ్గించుకున్నారు. శివరాంపల్లి గ్రామాన్ని సులేమాన్ నగర్ వివిధ నుంచి తొలగించి రాజేంద్రనగర్ డివిజన్ లో కలపాలంటూ 300లకు పైగా ఫిర్యాదులు రావడంతో అధికారులు శివరాంపల్లి గ్రామాన్ని సులేమాన్ నగర్ డివిజన్ నుంచి తొలగించి రాజేంద్రనగర్ డివిజన్ లోకి అధికారులు కలిపారు. శివరాంపల్లి ని రాజేంద్రనగర్ లో కలపడాన్ని స్వాగతించారు.శివరాంపల్లి గ్రామాన్ని రాజేంద్రనగర్ లో కలపడానికి సహకరించిన ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ ను గ్రామస్తులు మర్యాదపూర్వకంగా కలుసుకొని ఘనంగా సన్మానించారు.ఎమ్మెల్యేను కలిసిన వారిలో షాగా ప్రతాపరెడ్డి రాగిశెట్టి యాదిరెడ్డి, పెండ్యాల చంద్రమోహన్,పడమటి శ్రీధర్ రెడ్డి, మాదురి ప్రభాకర్ రెడ్డి,బండారి శంకర్,దాసరి రమేష్, జీవన్ దాస్ సత్యనారాయణరెడ్డి,సంజీవరెడ్డి, రణధీర్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,లక్ష్మణ్ ముదిరాజ్,లు ఉన్నారు.

## కొల్చారం మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడి గాయాబన్నగారి రవితేజరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నిక





**కొల్చారం,డిసెంబర్27 (సూర్యరేఖ)**మెదక్ జిల్లా కొల్చారం మండలం నూతన సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా కొల్చారం మండలం పైతర గ్రామ సర్పంచ్ యాబన్న రవితేజరెడ్డిని శనివారం ఏడుపాయల గణపతిగెస్ట్ హౌస్ లో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రవితేజ రెడ్డిని కొల్చారం మండలం సర్పంచుల ఫోరం అధ్యక్షునిగా, ఉపాధ్యక్షునిగా పోతంశెట్టిపల్లి సర్పంచ్ పాతూరి దయాకర్ గౌడ్,ప్రధాన కార్యదర్శిగా తుక్కాపూర్ సర్పంచ్ దొడ్ల ఆంజనేయులు,లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు యాబన్నగారి రవితేజ రెడ్డి మాట్లాడుతూ...నాపై నమ్మకంతో కొల్చారం మండలం బిఆర్ఎస్ పార్టీ సర్పంచులు నన్ను సర్పంచ్ల ఫోరం అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రతి సమస్యను ఆసరా తీసుకొని నర్సాపూర్ శాసనసభ్యురాలు లక్ష్మారెడ్డి సహకారంతో కొల్చారం మండల అభివృద్ధి పనుల కోసం పనిచేస్తానని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో కొల్చారం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు గౌరీ శంకర్ గుప్తా,కొల్చారం మండల బిఆర్ఎస్ పార్టీ సర్పంచులు,మండల బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్.నరేందర్ రెడ్డి,అరిగే రమేష్ కుమార్, బాగారెడ్డి, వేమారెడ్డి,కొల్చారం మండల యువత విభాగం అధ్యక్షుడు తుంకులపల్లి సంతోష్ రావు, ఉపసర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా సాయిమల అయ్యప్పస్వామి ఆలయ వార్షికోత్సవం





ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

**ఉప్పల్,డిసెంబర్27(సూర్యరేఖ)** కాప్రా డివిజన్ సాయిబాబనగర్ కాలనీలోని సాయిమల శ్రీఅయ్యప్పస్వామి ఆలయ వార్షికోత్సవాన్ని శనివారం కన్నుల పండువగా నిర్వహించారు. ఆలయ చైర్మన్ రేగళ్ల సతీష్ రెడ్డి గురుస్వామి అధ్వర్యంలో ఉదయం నాలుగు గంటలకు గణపతి హెూమం అభిషేకం కలషాభిషేకం ఉరేగింపు వుష్పర్పణ మహపడిపూజ వంటి కార్యక్రమాలను పురోహితులు శివకార్తీక్,వినిత్ లు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మీర్పేట్ హెచ్ కాలనీ కార్పొరేటర్ ప్రభుదాస్,మాజీ కార్పొరేటర్లు వజ్జురి పావనిరెడ్డి,కొత్త రామారావు, గొల్లూరి అయిజయ్యలు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన స్వాములకు,భక్తులకు స్వామి వారి తీర్థ ప్రసాదాలు,అన్నదానం చేశారు. ఈకార్యక్రమంలో ఆలయ చైర్మన్ రేగళ్ల సతీష్ రెడ్డి, ఆలయ ప్రధాన కార్యదర్శి హరినాత్ రెడ్డి,సంయుక్త కార్యదర్శి శేఖర్ చారి,కోషాధికారి కెఏఎన్ ప్రసాద్, నాయకులు దమ్మాయిగూడ వార్డు సభ్యులు వండాల యాదగిరిగౌడ్,సంభన బోలు హరిగౌడ్ కనుకుల రజినీకాంత్ రెడ్డి,నవీన్ గౌడ్,శివకుమార్ శ్రీకాంత్ గౌడ్,బ్రహ్మశ్రీ శివకార్తీక్,వినీత్ సిద్దు పంతులు ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి పడిపూజ ఘనంగా నిర్వహించారు.అయ్యప్ప స్వామి భక్తులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.తదుపరి అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు.

# అక్రెడిటేషన్ల జీవో 252ను సవరించాలని ఐఅండ్ పీఆర్ స్పెషల్ కమీషనర్ కు టీడబ్ల్యూజేఎఫ్ విజ్ఞప్తి

**హైదరాబాద్,డిసెంబర్27(సూర్యరేఖ)** తెలంగాణ ప్రభుత్వం మీడియా జర్నలిస్టులకు అక్రెడిటేషన్ కార్డుల జారీ కోసం విడుదల చేసిన జీవో 252ను సవరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) విజ్ఞప్తి చేసింది. ఫెడరేషన్ ప్రతినిధి వర్గం శనివారం సమాచారభవన్ లో రాష్ట్ర సమాచార,పౌర సంబంధాలశాఖ ప్రత్యేక కమిషనర్ సిహెచ్. ప్రియాంకను కలసి 252జీవోలో తీసుకు రావలసిన మార్పులను సూచించింది.ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు,రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య,కో-కన్వీనర్లు పులిపలుపుల ఆనందం, బండి విజయకుమార్,తన్నీరు శ్రీనివాస్,కుడితాడి బాపురావులతో పాటు నాయకులు రఘురాం, పద్మనాభరావు తదితరులు కమీషనర్ తో సుదీర్ఘ చర్చలు జరిపారు.అక్రిడిటేషన్ల జీవోకు తగిన సూచనలు చేస్తూ మార్పులు సూచించాల్సిందిగా ఫెడరేషన్ ప్రతినిధి వర్గానికి కమిషనర్ సూచించారు. జర్నలిజాన్ని వృత్తిగా భావించి ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ సమస్యల పరిష్కారంలో నిస్వార్ధంగా సేవలందిస్తున్న వర్కింగ్ జర్నలిస్టులకు, డెస్క్ జర్నలిస్టులకు ఉరితాడు లాంటి జీవోను తీసుకువచ్చిందని అభిప్రాయం వ్యక్తం చేశారు. డెస్క్ జర్నలిస్టులకు,రిపోర్టర్లకు వేర్వేరు రకాల



కార్డులు జారీ చేయడం పట్ల ఫెడరేషన్ ప్రతినిధి వర్గం అభ్యంతరం వ్యక్తం చేసింది.అదే విధంగా వార,పక్ష, మాస దినపత్రికల అర్హతకు సంబంధించి జారీ చేసిన నిబంధనలో మార్పులు తీసుకురావాలని కోరారు. వార పత్రికలకు కనీసం 45 సంచికలు పక్షపత్రికలకు కనీసం 22 సంచికలు,మాసపత్రికలకు కనీసం 11 సంచికలు సమర్పించాలన్న నిబంధనను తొలగించాలని కోరారు.ఈ విధానం పెట్టుబడిదారులకు మాత్రమే ఉపయోగపడుతుందని,న్యాయమైన జర్నలిస్టులను తొలిదశలోనే వృత్తికి దూరం చేసేందుకు ఈజీవో తోడ్పడుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. దినపత్రికలు ప్రెస్ రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా(పీఆర్ జీఐ)నుండి సర్టిఫికెట్ దాఖలు చేయాలనే నిబంధన చేర్చడం పట్ల అభ్యంతరం తెలిపారు.కేబుల్ చానళ్ళకు విధించిన కఠినమైన నిబంధనను సడలించాలని సూచించారు.జీవో 252 పాత్రికేయులపై సెన్సార్షిప్ విధించినట్లుగా ఉందని వారు పేర్కొన్నారు.జర్నలిస్టులకు విధించిన 30 సంవత్సరాల అనుభవ నిబంధనలను 15 సంవత్సరాలకు కుదించాలని కోరారు.

# మహిళా సాధికారత కోసం నిరంతరం శ్రమ

డాక్టర్ సుభాషిణి గుడిమల్ల

**రాజేంద్రనగర్,డిసెంబర్27(సూర్యరేఖ)** న్యాయవాదరంగంలో మహిళల ప్రాతినిధ్యం సాధికారత కోసం సామాజిక సమస్యలపై డాక్టర్ సుభాషిణి గుడిమల్ల పోరాటం చేస్తున్నారు. సామాజిక సమస్యల పోరాటం చేస్తూ 950 న్యాయ అవగాహన క్యాంపులను నిర్వహించారు.డాక్టర్ సుభాషిణి గుడిమల్ల చేస్తున్న కృషి ప్రశంసనీయంగా ప్రతి ఒక్కరూ అభినందిస్తున్నారు.తెలంగాణ బార్ కౌన్సిల్ ఎన్నికల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించాలని కోరుతూ ఆమె సుప్రీంకోర్టును ఆశ్రయించారు. డాక్టర్ సుభాషిణి గుడిమల్ల చట్టంలో డాక్టరేట్ పొందిన అనుభవజ్ఞురాలైన న్యాయవాది.ఆమెకు న్యాయవాద వృత్తిలో సుమారు 28 ఏళ్ల అనుభవం ఉంది.నవంబర్ 25,2025 తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ ఎన్నికల షెడ్యూల్ వెలువడింది.డిసెంబర్ 08,2025 నాడు స్టేట్ బార్ కౌన్సిళ్లలో మహిళలకు 30 శాతం సీట్లు కేటాయించాలని సుప్రీంకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది.అయితే ఎన్నికల ప్రక్రియ ఇప్పటికే ప్రారంభమైన రాష్ట్రాలకు ఇది వర్తించదని పేర్కొంది.డిసెంబర్ 11,2025 నాడు తెలంగాణలో గెజిట్ నోటిఫికేషన్ ఇంకా వెలువడలేదని,కాబట్టి ఇక్కడ కూడా మహిళా రిజర్వేషన్లు అమలు చేయాలని కోరుతూ డాక్టర్ సుభాషిణి సుప్రీంకోర్టులో మధ్యంతర దరఖాస్తు దాఖలు చేశారన్నారు.డిసెంబర్ 12,2025 తన వాదనకు మద్దతుగా ఆంధ్రప్రదేశ్,పంజాబ్ హర్యానా బార్ కౌన్సిళ్ల ఎన్నికల సమాచారాన్ని అదనపు పత్రాలుగా సమర్పించారు. డిసెంబర్ 18,2025 నాడు సుప్రీంకోర్టు ఈ అంశంపై విచారణ చేపట్టి తెలంగాణ ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిళ్లు కూడా మహిళా రిజర్వేషన్ల ఉత్తర్వులను పాటించాలని స్పష్టం చేసింది.డిసెంబర్ 20,2025 నాడు సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం తెలంగాణ బార్ కౌన్సిల్ ఎన్నికల్లో మహిళలకు సీట్లు కేటాయిస్తూ అధికారికంగా గెజిట్ నోటిఫికేషన్ విడుదలయింది.మహిళా న్యాయవాదులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికి, చట్టసభలలో వారికి సరైన



గుర్తింపు లభించేలా చేయడమే తన ధ్యేయమని ఆమె పేర్కొన్నారు.బార్ కౌన్సిల్ వంటి చట్టబద్ధమైన సంస్థలలో మహిళలకు ప్రాతినిధ్యం ఉండటం వల్ల వారి సంక్షేమం కోసం మెరుగైన నిరయాలు తీసుకోవచ్చని ఆమె బలంగా విశ్వసిస్తున్నారు.

## అందరు చూపు కొండగట్టు వైపు..




**కామారెడ్డి,డిసెంబర్27(సూర్యరేఖ)** కొండగట్టు అభివృద్ధికి ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ప్రత్యేక చొరవ చూపారు.ఆయన విజ్ఞప్తి మేరకు టీటీడీ బోర్డు నిధులను కేటాయించడంలో కీలకపాత్ర పోషించింది. పవన్ కళ్యాణ్ ఇష్టదైవమైన కొండగట్టు అంజన్నపై ఉన్న భక్తితో ఈ ప్రాజెక్టును త్వరగా పట్టా లెక్కించాలని ఆయన భావిస్తున్నారు.జనవరి మూడో తేదీన జరిగే ఈ కార్యక్రమానికి ఉమ్మడి నిజామాబాద్ జిల్లా నుండి వేలాదిమంది జనసైనికులు హాజరవుతున్నట్లు నిజామాబాద్ జిల్లా జనసేన పార్టీ ఇంచార్జ్ గుండా సంతోష్ నేత తెలిపారు.ఇందులో భాగంగా జనవరి మూడో తేదీన పవన్ కళ్యాణ్ కొండగట్టుకు రానున్నారు.ముందుగా స్వామివారిని దర్శించుకొని టీటీడీ నిధులతోనిర్మించబోయే ధర్మశాల దీక్ష మండపానికి భూమి పూజ చేస్తారు. అనంతరం ప్రజలతో మాట్లాడుతారు.కొండగట్టుకు క్షేత్రాన్నియాదాద్రి తరహాలో అభివ ృద్ధి చేయాలని తెలంగాణ ప్రభుత్వం కూడా ఇప్పటికే ప్రాణాలేఖలు సిద్ధం చేసింది.ఇప్పుడు టిటిడి నుంచి అందుతున్న 35 కోట్ల నిధులు ఆలయ అభివ ృద్ధికి మరింత బలాన్ని చేకూర్చాలు ఉన్నాయి.ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పర్యటనతో ఈ పనులు వేగవంతం కానున్నాయి. రాబోయే రోజుల్లో కొండగట్టు దక్షిణ భారతదేశంలోని ఒక ప్రముఖ ఆధ్యాత్మిక పర్యటక కేంద్రంగా విరజిల్లడం ఖాయంగా కనిపిస్తోంది అందుకే అందరి చూపు కొండగట్టు వైపు ఉన్నది.పవన్ కళ్యాణ్ కొండగట్టుకు రానున్న సందరరేగా జనసేన నాయకులు ఏర్పాట్లు చేస్తున్నారు.

## శ్రీరంగ నాథ స్వామిని దర్శించుకున్న సిటీ సివిల్ కోర్టు చీఫ్ జస్టిస్ కుషా..



**నాంపల్లి,హైదరాబాద్,డిసెంబర్27(సూర్యరేఖ)** జియాగూడ ప్రాంతంలోని శ్రీరంగనాథస్వామి ఆలయంలో అంగరంగ వైభవంగా జరుగుతున్న ధనుర్మాస ఉత్సవాలను పురస్కరించుకొని సిటీ సివిల్ కోర్టు చీఫ్ జస్టిస్ కుషా స్వామివారి దర్శనం చేసుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా రంగనాథ్ స్వామి దేవాలయ చైర్మన్ ఎస్.టీచారి,ఆలయ పూజారి ఎస్.బద్రీ మహరాజ్,లు ఆలయ మర్యాదలతో సత్కరినిచి,ప్రత్యేక పూజలు నిర్వహించి,స్వామివారి తీర్థప్రసాదములు స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులైనారు.

## ట్రాస్మా ఆసిఫ్నగర్ మండల అధ్యక్షునిగా రవికుమార్ కపూరి..




**నాంపల్లి,హైదరాబాద్,డిసెంబర్27(సూర్యరేఖ)** కార్వాన్ తాళ్లగడ్డ ప్రాంతంలో గల రిలయన్స్ పాఠశాలలో తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్ మేనేజ్మెంట్ అసోసియేషన్ ఆసిఫ్నగర్ మండల సమావేశం ట్రాస్మా ఆసిఫ్నగర్ మండల గౌరవ అధ్యక్షుడు బి.గాలయ్య పర్యవేక్షణలో శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ సమావేశంలో తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్ మేనేజ్మెంట్ అసోసియేషన్ ఆసిఫ్నగర్ మండల 2026,28కి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది.కొత్తగా ఎన్నికైన కార్యవర్గంలో ట్రాస్మా ఆసిఫ్నగర్ మండల గౌరవ అధ్యక్షుడుగా బి.గాలయ్య,అధ్యక్షుడుగా రవికుమార్ కపూరి,కార్యదర్శిగా జితేందర్ సింగ్,కోశాధికారిగా కొత్తపల్లి రామ్ కుమార్ లు ఏకగ్రీవంగా ఎన్నికైనారు.తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్ మేనేజ్మెంట్ అసోసియేషన్ ఆసిఫ్నగర్ మండల నూతన కార్యవర్గాన్ని ట్రాస్మా సంఘం సభ్యులు శాలువాలతో సత్కరించి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా నూతనగా ఎన్నికైనంగా ఎన్నికైన ఆసిఫ్నగర్ మండల ట్రాస్మా అధ్యక్షుడు రవికుమార్ కపూరి మాట్లాడుతూ. ప్రభుత్వ ఉపాధ్యాయులతో పాటు ప్రతిభ గల బడ్జెట్ స్కూల్ ఉపాధ్యాయులకు రాష్ట్ర,జిల్లా,మండల స్థాయిలో సర్వీస్ రూల్స్ ప్రకారం సన్మానించి అవార్డులు ఇచ్చి ప్రోత్సహించాలన్నారు.ఈ సమావేశంలో తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్ మేనేజ్మెంట్ అసోసియేషన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఉమామహేశ్వర్ రావు,ప్రధాన కార్యదర్శి సయ్యద్ అహమ్మద్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యాశ్రీ పాఠశాల విద్యార్థుల ఉన్నత భవిష్యత్తుకై పోటీ పడతాను





**నాంపల్లి,హైదరాబాద్,డిసెంబర్27(సూర్యరేఖ)** జియాగూడ డివిజన్ పరిధిలోని విద్యాశ్రీ ఉన్నత పాఠశాలలో విద్యాశ్రీ ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ సునీతా శ్యామ్ వేరా ఆధ్వర్యంలో 27,28వ తేదిల్లో రెండు రోజులపాటు నిర్వహించు విద్యాశ్రీ ఎక్స్పో 2025 ఏగ్జిబిషన్ ప్రారంభోత్సవంలో ముఖ్యఅతిధిగా పాఠశాల కరస్పాండెంట్ శ్యామ్ వేరా పాల్గొనే శాస్త్రోక్తంగా సరస్వతీ దేవి పుజనిర్వహించి ప్రారంభించారు.విద్యాశ్రీ ఎక్స్పో 2025లో పలువురు ప్రముఖులు పాల్గొని వివిధ విభాగాలను ప్రారంభించారు.భారతీయ జనతా పార్టీ జీయగూడ డివిజన్ కార్పొరేటర్ బోహిని దర్శన్,కాంగ్రెస్ పార్టీ యూత్ కాంగ్రెస్ హైదరాబాద్ కార్యదర్శి సాయి కిరణ్,బీజేపీ సుదర్శన్,శంకర్ జీ,తదితరులు పాల్గొని పలు విభాగాలను రిబ్బన్ కత్తరించి ప్రారంభించారు.1వ తరగతి నుంచి 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు వారి వారి పాఠ్యములైన గణితం సైన్సు సాంఘిక శాస్త్రం టెక్నాలజీ పాఠ్యాంశాలకు సంబంధించిన వాటిని పాఠశాల ప్రిన్సిపాల్ సునీతా శ్యామ్ వేరా ఆధ్వర్యంలో నిర్వహించు ఏగ్జిబిషన్ లో ప్రదర్శనచడం జరిగింది.ప్రదర్శనను పలువురు ప్రశంశించారు. ఈ సందర్భముగా విద్యాశ్రీ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పత్రిక ప్రతినిధుల సమావేశంలో పాఠశాల కరస్పాండెంట్ శ్యామ్ వేరా మాట్లాడుతూ...తమ పాఠశాల1987లో ప్రారంభించడం జరిగిందని, 36 సం.ల పాఠశాల నిర్వహణ సుదీర్ఘ ప్రయాణంలో ఏనాడూ వెనుకడుగు వేయకుండా ఎన్నో ఒడి దుడుకులు కష్టలను అధిగమిస్తూ ఎందరో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం జరుగుతోందని తెలిపారు.నాటి విద్యార్థులు ఉన్నత చదువులు చదివి,దేశ విదేశాలలో ఉన్నత హెూదాలలో ఉన్నారని,అది పాఠశాలకు,నాకు ఎంతో గర్వాంగాను ఉందని అన్నారు.నాకు ఎవరు పోటీ రారని,తాను ఎవరికీ పోటీ కానని విద్యార్థుల ఉన్నత భవిష్యత్తు కై మాత్రమే పోటీ పడతానని అన్నారు.

# ప్రసార సాధనాలలో పనిచేసే జర్నలిస్టులకు ఈ వసతులన్నీ కల్పించండి

**జర్నలిస్టు సంఘాల(జేఏసీ)ఐక్య కార్యాచరణ కమిటీ తీర్మానం..**



హైదరాబాద్,డిసెంబర్ 27(సూర్యరేఖ)కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించిన ప్రసార సాధనాలలో పనిచేసే వారందరికీ అక్రెడిటేషన్ కార్డు, తెల్లరేషన్ కార్డు,ఉచిత విద్య వైద్యంతో పాటు జర్నలిస్టుల కుటుంబ సభ్యులకు ఇన్సూరెన్స్,60 ఏళ్ళుపై బడిన వారందరికీ పెన్షన్ పథకం ఉచిత బస్ ప్రయాణం ఏర్పాటు చేయాలని సుమారు 40వేల మంది జర్నలిస్టులతో 'మహాజాతర' నిర్వహించాలని, ఆ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని ఆహ్వానించి జర్నలిస్టులు ఇద్దరి వ్యక్తుల చేతుల్లో కీలుబొమ్మలం కాదంటూ..సభ ఘనంగా నిర్వహిచాలని తెలంగాణ రాష్ట్ర జర్నలిస్టుల సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ తీర్మానం చేసింది. హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో శనివారం జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో రాష్ట్ర వ్యాప్తంగా 48సంఘాలు పాల్గొన్నాయి.ఈ సమావేశంలో ప్రారంభోపన్యాసం చేసిన పాశం యాదగిరి మాట్లాడుతూ...సోషల్ మీడియాను బ్యాన్ చేయాలనే అంతర్గత ఉద్దేశంతో ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుందని అందులో భాగంగా అక్రెడిటేషన్ నాటకానికి తెర లేపిందని,జివో 252ను వెంటనే తప్పులన్నంటినీ సరిచేయాలని ఆయన డిమాండ్ చేశారు. అధ్యక్షో పన్యాసం చేసిన మామిడి సోమయ్య మాట్లాడుతూ...గత పాతేకేళ్ళ క్రితం ఉన్న సమస్యలే నేటికీ ఉన్నాయని,సాంకేతికంగా అభివృద్ధి చెందిన ఈ కాలంలో అసలు సమస్యలే లేకుండా ప్రభుత్వం ముందుకు వెళ్ళాలని ఆయన కోరారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆల్ ఇండియా వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు కే.కోటేశ్వర్ రావు మాట్లాడుతూ...ఈ ప్రభుత్వ ఏర్పాటులి కేబుల్ టీవీ, సోషల్ మీడియా,డిజిటల్ మీడియా పాత్ర మరువలేనిదని,గతంలో జర్నలిస్టుల వ్యతిరేకంగా ఉన్న అన్ని జీవోలను అంచెలంచెలుగా ఢిల్లీలో ధర్నాలు చేసి వాటిని రద్దు చేయించామని ఇప్పుడు జరుగుతున్న అక్రెడిటేషన్ రాద్దాంతాలకు వెంటనే ఆపు చేయాలని,సమస్యని సామరస్య పూర్వకంగా పరిష్కారించాలని ఆయన అన్నారు. ప్రత్యేక అతిథిగా పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర జర్నలిస్టుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, ప్రముఖ పరిశోధన పాత్రికేయులు అనంచిన్ని వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. జర్నలిస్టులు అందరూ తమ చేతుల్లో ఉన్నారని చెప్పుకొని పదవులు పొందుతున్నారని, వీళ్ళ అవకాశవాద రాజకీయాల కారణంగా ప్రభుత్వం కళ్ళు కప్పి పబ్బం గడుపుకుంటున్నారని, పాతికేళ్ళుగా ఏంచేయలేక,ఎవరు అధికారంలో ఉంటే వారికి భజన చేస్తూ కాలం వెళ్ళదీస్తున్నారని, జర్నలిస్టుల మహా జాతరతో వాళ్ళ బతుకు బయట పెడతామని చెప్పారు.ఈ కార్యక్రమంలో పులిపలుపుల ఆనందం,కె కరుణాకర్ వెంకటరత్నం, కోలా శ్రీనివాస్,కన్నూరి రాజు పడాల వంశీ, ఖమ్మంపాటి సాయిచందర్ గౌడ్ ఆర్. శ్రీనివాస్ గౌడ్, కందుకూరి యాదగిరి బి.రమేష్ కుమార్ ఎం.శ్రావణ్ కుమార్,బందేల రాజశేఖర్,కొండా శ్రీనివాస్,తన్నీరు శ్రీనివాస్ ఏఐడబ్ల్యూజెఏ ప్రతినిధులు సిహెచ్ వెంకటేశ్వర్లు పురుషోత్తం,రాజు నరసింహ డివిఐన్ ప్రసాద్ టిజేఎస్ఎస్ ప్రతినిధులు ప్రధాన కార్యదర్శి గౌటి రామకృష్ణ,సంయుక్త కార్యదర్శి కీర్తి సంతోష్ రాజ్,బాపట్ల కృష్ణమోహన్, మహిళా కోఆర్డినేషన్ మమతారెడ్డి, భాగ్యనగర్ జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు సత్యంగౌడ్,శ్రీనివాస్ గౌడ్ రాజనర్సింహ సి.హెచ్.శ్రీధర్ ఎం.పురుషోత్తం డా.కే.అంజి రెడ్డి పి. సుధాకర్ గౌడ్ వి.నరేష్ పి.అశోక్ గౌడ్,నీలం బాలరాజ్,కే.రవీందర్ గౌడ్,సత్యం రాంపల్లి వెంకట యోగి రఘురాం మహేష్ కుమార్ సంతోష్ కుమార్, బిఎన్ చారి రాజు రియాజ్ ఎండి కరీం,సవల్కేర్ శ్రీధర్ మెడిశెట్టి వెంకటేశ్వర్ ఎస్.శ్రీనివాస్ రావు, ప్రమోద్ కుమార్ జె.బాలకృష్ణ నరేష్ బుచ్చిరెడ్డి ఎస్. శివప్రసాద్ గౌడ్ లక్కుద్దీన్,శోభన్ బాబు, వేణుగోపాల్, ఆర్విఎల్ఎన్ ప్రసాద్,దారం జగన్నాథం రెడ్డి, అశోక్ గౌడ్ శ్రీనివాస్ గౌడ్,నంబి పర్వతాలు,సిహెచ్ శ్రీనివాస్ రావికంటి శ్రీనివాస్,కె.బాపురావు, వివిధ జిల్లాల ప్రతినిధులు తదితర పాత్రికేయులు పాల్గొన్నారు. జర్నలిస్టు సంఘాల జేఏసీ ఏర్పాటుకన్వీనర్లుగా మామిడి సోమయ్య కే.కోటేశ్వర్ రావు, అనంచిన్ని వెంకటేశ్వరరావు పులిపలుపుల ఆనందం రావికంటి శ్రీనివాస్ మమతారెడ్డి,బైసా సంగీత కో-కన్వీనర్లుగా శ్రీనివాస్,చింతల శ్రీనివాస్, కందుకూరి యాదగిరి సత్యంగౌడ్ లాయఖుద్దీన్, పురుషోత్తం చింతకాయల వెంకటేశ్వర్లు, రాజనర్సింహ,డివిల్ ప్రసాద్ లతో పాటు పలువురు కో-ఆర్డినేటర్లతో జాయింట్ యాక్షన్ కమిటీ ఈ ఏర్పడింది.

# బీజేపీ నేత శివరత్నంకు కార్వాన్ డివిజన్ అధ్యక్షులు రాజా బృందం జన్మదిన శుభాకాంక్షలు



**నాంపల్లి,హైదరాబాద్,డిసెంబర్ 27 (సూర్యరేఖ)** భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు కాషాయ బంధువు,కమల దళపతి,ప్రజాసేవే పరమావధిగా భావించే జన నేత శివరత్నంను వారి జన్మదినంను పురస్కరించుకొని భారతీయ జనతా పార్టీ కార్వాన్ డివిజన్ అధ్యక్షులు ఉద్దడి జగదీష్ కుమార్ బ ృందం మర్యాద పూర్వకంగా కలసి శాలువాతో సత్కరించి హ ృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ...భవిష్యత్తులో మీరు మరెన్నో విజయాలను సాధించాలని,భగవంతుడు మీకు ఆయురారోగ్యాలు,ఆయుష్షు ప్రసాదించాలని మనఃపూర్వకంగా ఆకాంక్షిస్తున్నామన్నారు. రాబోయే తరాలకు కాబోయే ఆశాజ్యోతి,పేద బడుగు బలహీన వర్గాల నాయకుడు అని కొనియాడారు.శుభాకాంక్షలు తెలిపిన వారిలో కట్ట నర్సింగ్ రావ్,సిరాందాస్ గోపాల్,కరకోటి కృష,మహేష్,కృష,లు పాల్గొన్నారు.

## ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలి..

**ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య..**



**మెదక్,డిసెంబర్27(సూర్యరేఖ)** తెలంగాణ రాష్ట్రంలోని ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. శనివారం మెదక్ జిల్లా పాపన్నపేట మండలంలోని ఏడు పాయల దుర్గాభవాని మాతను కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. చైర్మన్ కు ఆలయ అధికారులు,పురోహితులు పూరకుంభంతో స్వాగతం పలికారు.అనంతరం గరగుడిలో వనదుర్గా మాతకు ప్రత్యేక పూజలు చేసి శాలువా పూలమాలతో సత్కరించి తీర్థప్రసాదాలు అందించారు.ఈ సందఠరేగా ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ. రాష్ట్రంలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని,నూతన సంవత్సరంలో మరింత ఆనందంగా ఉత్సాహంగా ఉంటూ ప్రజల కోరికలు నెరవేరాలని దుర్గామాతకు మొక్కులు చెల్లించుకున్నారని తెలిపారు. ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ వెంట నర్సాపూర్ ఆర్డిఓ మైపాల్ రెడ్డి,స్థానిక తహసిల్దార్,ఆలయ ఈవో, అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్‌లో జరిగిన 12వ రాష్ట్ర స్థాయి మాస్టర్ అథ్లెటిక్స్ పోటీల్లో మెదక్ జిల్లా పోలీస్ కానిస్టేబుల్‌కు సిల్వర్ మెడల్..



**మెదక్,డిసెంబర్ 27(సూర్యరేఖ)** కరీంనగర్‌లో జరిగిన12వ రాష్ట్ర స్థాయి మాస్టర్ అథ్లెటిక్స్ పోటీల్లో భాగంగా నిర్వహించిన 800 మీటర్ల రన్నింగ్ పోటీల్లో మెదక్ జిల్లా పోలీస్ విభాగానికి చెందిన కానిస్టేబుల్ ప్రభాకర్ గౌడ్ అదుతే ప్రతిభ కనబరిచి రెండవ స్థానం సాధించి సిల్వర్ మెడల్ గెలుచుకున్నారు.ఈ సందఠరేగా మెదక్ జిల్లా ఎస్పీ డి.వి.శ్రీనివాసరావు, ప్రభాకర్ గౌడ్ ని అభినందిస్తూ,క్రీడలతో పాటు విధుల్లోనూ మరింత ప్రతిభ చూపి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

## నేడు ధర్నా విజయవంతం చేద్దాం..

**మాలోత్ నౌసి లాల్ నాయక్.**



**కామారెడ్డి,డిసెంబర్27(సూర్యరేఖ)**మహాత్మాగాంధీ లోగోను ఎత్తివేస్తూ కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న వైఖరిని నిరసిస్తూ కామారెడ్డి నియోజకవర్గం మాచారెడ్డి మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మాజీమంత్రి షబ్బీర్ అలీ సూచన మేరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మహాధర్నా నిర్వహిస్తున్నట్లు మాచారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నౌసి లాల్ నాయక్ తెలిపారు.కావున ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ అభిమానులు సీనియర్ నాయకులు కాంగ్రెస్ పార్టీ సర్పంచులు,మాజీ ఎంపీటీసీలు యువజన నాయకులు,యూత్ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘ నాయకులు,గ్రామ అధ్యక్షులు ఈ ధర్నా కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని మాచారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నవ్ సిలాల్ నాయక్ తెలిపారు

# నూతన సంవత్సర వేడుకలు సురక్షితంగా జరుపుకోవాలి

**నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు..**
**మెదక్ జిల్లా వ్యాప్తంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు...**
**సీసీ కెమెరాలతో చట్ట వ్యతిరేక చర్యలపై ప్రత్యేక నిఘా..**
**మెదక్ జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు**



**మెదక్,డిసెంబర్ 27(సూర్యరేఖ)** నూతన సంవత్సర వేడుకలు జరుపుకునే ప్రజలు అవసరమైన జాగ్రత్తలు పాటిస్తూ ప్రమాదాలకు దూరంగా ఉండాలని,పిల్లలు?పెద్దలు అందరూ కుటుంబ సభ్యులతో కలిసి తమ ఇండ్లలోనే వేడుకలు జరుపుకోవాలని మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు సూచించారు.పోలీసుశాఖ సూచనలు, నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని ఆయన తెలిపారు.డిసెంబర్ 31రాత్రి 8గంటల నుంచి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా పోలీస్ యంత్రాంగం నిరంతర పెట్రోలింగ్ నిర్వహిస్తుందని,పట్టణ మరియు గ్రామీణ ప్రాంతాల్లో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపడతామని ఎస్పీ తెలిపారు.ప్రధాన కూడళ్లలో ప్రత్యేకంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసామని,ఎవరైనా చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే సీసీ కెమెరాల ద్వారా గుర్తించి సంబంధితులపై నాన్?బెయిలబుల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.ప్రజలకు ఇబ్బందులు కలిగించే విధంగా బహిరంగ ప్రదేశాల్లో నూతన సంవత్సర వేడుకలు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని,డిసెంబర్ 31రాత్రి ఆర్గనైజ్డ్‌గా వేడుకలు నిర్వహించేందుకు పోలీసు అనుమతి లేదని,టపాసులు మరియు డీజేలు పూర్తిగా నిషేధమని స్పష్టం చేశారు.మద్యం మత్తులో వాహనాలు నడపడం నేరమని,ర్యాష్ డ్రైవింగ్,బైక్ రేసింగ్ ట్రిబుల్ రైడింగ్ సైలెన్సర్లు తొలగించి వాహనాలు నడపడం,శబ్ద కాలుష్యం చేస్తూ ఇతరులకు ఇబ్బంది కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని మైనర్లకు మద్యం విక్రయించడం నేరమని హెచ్చరించారు. రహదారులు బ్లాక్ చేయడం మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించడం ఇతరులకు ఇబ్బందులు కలిగించడం, ఇళ్లు ప్రైవేట్ ఆస్తులు,వీధి దీపాలపై రాళ్లు వేయడం, అద్దాలు పగలగొట్టడం,నిషేధిత డ్రగ్స్,గంజా వంటి మత్తు పదార్థాల విక్రయం లేదా వినియోగం జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మద్యం దుకాణాలు నిర్ణీత సమయాల్లోనే మూసివేయాలని బహిరంగ ప్రదేశాలు,ప్రభుత్వ స్థలాల్లో మద్యం సేవిస్తే కేసులు నమోదు చేస్తామని తెలిపారు.నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఏ కార్యక్రమం నిర్వహించినా ముందస్తుగా పోలీసు అధికారుల అనుమతి తప్పనిసరి అని స్పష్టం చేశారు. న్యూఇయర్ ఆఫర్ల పేరిట సైబర్ నేరగాళ్ల మోసాలకు పాల్పడే అవకాశం ఉన్నందున ఆన్లైన్‌లో అపరిచితులకు వ్యక్తిగత సమాచారం, బ్యాంక్ ఖాతా వివరాలు, పిన్ నంబర్లు ఇవ్వవద్దని ప్రజలను కోరారు. నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ హెచ్చరిస్తూ అత్యవసర పరిస్థితుల్లో స్థానిక పోలీసు అధికారులను లేదా డయల్ 100కు ఫోన్ చేసి పోలీసు సేవలను వినియోగించుకోవాలని సూచించారు.

## బెల్లంపల్లి 1టౌన్ పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన ఏసీపీ రవికుమార్



**బెల్లంపల్లి,డిసెంబర్27(సూర్యరేఖ)** బెల్లంపల్లి 1వ పట్టణ పోలీస్ స్టేషన్‌ను ఏసీపీ రవికుమార్ శనివారం తనిఖీ చేశారు.పోలీసు వార్షిక తనిఖీల్లో భాగంగా స్టేషన్ పనితీరు,సిబ్బంది విధుల నిర్వహణపై సమగ్రంగా పరిశీలించారు.సీఐ కె.శ్రీనివాసరావుతో మాట్లాడిన ఏసీపీ,సిబ్బంది వివరాలు,అవసరమైన సదుపాయాలపై ఆరా తీశారు.స్టేషన్ రిసెప్షన్‌ను పరిశీలించి,రికార్డుల నిర్వహణపై సూచనలు చేశారు.ఫిర్యాదుదారులను ఆత్మీయంగా పలకరించి సమస్యల పరిష్కారానికి భరోసా కల్పించాలని తెలిపారు.ఈ ఏడాది నమోదైన కేసులు,చార్జిషీట్లు,పెండింగ్ కేసులు,వాటి కారణాలను అడిగి తెలుసుకున్నారు.కొత్త సంవత్సరం దృష్ట్యా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వన్ టౌన్ ఎస్హెచ్ఓ శ్రీనివాసరావు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కార్వాన్ ఎంఎల్ఏ కౌసర్ మొహియుద్దీన్ కు వైకుంఠ ఏకాదశి ఆహ్వానం..



**నాంపల్లి,హైదరాబాద్,డిసెంబర్27(సూర్యరేఖ)**దారుసలాం ప్రాంతంలో గల ఏఐఎంఐఎం పార్టీ ప్రధాన కార్యాలయంలో కార్వాన్ నియోజకవర్గం ఎంఎల్ఏ కౌసర్ మొహియుద్దీన్ ను రంగనాథ్ స్వామి దేవాలయ ఆలయ పూజారి ఎస్.బద్రీ మహరాజ్,ఆలయ సేవకులు డి.సందీప్ లాల్ యాదవ్,లు మర్యాదపూర్వకంగా కలసి జియాగూడలోని శ్రీరంగనాథ స్వామి ఆలయంలో అంగరంగ వైభవంగా జరుగు ధనుర్మాస ఉత్సవాలకు రావాలని,వైకుంఠద్వారం నుండి స్వామివారి దర్శనం చేసుకోవాలని కోరుతూ వైకుంఠ ఏకాదశి ఉత్సవ ఆహ్వానం అందజేశారు.

## సొంత డబ్బులతో వార్డు అభివృద్ధి పనులు..

**కాసర్ల గోదావరి-స్వామి**



**కామారెడ్డి,డిసెంబర్27(సూర్యరేఖ)** తన స్వంత డబ్బులతో "12వ వార్డు స్వఛతే – నా బాధ్యత"అనే కార్యక్రమాన్ని మాజీ కౌన్సిలర్ కాసర్ల స్వామి ప్రారంభించారు.గత 3 రోజులుగా12వ వార్డులో రోడ్ల ప్రక్కన గల పిచ్చి మొక్కలు,చెట్లు, మురికి కాలువలను లేబర్ ను పెట్టి శుభ్రం చేయిస్తున్నారు.శనివారం గాయత్రీనగర్ మెయిన్ రోడ్డులో గల దత్తురావు పంతులు ఇంటి వద్ద రోడ్లు ప్రక్కన చెట్లు,మురికి కాలువలు శుభ్రం చేయించమని ఫోన్ చేయగానే వెంటనే స్పందించి పని పూర్తి చేయించడం జరిగినది.అలాగే ఈ కార్యక్రమం 12వ వార్డులోని అన్ని కాలనీలలో పూర్తి అయ్యేవరకు కొనసాగుతుందని కాసర్ల స్వామి గోదావరి తెలిపారు. ఇంత పెద్ద కార్యక్రమం చేపట్టిన కాసర్ల స్వామి గోదావరికి కాలనీవాసులు అభినందనలు తెలిపారు పదవి ఉంటేనే పని చేసే నాయకులను చూశాము. కానీ పదవిలో లేకున్నా12వ వార్డులోని కుటుంబాలు తన కుటుంబాలుగా భావించి వారి యోగా క్షేమాలు, ఆరోగ్యం గురించి ఇంతగా తపన పడుతున్న కాసర్ల స్వామిగారు భవిష్యత్తులో మంచి పదవిలో ఉండాలని మరిన్ని సేవలు అందించాలని మనస్ఫూర్తిగా 12వవార్డు ప్రజలు కోరుకుంటున్నారు

## నవరతన్ ఇండోరియా బాలాంజనేయ స్వామికి పూజలు..



**నాంపల్లి,హైదరాబాద్,డిసెంబర్27(సూర్యరేఖ)** కుమ్మర్వాడి మహాలక్ష్మి నగర్ ప్రాంతంలోగల బాలాంజనేయ ఆలయంలో శ్రీపరశురామ సేవా మండలి వ్యవస్థాపక అధ్యక్షుడు నవరతన్ ఇండోరియా వారి జన్మదినంను పురస్కరించుకొని సతీమణి లలిత ఇండోరియాతో కలసి దంపతులు పూజారి పండిత్ నగేష్ శర్మ చేతుల మీదుగా భక్తి శ్రద్ధలతో ఘనంగా పూజలు నిర్వహించారు.ఈ పూజా కార్యక్రమంలో లోకేష్ ఇండోరియా సేవకులు లక్ష్మణ్,శివ,సోనుసింగ్ తదితరులు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన రాజేంద్రనగర్ క్రిస్టియన్ సభ్యులు



**రాజేంద్రనగర్,డిసెంబర్27(సూర్యరేఖ)** క్రిస్మస్ వేడుకలు విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించినందుకు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ కు రాజేంద్రనగర్ క్రిస్టియన్ కమిటీ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.ఈ మేరకు శనివారం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ...క్రిస్టియన్ సోదరుల అభివృద్ధికి నిరంతరం క ృషి చేయడం జరుగుతుందని వివరించారు.ఈ మేరకు అన్ని విధాలా అండగా ఉంటామని వివరించారు. ఎమ్మెల్యేని కలిసిన వారిలో కోరని దయానంద్ రగడంపల్లి శ్రావణ్, తదితరులు పాల్గొన్నారు.

# జనవరి 3 ఛలో కొండగట్టును జయప్రదం చెయ్యండి

**జనసేన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షుడు ఆవులసాగర్**



**మందమర్రి,డిసెంబర్27(సూర్యరేఖ)** జగిత్యాల జిల్లా మల్యాల మండలంలో గల కొండగట్టులో వెలసిన వైవిధ్య ఆధ్యాత్మిక క్షేత్రం ఆంజనేయస్వామి ఆలయ అభివ ృద్ధి పనులను ప్రారంభించేందుకు జనవరి 3న ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ విచ్చేస్తున్న నేపథ్యంలో, జనసేన ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చలో కొండగట్టు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జనసేన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షులు ఆవులసాగర్ కోరారు.చలో కొండగట్టు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ పట్టణంలోని కోరెగట్టు హనుమాన్ ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందరరేగా ఆవులసాగర్ మాట్లాడుతూ..జగిత్యాల జిల్లా కొండగట్టులోని ఆంజనేయస్వామి దేవస్థానం భక్తులు,హనుమాన్ మాలాధారణ స్వాముల సౌకర్యార్థం ఆలయంలో 96 గదుల సత్రం నిర్మాణానికి టీటీడీ రూ.35.19 కోట్లను కేటాయించడం హర్షణీయమన్నారు.ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణా రాష్ట్రంలో కొండగట్టును ఏ ఒక్కరాజకీయ నాయకులు కూడా పట్టించుకోలేదని విమర్శించారు. కొండగట్టు దైవ క్షేత్రం అభివృద్ధి పవన్ కళ్యాణ్ తోనే సాధ్యమైందని హర్షం వ్యక్తం చేస్తూ పవన్ కళ్యాణ్ చిత్ర పఠానికి పాలాభిషేకం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మేకల పవన్ కళ్యాణ్,పనస వినయ్, అర్చనపెల్లి చరణ్, ఆవుల శ్రవణ్,యాదగిరి ప్రసాద్, అజయ్,శేఖర్, వంశీ,హనుమాన్ భక్తులు పాల్గొన్నారు.

# కల్లూరులో యూరియా కోసం రైతులు రాస్తారో

**యూరియా కోసం ఆందోళనలు వద్దు..యూరియా కోసం రైతులు ఆందోళన చేయవద్దని అగ్రికల్చర్ ఆఫీసర్ రూప**



**ఖమ్మం,డిసెంబర్27 (సూర్యరేఖ)** కల్లూరు మండల పరిధిలోని సొసైటీలో కొర్లగూడెం, చెన్నూరు పోచవరం చిన్న కోరుకొండి,సొసైటీలతో పాటు మరికొన్ని కేంద్రాలలో యూరియా అందుబాటులో ఉందని,రైతులు ఆందోళన పడాల్సిన అవసరం లేదని రైతు పాసుబుక్కు ద్వారా ఆధార్ కార్డు పట్టాదార్ పాస్ బుక్ జిరాక్స్ తీసుకొని ఆయా కేంద్రాల వద్ద పొందాలని వ్యవసాయశాఖ అధికారిని రూప రైతులను కోరారు.కల్లూరు సొసైటీలో 15 మెట్రిక్ టన్నులు,చెన్నూరులో 75,కొర్లగూడెంలో 35, పోచవరంలో 35,చిన్న కోరుకొండిలో 15 మెట్రిక్ టన్నులు,యూరియా అందుబాటులో ఉందని మరికొన్ని దఫాలు వారీగా యూరియా సొసైటీల ద్వారా అందిస్తామని ఆందోళన చెందాల్సిన అవసరం లేదని రైతులకు సూచించారు.పూర్తి సమాచారం కోసం ఆ రైతు వేదికలలో వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించాలని కోరారు. జాతీయ రహదారిపై రైతులు రాస్తారోకో కల్లూరులోని జాతీయ రహదారిపై శనివారం యూరియా కోసం రాస్తారోకో చేశారు.

# గుర్తింపు సంఘం ఏఐటీయూసీ కృషితో పలు సమస్యలకు యాజమాన్యం అంగీకారం



**ఎఐటియూసి బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ**

**మందమర్రి,డిసెంబర్27(సూర్యరేఖ)** గుర్తింపు సంఘం ఏఐటీయూసీ కృషితో పలు సమస్యలకు యాజమాన్యంతో అంగీకారం కుదిరిందని గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ తెలిపారు. స్థానిక యూనియన్ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ...సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ)రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య,ప్రధాన కార్యదర్శి రాజ్ కుమార్,కేంద్ర కమిటీ సారయ్య,విరభద్రయ్య,మడ్డి ఎల్లయ్యలు శుక్రవారం సింగరేణి డైరెక్టర్,తో మాట్లాడి పలు సమస్యల పరిష్కరం చూపారని,ఇది కార్మిక గుర్తింపు సంఘం ఎఐటియుసి సాధించిన విజయమని అన్నారు.పదవి విరమణ పొందిన కార్మికులు కంపెనీ క్వాటర్ ను ఖాళీ చేస్తేనే చెల్లిస్తామని,నిబంధన లేకుండా లాభాల వాటా, దీపావళి బోనస్ యధావిధిగా చెల్లించుటకు ఒప్పందం జరిగిందని తెలిపారు.అలాగే గ్రామపంచాయతీ ఎన్నికల్లో విధులు నిర్వర్తించిన ఉద్యోగులకు ఆన్ డ్యూటీ గా పరిగణించడం, జనవరి,ఫిబ్రవరి,మార్చ్ 2026లకు ప్రొడక్షన్ లింక్ డు ఇన్సెంటివ్ స్కీము అమలు,అండర్ గ్రౌండ్ అసోట్ అయిన మైనింగ్ ఈ ఎం ఉద్యోగులకు సూటబుల్ ఎంప్లాయిమెంట్ రెగ్యులర్ గా ఇచ్చేందుకు అంగీకారం కుదిరిందన్నారు.ప్రస్తుతం బదిలీ వర్కర్ లను జనరల్ అసిస్టెంట్ ట్రైనీగా మార్పు,సహజ మరణం పొందిన కార్మికులకు 25లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లింపు, మజ్దూర్ అనే పదం లేకుండా డిజిగినేషన్ల మార్పుకు యాజమాన్యం అంగీకరించిందన్నారు.జనవరిలో డైరెక్టర్ పా తో జరగనున్న స్ట్రక్చర్ మీటింగులో మిగతా అంశాలు చర్చించి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తామన్నారు.ఈ సమావేశంలో వైస్ ప్రెసిడెంట్ భీమనాథుని సుదర్శన్, బ్రాంచ్ జాయింట్ సెక్రటరీ కంది శ్రీనివాస్,సోమిశెట్టి రాజేశం,యూనియన్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కల్లూరు ప్రభుత్వ జూనియర్ కాలేజీలో జాతీయ సేవా సమితి ప్రత్యేక శిబిరం ప్రారంభం








**ఖమ్మం,డిసెంబర్27(సూర్యరేఖ)** కల్లూరులోని శ్రీరాంపురంలో శనివారం జాతీయ సేవా సమితి శీతాకాల ప్రత్యేక శిబిరం కళాశాల ప్రిన్సిపల్ షకీల భాను,ఎన్ఎస్ఎస్ ప్రాజెక్ట్ కల్లూరు అధికారి వీరభద్రం,ల ఆధ్వర్యంలో ప్రారంభమైంది.విశిష్ట అతిథి పసుమర్తి చంద్రరావు మున్సిపాలిటీ శివారులో ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని అన్నారు.ముఖ్యఅతిథి జిల్లా ప్రోగ్రామ్ అధికారి నర్సింగ్,శ్రీనివాసరావు,లు మాట్లాడుతూ...వారం రోజులు పాటు రోజుకో కార్యక్రమం చేపట్టి ప్రజలకు అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు వారు తెలిపారు .ప్లాస్టిక్ నిషేధం,రక్తదానం,కంటి వైద్య శిబిరం ఆరోగ్య వైద్య శిబిరం,వ్యక్తిగత పరిశుభ్రత విద్యా వైద్యం సమాజంలో మెలకువలు వ్యక్తిత్వ లక్షణాలు సమస్యలు పరిష్కారం తదితర అంశాలపై వారం రోజులు పాటు అవగాహన కార్యక్రమాలు, శిక్షణ శ్రమదానం కార్యక్రమాలు జరుగుతాయని, దీనిలో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులకు ఎన్ఎస్ఎస్ ధ్రువీకరణ పత్రాలు అందజేస్తారని ఈ సర్టిఫికెట్లు ఉన్నత స్థాయి చదువులకు ఉపయోగపడతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు కిరణ్, శ్రీనివాసరావు ప్రసన్న శ్రీనివాసరావు కళావతి రంజిత్ తో పాటు సిఆర్పిలు,ప్రముఖులు మారేశ్,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## దామరగిద్ద కరాటక సరిహద్దుల్లో ఉన్న యనగుందే మాణికేశ్వరి మాత గుడిలో అక్రమాలు



**దామరగిద్ద,డిసెంబర్27(సూర్యరేఖ) :** యానా గుందిలో శివయ్య స్వామి అక్రమాలు అన్యాయం ప్రశ్నించిన భక్తులపైన శివయ్య స్వామి మద్దతుతో శివయ్య కొడుకు సుమన్ దాడికి పాల్పడ్డాడు.ఈ సందర్భంగా గవినోళ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ..శివయ్యపై ఆయన కొడుకుపై చర్యలు తీసుకోవాలని గుట్టపై జరిగిన అన్యాయలు,అవినీతి అక్రమాలపై విచారణ చేయాలన్నారు. శివయ్య,ఆయన కొడుకు పై కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# జర్నలిస్టుల హక్కుల సాధనకు సాగుతున్న పోరాటాలకు సంపూర మద్దతు

**ధర్నా నిర్వహించిన జర్నలిస్టు సంఘాలకు కృతజ్ఞతలు..**



**ఖమ్మం,డిసెంబర్27(సూర్యరేఖ)** తెలంగాణ ప్రభుత్వం జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డుల విషయంలో ఇటీవల జారీ చేసిన జీవో నెంబర్ 252ద్వారా అర్హులైన వేలాది జర్నలిస్టులకు అన్యాయం జరిగే పరిస్థితి నెలకొందని,ఆ జీవోను తక్షణమే సవరించి ప్రతి అర్హుడైన జర్నలిస్టుకు అక్రిడిటేషన్ కార్డు అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ శనివారం ఖమ్మం జిల్లా కలెక్టరేట్ ఎదుట జర్నలిస్టు సంఘాలు నిర్వహించిన ధర్నా కార్యక్రమం అభినందనీయమని టిడబ్ల్యూజెఎఫ్ (హెచ్ 2843)ఖమ్మం జిల్లా అధ్యక్షులు టి.సంతోష్ చక్రవర్తి పేర్కొన్నారు.ఈ సందర్భంగా ధర్నా అనంతరం జిల్లా పాలనాధికారికి వినతి పత్రం సమర్పించి జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినందుకు సంబంధిత జర్నలిస్టు సంఘాల నాయకులు,సభ్యులకు టిడబ్ల్యూజెఎఫ్ జిల్లా కమిటీ తరపున ఆయన క ృతజ్ఞతలు తెలిపారు.అక్రిడిటేషన్ అంశం జర్నలిస్టుల వృత్తి గౌరవం,జీవన భద్రతకు సంబంధించిన కీలక అంశమని,అందుకే ఈ పోరాటం సమిష్టిగా సాగాల్సిన అవసరం ఉందని అన్నారు. యూనియన్లకు అతీతంగా జర్నలిస్టులందరినీ ఏకం చేయాల్సిన ఈ కీలక పోరాటంలో,తమ సంఘాన్ని ముందుగా ఆహ్వానించక పోయినప్పటికీ జర్నలిస్టుల హక్కుల సాధన కోసం సాగుతున్న ఈ ఉద్యమానికి సంపూర సంఘీభావం ప్రకటిస్తున్నామని టి.సంతోష్ చక్రవర్తి స్పష్టం చేశారు.జర్నలిస్టులకు న్యాయం జరిగే వరకు ఇలాంటి ఉద్యమాలకు టిడబ్ల్యూజెఎఫ్ నైతికంగా సంఘటితంగా మద్దతు కొనసాగిస్తుందని తెలిపారు.జర్నలిస్టుల సమస్యలు వ్యక్తిగత అంశాలుగా కాక సమిష్టి అంశాలుగా భావించి భవిష్యత్తులో జర్నలిస్టు సంఘాలన్నీ కలిసి ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని,అప్పుడే ప్రభుత్వం మీద ఒత్తిడి పెరిగి న్యాయం సాధ్యమవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.

## ఆ ఓటమి బాధిస్తోంది.. టీమిండియాపై ప్రతీకారం తీర్చుకుంటాం..!



ప్రపంచకప్ ఏదైనా ఆస్ట్రేలియా ఆధిపత్యం మామూలే. కానీ, పదమూడో సీజన్ వన్డే వరల్డ్‌కప్‌లో మాత్రం భారత జట్టు చేతిలో మాజీ ఛాంపియన్ సెమీస్‌లోనే ఇంటిదారి పట్టింది. రికార్డు స్థాయిలో తమను కప్ గెలవకుండా చేసిన టీమిండియాపై ఆసీస్ జట్టు సభ్యులు కాస్త గుర్రుగానే ఉన్నారు. తాజాగా కంగారూ పేసర్ కిమ్ గార్త్ మాట్లాడుతూ.. సెమీఫైనల్లో ఓటమిని తాము ఇంకా మర్చిపోలేదని అంది. టీమిండియాపై కచ్చితంగా ప్రతీకారం తీర్చుకుంటామని ఆమె అంటోంది. ఆస్ట్రేలియా బ్రాడ్‌కాస్టింగ్ కార్పోరేషన్ పాడ్‌కాస్ట్‌లో శనివారం కిమ్ గార్త్ మాట్లాడింది. ఈ సందర్భంగా వన్డే ప్రపంచకప్ సెమీఫైనల్లో టీమిండియా చేతిలో ఓటమిని ప్రస్తావించింది. వచ్చే ఏడాది స్వదేశంలో జరుగబోయే ద్వైపాక్షిక సిరీస్‌లో భారత్‌ను ఓడించి దెబ్బకు దెబ్బ తీస్తామని ధీమాగా చెప్పిందీ స్పీడ్‌స్టర్. 'పదమూడో సీజన్ వన్డే వరల్డ్‌కప్ సెమీఫైనల్లో ఓటమి మమ్మల్ని ఇంకా బాధిస్తోంది. భారత్ మెరుగైన జట్టే. ఇండియాలో ఆడిన ప్రతి మ్యాచ్ గొప్పగా అనిపిస్తుంది. అయినా సరే పరాజయాన్ని ఇప్పటికీ మేము జీర్ణించకోలేకపోతున్నాం. ఆ ఓటమికి బదులు తీర్చుకుంటాం. రెండు నెలల్లో టీ20, వన్డే సిరీస్, టెస్టు మ్యాచ్ కోసం టీమిండియా మా దేశానికి వస్తుంది. అప్పుడు ఓడించి ప్రతీకారం తీర్చుకుంటాం' అని గార్త్ పేర్కొంది. సెమీఫైనల్లో గార్త్ 7 ఓవర్లలో 46 పరుగులిచ్చి 2 వికెట్లు తీసంది. 2026లో మూడు ఫార్మాట్ల సిరీస్ కోసం భారత జట్టు ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లనుంది. ఫిబ్రవరి–మార్చిలో ఆతిథ్య జట్టుతో టీమిండియా మూడు టీ20లు, మూడు వన్డేలు, ఒక టెస్టు మ్యాచ్ ఆడనుంది. డీవై పాటిల్ మైదానం వేదికగా జరిగిన సెమీఫైనల్లో ఫొబె లిచ్‌ఫీల్డ్ (119) సెంచరీతో మెరవగా ఆస్ట్రేలియా 338 పరుగులు చేసింది. అనంతరం భారీ ఛేదనలో టీమిండియాకు షాకిస్తూ ఆరంభంలోనే ఓపెనర్లు షఫాలీ వర్మ, స్మృతి మంధానలను ఔట్ చేసింది కిమ్ గార్త్. దాంతో.. భారత్ ఒత్తిడిలో పడినా జెమీమా రోడ్రిగ్స్ (127 నాటౌట్) చిరస్మరణీయ శతకంతో ఆసీస్ ఆశలపై నీళ్లు చల్లింది. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్(89)తో కీలక భాగస్వామ్యం.. ఆపై రీచా ఘోష్(26) మెరుపులతో ఫైనల్ చేరింది భారత్. టైటిల్ పోరులో దక్షిణాఫ్రికాను 52 పరుగుల తేడాతో చిత్తుచేసిన విమెన్ ఇన్ బ్లూ తొలిసారి విశ్వవిజేతగా అవతరించింది.

## మద్యం మత్తులో బార్ మేనేజర్, యువకుడిపై దాడి

**తీవ్రంగా గాయాలు,పోలీసులకు ఫిర్యాదు**



**రాజేంద్రనగర్,డిసెంబర్27 (సూర్యరేఖ)** రాజేంద్రనగర్ లో తాగుబోతులు వీరంగం సృష్టించారు.రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని శివరాంపల్లి బిగ్ డాడీ బార్ లో మేనేజర్ పై దాడికి పాల్పడ్డారు.మద్యం మత్తులో తాగుబోతులు రెచ్చిపోయారు. మేనేజర్ పై బీరు బాటిల్స్ తో దాడికి పాల్పడటంతో దాడిని అడ్డుకోబోయిన యువకుడి తల ను తాగుబోతులు పగలగొట్టారు. బీరు బాటిల్స్ తో దాడి చేయడం తో తీవ్రంగా మేనేజర్ యువకుడు గాయపడ్డాడు.దీంతో పలువురు గుర్తించి ఆసుపత్రిలో ఇద్దరు బాధితులు చికిత్స పొందుతున్నారు.కాగా దాడి దృశ్యాలు సిసి కెమరాలో రికార్డ్ అయ్యాయి.దాడి అనంతరం బైక్ లపై తాగుబోతులు పారిపోయారు.ఈ మేరకు బాధితులు రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.ఈ మేరకుకేసు నమోదుచేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రయోగశాలలో అభివృద్ధి చేసే వజ్రాల వ్యాపారంలోకి టైటన్



ప్రయోగశాలలో అభివృద్ధి చేసే వజ్రాల వ్యాపార విభాగంలోకి టైటన్ కంపెనీ అడుగుపెట్టింది. 'బియోన్' బ్రాండుతో ఈ వ్యాపార కార్యకలాపాలు నిర్వహించను న్నట్లు పేర్కొంది. 'సహజ వజ్రాల తో పోలిస్తే, ధర తక్కువగా ఉండే ఈ తరహ వజ్రాలతో తయారైన ఆభరణాలకు గిరాకీ పెరుగుతోం ది. దీనిని దృష్టిలో ఉంచుకుని, ఈ నెల 29న ముంబయిలో బియోన్ బ్రాండుపై ప్రత్యేక విక్రయ కేంద్రాన్ని ప్రారంభిస్తున్నట్లు' స్టాక్ ఎక్స్ఛేంజీలకు టైటన్ తెలిపింది. ప్రయోగశాలల్లో అభివృద్ధి చేసిన వజ్రాలతో తయారైన పలు డిజైన్ల ఆభరణాలు ఈ విక్రయ కేంద్రంలో లభ్యమవుతాయని పేర్కొంది. మున్ముందు ముంబయి, దిల్లీల్లో మరిన్ని ఈ తరహా విక్రయ కేంద్రాలను ప్రారంభిస్తామని టైటన్ వివరించింది. 2025లో దేశీయ వజ్రాభరణాల విపణి పరిమాణం 6.2 బిలియన్ డాలర్లు (సుమారు రూ.55,674.54 కోట్లు)గా ఉంది. 2028 నాటికి ఇది 12% వార్షిక వృద్ధితో 8.6 బిలియన్ డాలర్ల (సుమారు రూ.77,225.97 కోట్ల)కు చేరొచ్చని అంచనా వేస్తున్నారు. ప్రయోగశాలల్లో అభివృద్ధి చేసిన వజ్రాభరణాల విభాగం వాటా ఇప్పటివరకు తక్కువగానే ఉన్నప్పటికీ.. రాబోయే రెండేళ్లలో 14% వృద్ధితో 600 మిలియన్ డాలర్ల (రూ.5,387 కోట్ల)కు చేరే అవకాశం ఉందని వాజిర్ అడ్వయిజర్స్ చెబుతోంది.

## ప్రభుత్వ రంగ సంస్థల్లో భారీగా కాంట్రాక్టు ఉద్యోగ నియామకాలు



కేంద్ర ప్రభుత్వ రంగ కంపెనీల నియామకాల్లో కాంట్రాక్టు విధానాన్ని మోదీ సర్కార్ భారీగా ప్రోత్సహి స్తోంది. శాశ్వత ఉద్యోగ నియామ కాలకు కోత పెడుతూ.. భద్రత లేని కాంట్రాక్టు వ్యవస్థను పెంచుతోంది. దినసరి వేతన కార్మికులు, కాంట్రాక్ట్ ఉద్యోగుల సంఖ్య పెరగడమే ఇందుకు నిదర్శనం. ఆర్థిక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ డిపార్ట్‌మెంట్ రూపొందించిన రిపోర్ట్ ప్రకారం.. గడిచిన ఐదేళ్లలో ఒక్క ఏడాదిలో మినహా కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ (సిపిఎస్ఇ)ల్లో రెగ్యూలర్ నియామకాలు భారీగా తగ్గాయి. ఇదే సమయంలో క్యాజువల్, కాంట్రాక్టు ఉద్యోగాల్లో పెరుగుదల చోటు చేసుకుంది. ఒక్క కరోనా ఏడాదిలో మాత్రం కాంట్రాక్టు నియమకాలు తక్కువగా నమోదయ్యాయి. 2025 మార్చి 31 నాటికి మొత్తం 475 సిపిఎస్ఇలు ఉండగా అందులో ప్రస్తుతం 291 సంస్థలు కార్యకలాపాలను సాగిస్తున్నాయి. పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ సర్వే ప్రకారం.. 2024–25 అన్ని రంగాల్లోని సిపిఎస్ఇలు కలిసి మొత్తం 15.42 లక్షల మందికి పైగా ఉపాధి కల్పిస్తున్నాయి. 2023–24లో ఈ సంఖ్య 15.18 లక్షలుగా ఉంది. దీంతో పోల్చితే నియామకాల్లో కేవలం 1.61 శాతం పెరుగుదల మాత్రమే చోటు చేసుకుంది. ఈ స్వల్ప పెరుగుదలకు కూడా 54,000 మందికి పైగా దినసరి కూలిలు, కాంట్రాక్ట్ కార్మికులను అధికంగా తీసుకోవడమే కారణం. ఇదే సమయంలో రెగ్యులర్ ఉద్యోగుల సంఖ్య దాదాపు 30,000 తగ్గడం ఆందోళకరం. ఆర్థిక సంవత్సరం 2022–23 మినహా గత ఐదేళ్లుగా ఇదే వరవడి కొనసాగింది. వేతన ఖర్చులను తగ్గించుకునే పనిలో భాగంగా కాంట్రాక్టు ఉద్యోగులకు పెద్దపీట వేస్తోన్నాయి. దీనివల్ల ఉద్యోగుల ప్రావిడెంట్ ఫండ్ (ఇపిఎఫ్), గ్రాట్యుటీ వంటి చట్టబద్ధమైన చెల్లింపుల భారం ప్రభుత్వ సంస్థలకు తగ్గుతుంది.

## 14 ఏళ్ల తర్వాత.. ఆసీస్ గడ్డపై గెలిచిన ఇంగ్లండ్.. నాలుగో టెస్టులో 4 వికెట్ల తేడాతో విక్టరీ

మెల్‌బోర్న్: ఆస్ట్రేలియా గడ్డపై ఆ దేశాన్నే ఓడించింది ఇంగ్లండ్. సుమారు 14 ఏళ్ల విరామం తర్వాత ఆసీస్ పిచ్‌పై టెస్టుల్లో ఇంగ్లండ్ జట్టు విజయం సాధించింది. మెల్‌బోర్న్‌లో జరిగిన నాలుగో టెస్టులో ఇంగ్లండ్ నాలుగు వికెట్ల తేడాతో అసాధారణ విజయాన్ని నమోదు చేసింది. కేవలం రెండు రోజుల్లోనే బాక్సింగ్ డే మ్యాచ్ ముగియడం గమనార్హం. ఆసీస్, ఇంగ్లండ్ మధ్య జరిగిన పెర్త్ టెస్టు కూడా రెండు రోజుల్లో ముగిసిన విషయం తెలిసిందే.

# వ్యవసాయ అనుబంధ యూనివర్సిటీలలో పూర్తి స్థాయి పాలకమండలి కరువు

యూనివర్సిటీలకు పూర్తిస్థాయి బోర్డు సభ్యులు లేకపోవడంతో వ్యక్తిగత పోకడలు,నియంతృత్వ ధోరణి కొనసాగుతుంది..
బోర్డు సభ్యులు లేకపోవడంతో పారదర్శకత లోపించి యూనివర్సిటీలు నిర్వీర్యం అయ్యే అవకాశం ఉంది..
వీసీల అవకతవక నిర్ణయాల వల్ల యూనివర్సిటీల ఆర్థిక పరిస్థితి,ప్రగతి కుంటుపడింది..
యూనివర్సిటీ అధికారులు దమ్మీలుగా మారిపోవడం వలన వీసీలకు ఇష్టారాజ్యం..
పాలన గాడి తప్పుతుందని పలువురు మండిపాటు..పూర్తి స్థాయి పాలకమండళ్లను ఏర్పాటు చేయాలి..
తెలంగాణ వ్యవసాయ శాస్త్రవేత్తల సంఘం మాజీ అధ్యక్షుడు ఈ.విద్యాసాగర్



వ్యవసాయ విశ్వవిద్యాలయం


ఉద్యాన విశ్వవిద్యాలయం

**రాజేంద్రనగర్,డిసెంబర్27(సూర్యరేఖ)**తెలంగాణ రాష్ట్రంలోని ప్రధాన యూనివర్సిటీలకు పూర్తి స్థాయి పాలకమండళ్లు లేక వర్సిటీలలో పాలన దారి తప్పుతున్నట్లు విమర్శలు వస్తున్నాయి. ప్రధానంగా రాజేంద్రనగర్ సర్కిల్లోని వ్యవసాయ వెటర్నరీ,ఉద్యాన విశ్వవిద్యాలయాలకు పూర్తి స్థాయి పాలమండళ్లు లేకపోవడంతో విశ్వవిద్యాలయాలలో పాలన గాడి తప్పుతోందన్న వాదనలు వినిపిస్తున్నాయి. వర్సిటీలలో పారదర్శకత లోపించి నిర్వీర్యం అయ్యే ప్రమాదాలు కనిపిస్తున్నాయి. పాలకమండలిలో ప్రజా ప్రతినిధులు శాసనసభ


డాక్టర్ బి విద్యా సాగర్,టాసా మాజీ అధ్యక్షులు

పార్లమెంటు సభ్యులు సభ్యులుగా ఉండాలి.కానీ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన నాటి నుంచి పాలకమండలిలో ప్రభుత్వంలో ఉన్న ప్రజా ప్రతినిధులు ప్రాతినిధ్యం లేకుండా పోయింది. దీంతో వర్శిటీలలో వ్యక్తిగత పోకడలు, నియంతృత్వ ధోరణి కొనసాగుతోందన్న విమర్శలు బలంగా వస్తున్నాయి.ఈ మేరకు తెలంగాణ వ్యవసాయ శాస్త్రవేత్తల సంఘం మాజీ అధ్యక్షుడు ఈ.విద్యాసాగర్ మాట్లాడుతూ...రాష్ట్ర వ్యవసాయ అనుబంధ యూనివర్సిటీలకు పూర్తిస్థాయి బోర్డు సభ్యులు లేకపోవడంతో వ్యక్తిగత పోకడలు నియంతృత్వ ధోరణి కొనసాగుతుందని,తక్షణమే బోర్డు సభ్యులను నియమించాలని కోరారు. యూనివర్సిటీలకు బోర్డు సభ్యులు లేకపోవడంతో పారదర్శకత లోపించి యూనివర్సిటీలు నిర్వీర్యం అయ్యే అవకాశం ఉందని పత్రిక ప్రకటనలో విచారం వ్యక్తం చేశారు.గత పది సంవత్సరాలుగా



పశు వైద్య విశ్వవిద్యాలయం

పూర్తిస్థాయి బోర్డు సభ్యులు లేకపోవడం వలన వ్యక్తిగత పోకడలు నియంతృత్వ ధోరణులు పెరిగి,పారదర్శకత లోపించి యూనివర్సిటీలు నిర్వీర్యంగా మారాయన్నారు. ప్రమోషన్లలో బదిలీలలో అవకతవకలు జరగడం వల్ల సిబ్బందికి తీవ్ర అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. వీసీల అవకతవక నిర్ణయాల వల్ల యూనివర్సిటీల ఆర్థిక పరిస్థితి,యూనివర్సిటీల ప్రగతి కుంటుపడినట్లయిందన్నారు.ప్రభుత్వ ఆదేశాలను మార్గదర్శకాలను లెక్కచేయకపోవడం కోర్టు తీర్పులను ఖాతరు చేయకపోవడం,తమకు అనుకూలమైన వ్యక్తులకు అనుకూలంగా నిర్ణయాలు తీసుకొని తమ అనుచరులకు లాభం కలుగజేసినట్లు ఆరోపణలు వెల్లువెత్తాయన్నారు. యూనివర్సిటీలలో కుల వివక్షను ప్రవేశపెట్టి సిబ్బందిలో,ఇన్ఫార్మర్ల వ్యవస్థను ఏర్పాటు చేసు కొని బోధన సంఘాల సిబ్బందిని బెదిరించడం ఇదెక్కడి దుస్థితి అని ప్రశ్నించారు. యూనివర్సిటీ అధికారులు దమ్మీలుగా మారిపోవడం వలన వీసీలకు ఇష్టారాజ్యం అయిందని విమర్శించారు. యూనివర్సిటీలో పాలన గతి తప్పిందన్నారు.పెడ ధోరణిలను చక్క పెట్టాలంటే పూర్తిస్థాయి ప్రజా ప్రతినిధులతో కూడిన బోర్డును ఏర్పాటు చేయాలన్నారు. లేనిపక్షంలో యూనివర్సిటీలు పూర్తిగా నాశనం అయ్యే అవకాశం ఉందన్నారు. ఈ పరిస్థితిని ప్రభుత్వం గుర్తించుకపోతే ప్రభుత్వానికి కూడా చెడ్డపేరు వస్తుందని తెలిపారు.యూనివర్సిటీలో ప్రస్తుత పరిస్థితులను ప్రభుత్వం అధ్యయనం చేసి,పూర్తిస్థాయి బోర్డు సభ్యులను నియమించి యూనివర్సిటీలలో చట్టబద్ధ పాలన ప్రజాస్వామ్య పాలనకు శ్రీకారం చుట్టాలని కోరారు.ఇప్పటికైన అధికారులు స్పందించి విశ్వవిద్యాలయాలలో పూర్తి స్థాయి పాలకమం డళ్లను ఏర్పాటు చేయాలన్నారు.

# హైదరాబాద్‌లోని ఐకార్ సంస్థలలో జీనోమ్ ఎడిటింగ్ ప్రాజెక్టుల సమీక్ష






**రాజేంద్రనగర్,డిసెంబర్27(సూర్యరేఖ)** హైదరాబాద్‌లోని ఐకార్ భారతీయ బియ్యం పరిశోధనా సంస్థ,ఐకార్-భారతీయ నూనెగింజల పరిశోధనా సంస్థ,ఐకార్-భారతీయ మిల్లెట్ల పరిశోధనా సంస్థలో అమలవుతున్న జీనోమ్ ఎడిటింగ్ ప్రాజెక్టులపై ఐకార్-ఐఐఆర్ఆర్ హైదరాబాద్‌లో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమీక్ష సమావేశానికి ఐకార్ భారతీయ వ్యవసాయ పరిశోధనా సంస్థ డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాసరావు,సంయుక్త సంచాలకులు డాక్టర్ సి.విశ్వనాథన్,లు పాల్గొని ప్రాజెక్టుల పురోగతిని సమీక్షించారు. ఐఐఆర్ఆర్ ఐఐఓఆర్ ఐఐఎంఆర్ కు చెందిన ప్రధాన పరిశోధకులు తమ సంస్థలలో చేపట్టిన జీనోమ్ ఎడిటింగ్ పరిశోధనల పురోగతిపై సమగ్ర ప్రజెంటేషన్లు ఇచ్చారు. పరిశోధన లక్ష్యాలు,జీన్ లక్ష్యాలు ఎడిటింగ్ వ్యూహాలు,ధృవీకరణ స్థితి,భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికలను వివరించారు.నడుస్తున్న జీనోమ్ ఎడిటింగ్ ప్రాజెక్టుల బడ్జెట్ వినియోగస్థితిపై కూడా విస్తృతంగా చర్చించారు. మంజూరైన నిధులను సమయానికి వినియోగించడం,ప్రాజెక్ట్ కాలపరిమితులను పాటించడం,లక్ష్యాలను సాధించడం సమీక్షకులు వివరించారు.పరిశోధన ఫలితాలను మరింత బలోపేతం చేయడానికి సంస్థల మధ్య సహకారాన్ని పెంచడానికి,జీనోమ్ ఎడిటింగ్ పరిశోధనను పంటల అభివృద్ధికి




వేగంగా అనువర్తింపజేయడానికి అవసరమైన సూచనలు సమీక్షకులు అందించారు.సమావేశం అనంతరం శాస్త్రవేత్తలతో పరస్పర చర్చలు నిర్వహించారు. సంబంధిత పరిశోధనా సదుపాయాలను పరిశీలించారు.

## రెండేళ్లకే కాంగ్రెస్ ప్రభుత్వంపై తిరుగుబాటు మొదలైంది : కేటీఆర్

**మహబూబాబాద్** : రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్లే అయినా అప్పుడే తిరుగుబాటు మొదలైందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. ఇవాళ మహబూబాబాద్‌లో జరిగిన బీఆర్ఎస్ సర్పంచుల సన్మాన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్నికల్లో గెలిచిన వారికి, స్వల్ప తేడాతో ఓడిన వారికి, పార్టీ కార్యకర్తలకు అభినందనలు తెలియజేశారు.కార్యక్రమంలో మాట్లాడుతూ కేటీఆర్ ఏమన్నారో ఆయన మాటల్లోనే.. 'బీఆర్ఎస్ పార్టీ తరఫున గెలిచిన గౌరవ సర్పంచ్‌లు, వార్డు మెంబర్‌లకు శుభాకాంక్షలు. గెలిచిన వారికేగాక అధికార పార్టీ డబ్బును, ఆగడాలను ఎదిరించి తక్కువ ఓట్ల తేడాతో ఓడిన బీఆర్ఎస్ తరపు సర్పంచ్ అభ్యర్థులకు కూడా అభినందనలు తెలియజేస్తున్నా. బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపుకోసం అలుపెరగకుండా కృషిచేసిన కార్యకర్తలకు కూడా నా అభినందనలు. సాధారణంగా సర్పంచ్ ఎన్నికలకు, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు అధికార పార్టీకి అనుకూలంగానే ఫలితాలు వస్తాయి. అధికార పార్టీకి ఓటస్తే తమ ప్రాంతంలో అభివృద్ధి జరుగుతుందని ఓటర్లు ఆలోచిస్తారు. కానీ ఇయ్యాల తెలంగాణ రాష్ట్రంలో పరిస్థితి అందుకు భిన్నంగా ఉన్నది. కాంగ్రెస్ పార్టీకి ధీటుగా బీఆర్ఎస్ తరపు అభ్యర్థులు కూడా విజయాలు సాధించారు' అన్నారు.'సర్పంచ్ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధికారాన్ని అడ్డంపెట్టుకుని తిమ్మినిబమ్మిని చేసే ప్రయత్నం చేసింది. స్వల్ప తేడాతో బీఆర్ఎస్ గెలిచిన చోట్ల రీ కౌంటింగ్ పేరు చెప్పి ఫలితాలను తారుమారు చేసింద్రు. కొన్ని ప్రాంతాల్లో ముందుగా బీఆర్ఎస్ గెలిచినట్లు చెప్పి.. తర్వాత కాంగ్రెస్ గెలిచినట్లు ప్రకటించారు. ఒక్క మహబూబాబాద్ జిల్లాలోనే కాదు, దాదాపు అన్ని జిల్లాల్లో ఇలాంటివి జరిగాయి. కాంగ్రెస్ ఎన్ని జిమ్మిక్కులు చేసినా బీఆర్ఎస్ మంచి ఫలితాలు రాబట్టిందంటే ప్రజల్లో మార్పు వచ్చిందని అర్థం. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్లే అయినా అప్పుడే తిరుగుబాటు మొదలైంది' అని కేటీఆర్ చెప్పారు.

## వేధింపులు వారి డ్రెస్సింగ్ వల్ల కాదు.. మగవాడి క్రూరత్వం వల్ల

### ఆడపిల్లలకి నేనెప్పుడు అండగా ఉంటా :నాగబాబు

**హైదరాబాద్ :** గత మూడు రోజులుగా సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారిన హీరో శివాజీ వ్యాఖ్యలు తీవ్ర చర్చకు దారి తీసిన విషయం తెలిసిందే. హీరోయిన్ల డ్రెస్సింగ్ సెన్స్‌పై శివాజీ చేసిన కామెంట్స్‌పై ఇప్పటికే ఆయన క్షమాపణలు చెప్పినా, ఈ వివాదం మాత్రం ఇంకా చల్లారలేదు. తాజాగా జనసేన నేత, నటుడు నాగబాబు ఈ అంశంపై ఘాటుగా స్పందిస్తూ శివాజీ వ్యాఖ్యలను తీవ్రంగా తప్పుబట్టారు. వీడియో ద్వారా స్పందించిన నాగబాబు, మహిళలు మోడ్రన్ డ్రెస్ ధరించడం వారి వ్యక్తిగత హక్కు అని స్పష్టం చేశారు. "నేను జనసేన కార్యకర్తగా , ఎమ్మెల్సీగా, నటుడిగా కూడా కాదు? ఒక సాధారణ మనిషిగా మాట్లాడుతున్నా. ఆడపిల్లలు ఎలా ఉండాలి, ఏ డ్రెస్ వేసుకోవాలి అని చెప్పే హక్కు ఎవరికీ లేదు. ఇది రాజ్యాంగ విరుద్ధం" అని ఆయన అన్నారు. సమాజం ఇప్పటికీ పురుషాధిక్య ఆలోచనలతోనే నడుస్తోందని వ్యాఖ్యానించారు.ఆడపిల్లలపై జరిగే వేధింపులు వారి డ్రెస్సింగ్ వల్ల కాదని, అది మగవాడి క్రూరత్వం, పశుబలమే కారణమని నాగబాబు స్పష్టంగా చెప్పారు. "ఆడపిల్ల ఏ డ్రెస్ వేసుకున్నా అది వారి ఇష్టం. తప్పు అక్కడ కాదు. చెడ్డ ఆలోచనలున్న మనుషుల దగ్గరే సమస్య ఉంది. మహిళలకు సరైన రక్షణ కల్పించలేని ప్రభుత్వ వైఫల్యమే ఇది" అని మండిపడ్డారు. ఇలాంటి విషయాల్లో మహిళల నుంచే కొందరు మద్దతు ఇవ్వడం తనకు బాధ కలిగిస్తోందని నాగబాబు చెప్పారు. "ప్రపంచం ఫ్యాషన్‌లో ముందుకు వెళ్తోంది. మనం ౦ఎ యుగంలోకి వచ్చాం. ఇంకా ఆడపిల్లలు ఇలా ఉండాలనే పాత ఆలోచనలను ఖండించాలి. ఆడదాన్ని అవమానించిన ఎవరూ బాగుపడలేదు" అని హెచ్చరించారు.మహిళలకు గౌరవం ఇవ్వాలి, భద్రత కల్పించాలి అనే విషయాలపై మాట్లాడాలి తప్ప డ్రెస్సింగ్ సెన్స్‌పై వ్యాఖ్యలు చేయడం సరికాదని నాగబాబు స్పష్టం చేశారు. ఈ అంశంపై తన గొంతు ఎత్తకుండా ఉంటే తానే తప్పు చేసినవాడినని భావిస్తానని తెలిపారు. మిగతా వారు కూడా దీని గురించి మాట్లాడాలని నాగబాబు అన్నారు. అయితే తాను శివాజీని టార్గెట్ చేసి మాట్లాడడం లేదు. ఒకవేళ మీరు అలా అనుకుంటే నేను ఏం చేయలేను. నా సపోర్ట్ ఎప్పుడు ఆడపిల్లలకి ఉంటుందని నాగబాబు స్పష్టం చేశారు

## బిజినేపల్లిలో కవిత పర్యటన


**నాగర్ కర్నూల్ :** బిజినేపల్లి మండలంలోని వట్టెం రిజర్వాయర్, పంపు హౌస్ తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత శనివారం పరిశీలించారు. గతంలో వరదలో పంపు హౌస్ మునగడంతో భవిష్యత్ లో అలాంటి పరిస్థితి రాకుండా ఎలాంటి చర్యలు చేపట్టారు.. పంపు హౌస్ లో పంపుల డ్రై రన్ సహా ఇతర వివరాలు అడిగి తెలుసుకున్నారు.

## ప్రమాదాలకు గురి చేస్తున్న మాంజా దారాల అమ్మడం నిషేధం.

### జిల్లా కలెక్టర్ కె. హైమావతి

**సిద్దిపేట :** జిల్లాలో మాంజాదారాలను అమ్మే వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఒక ప్రకటనలో హెచ్చరించారు. గాలిపటాలను ఎగురవేయడానికి సాధారణ దారాలకు, బదులుగా మాంజా దారాలు ఉపయోగించడం మూలంగా మంజా ధారాలు తగిలి, తరచుగా వివిధ ప్రాంతాలలో వాహనదారులు, పశువులు, పక్షులు ప్రమాదాలకు గురి కావడం జరుగుతుందని ఇలాంటి సంఘటనలు జిల్లాలో జరగకుండా జిల్లాలోని వ్యాపారులు జిల్లావ్యాప్తంగా ఎక్కడ కూడా మాంజా దారాలను విక్రయించరాదని అన్నారు. ఆదేశాలను పాటించకుండా మంజాదారాలను అమ్మేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు. అలాగే అధికారులు జిల్లా వ్యాప్తంగా మాంజా దారాలు అమ్మకుండా నిగా పెట్టాలని సూచించారు.

## డ్రగ్స్ కేసుల వ్యవహారంపై దుమారం



**హైదరాబాద్ :** తెలంగాణలో డ్రగ్స్ కేసుల వ్యవహారంపై దుమారం రేగుతోంది. తాజాగా హీరోయిన్ రకుల్ ప్రీత్ సోదరుడు అమన్ ప్రీత్ డ్రగ్స్ కేసులో ఉన్నట్లుగా పోలీసులు తేల్చడంతో ఈ అంశంపై కేంద్ర మంత్రి బండి సంజయ్ స్పందించారు. అప్పట్లో ఐపీఎస్ అధికారి ఆకున్ సబర్వాల్ నేతృత్వంలో జరిగిన దర్యాప్తు ఏమైంది? సేకరించిన కీలక ఆధారాలు ఎటు పోయాయని ఆయన ప్రశ్నిస్తూ చేసిన ట్వీట్ వైరల్ గా మారింది. పోలీసు అధికారి అకున్ సభర్వాల్ బృందం నిందితులను విచారించినప్పుడు, వారు డ్రగ్ డీలర్లను మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు కుటుంబ సభ్యులతో సంబంధం ఉందని వాంగ్మూలాలు ఇచ్చారని బండి సంజయ్ ఆరోపించారు. కెసిఆర్ కుటుంబ సభ్యులు తమతో డ్రగ్స్ తీసుకున్నారని వారు స్పష్టంగా పేర్కొన్నారు. ఈ ప్రకటనలను ఆడియో, వీడియో ఆధారాలతో పాటు అధికారికంగా రికార్డ్ చేశారని ఆయన తెలిపారు. ఈ వాస్తవాలు బయటపడితే రాజకీయ పరిణామాలు తలెత్తుతాయనే భయంతో, కెసిఆర్ అకస్మాత్తుగా అకున్ సభర్వాల్‌ను అక్కడి నుంచి బదిలీ చేసి కేసును నీరుగార్చారన్నారు. ఆడియో రికార్డింగ్‌లు, వీడియో ఫుటేజ్‌లు, లిఖితపూర్వక ప్రకటనలతో సహా సేకరించిన అన్ని ఆధారాలను, తరువాత ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన సోమేశ్ కుమార్ అదుపులోకి తీసుకున్నారని ఆరోపించారు. ఆ ఆధారాలు ఇప్పుడు ఎక్కడ ఉన్నాయి? దానిని తదుపరి దర్యాప్తు బృందానికి ఎందుకు అప్పగించలేదు? దానిని కోర్టు ముందు ఎందుకు హాజరుపరచలేదని బండి సంజయ్ ప్రశ్నించారు. సోమేశ్ కుమార్‌ను వెంటనే కస్టడీలోకి తీసుకుని ప్రశ్నించాలని డిమాండ్ చేశారు. అప్పుడే ఈ డ్రగ్స్ కేసు వెనుక ఉన్న నిజం బయటపడుతుంది. కాంగ్రెస్ ప్రభుత్వం పండుగలు , నూతన సంవత్సర వేడుకల సమయంలో మాత్రమే డ్రగ్స్‌పై వ్యవహరిస్తుందా? మాదకద్రవ్యాలపై తీవ్రమైన, నిరంతర పోరాటం ఇలాగే ఉంటుందా? ఇంఉఒఇ బృందానికి దర్యాప్తు చేయడానికి సరైన అధికారం ఉందా? సమర్థులైన అధికారులు ఉన్నప్పటికీ, కొంతమంది డబ్బు కోసం మాదకద్రవ్యాల వ్యాపారులతో రాజీ పడ్డారని నాకు విశ్వసనీయ సమాచారం ఉంది. ఈ మోసాలకు ఎవరు జవాబుదారీ చెప్పాలన్నారు.




## శర్వానంద్ చేతుల మీదుగా 'కాగితం పడవలు' టీజర్ లాంచ్.. హార్ట్ టచింగ్ లవ్ స్టోరీ!

టాలీవుడ్ చార్మింగ్ స్టార్ శర్వానంద్ తాజాగా 'కాగితం పడవలు' చిత్ర టీజర్‌ను లాంచ్ చేసి చిత్ర యూనిట్‌కు తన శుభాకాంక్షలు తెలియజేశారు. ఎంజీఆర్ తుకారాం దర్శకత్వంలో వర్ధన్, కృష్ణప్రియ జంటగా నటించిన ఈ చిత్రాన్ని ఎస్ఎల్ఎన్ సినీ క్రియేషన్స్, ప్రణధి క్రియేషన్స్ మరియు నవ నారాయణ సినీ క్రియేషన్స్ బ్యానర్లపై కీర్తన నరేష్, టి.ఆర్. ప్రసాద్ రెడ్డి వెంకట్రాజుల, గాయిత్రమ్మ అంజనప్ప అత్యున్నత నిర్మాణ విలువలతో నిర్మించారు. టీజర్ విడుదల సందర్భంగా శర్వానంద్ మాట్లాడుతూ.. ఎలాంటి సినీ నేపథ్యం లేకపోయినా ప్యాషన్‌తో సినిమా తీసిన దర్శకుడు తుకారాంను అభినందించారు. టీజర్ చాలా నిజాయితీగా, ఆసక్తికరంగా ఉందని, హీరో వర్ధన్ తన మొదటి సినిమా అనిపించకుండా అద్భుతంగా నటించాడని ప్రశంసించారు. "ప్రేమ నిప్పులాంటిది.. అది జీవితానికి వెలుగునిచ్చే దీపం అవ్వచ్చు లేదా దహించే కార్చిచ్చు కావచ్చు" అనే డైలాగ్‌తో సాగిన ఈ టీజర్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటోంది. హీరో హీరోయిన్ల మధ్య కెమిస్ట్రీ, హార్ట్ టచింగ్ ఎమోషన్స్, %ూ×ూ%. నౌఫల్ రాజా అందించిన నేపథ్య సంగీతం మరియు రుద్రసాయి విజువల్స్ సినిమాపై అంచనాలను పెంచేశాయి. ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ ఎం. హిమ బిందు పర్యవేక్షణలో రూపొందిన ఈ చిత్రం త్వరలోనే థియేటర్లలో విడుదలకు సిద్ధమవుతోంది.

## స్టెప్పులతో అదరగొట్టిన చిరు-వెంకీ.. మన శంకరవరప్రసాద్‌గారు సాంగ్ ప్రోమో రిలీజ్

టాలీవుడ్ బాక్సాఫీస్ వద్ద ఈ సంక్రాంతికి అసలైన పూనకాలు రావడం ఖాయంగా కనిపిస్తోంది. సక్సెస్‌ఫుల్ డైరెక్టర్ అనిల్ రావిపూడి దర్శకత్వంలో మెగాస్టార్ చిరంజీవి కథానాయకుడిగా నటిస్తున్న చిత్రం 'మన శంకరవరప్రసాద్ గారు'. ఈ సినిమాలో విక్టరీ వెంకటేష్ ఒక కీలకమైన అతిథి పాత్రలో మెరవనుండటంతో అభిమానుల్లో అంచనాలు ఆకాశాన్ని తాకాయి. ఈ చిత్రం సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకు రాబోతుండగా.. తాజాగా సినిమా నుంచి మాస్ అప్‌డేట్‌ను పంచుకుంది చిత్రయూనిట్. ఈ సినిమా నుంచి 'ఆర్ యూ రెడీ' అంటూ సాగే పాట ప్రోమోను చిత్రబృందం విడుదల చేసింది. ఈ పాటలో చిరంజీవి తన మార్క్ గ్రేస్‌తో, వెంకటేష్ తనదైన స్టైల్‌తో సందడి చేస్తున్నారు. ఈ సాంగ్ ప్రోమో ప్రస్తుతం సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లో ఉంది. అభిమానులు ఎంతగానో ఎదురుచూస్తున్న ఈ కంప్లీట్ మాస్ సాంగ్‌ను డిసెంబర్ 30న విడుదల చేయనున్నారు.




## బిగ్‌బాస్ వల్ల నాగార్జునకి పెద్ద ఫ్యాన్ అయిపోయా : సంజన



"ఓ ఐదేళ్ళ క్రితం నా ప్రమేయం లేకుండా జరిగిన ఓ సంఘటన నా జీవితాన్ని,కెరీర్ ని ఒక కుదుపు కుదిపేసింది. అయితే స్వతహా నేను ఫైటర్ ని. అందుకే ప్రతికూల పరిస్థితులతో నేను పెద్ద పోరాటమే చేశాను. చివరికి విజేతగా నిలిచాను" అంటూ భావోద్వేగానికి లోనయ్యారు బిగ్ బాస్ సీజన్-9లో టాప్ 5 ఫైనలిస్ట్ గా నిలిచిన ప్రముఖ హీరోయిన్ సంజనా గర్లాని. ఒడిదుడుకుల్లో తన వెన్నంటి నిలిచిన తన కుటుంబానికి, శ్రేయోభిలాషులకు, అభిమానులకు ఆమె ఈసందర్బంగా కృతజ్ఞతలు తెలిపారు. బిగ్ బాస్ సీజన్ -9లో టాప్ 5 ఫైనలిస్ట్ గా నిలిచిన సంజన మీడియాతో ప్రత్యేకంగా సమావేశమై, బిగ్ బాస్ అనుభవాలను, అనుభూతులను పంచుకున్నారు. బిగ్ బాస్ నుంచి తాను ఎంతో నేర్చుకున్నానని, ఈ అనుభవంతో తన కెరీర్ లో ఫ్రెష్ ఇన్నింగ్స్ స్టార్ట్ చేయనున్నానని ఆమె తెలిపారు. ముఖ్యంగా జీవితంలో తాను మళ్ళీ గర్వంగా తలెత్తుకుని తిరిగేందుకు కారణంగా నిలిచిన బిగ్ బాస్ కి ఎప్పటికీ ఋణపడి ఉంటానని సంజనా ప్రకటించారు. బిగ్ బాస్ హోస్ట్ అక్కినేని నాగార్జునకు ఈ షోలో పాల్గొన్నాక మరింత పెద్ద ఫ్యాన్ అయిపోయానని ఆమె పేర్కొన్నారు. ఇకపై తెలుగు సినిమాలపై మరింత దృష్టి సారిస్తానని, ఇప్పటికే కొన్ని ఎంక్వైరీస్ వచ్చాయని అన్నారు. రెబల్ స్టార్ ప్రభాస్ "బుజ్జిగాడు మేడ్ ఇన్ చెన్నై"లో త్రిష చెల్లెలిగా నటించిన సంజనా.... ఆ చిత్రంలోని ఓ పాపులర్ డైలాగ్ చెప్పి, అభిమానులను అలరించారు. తనను సపోర్ట్ చేసిన ప్రతి ఒక్కరూ గర్వపడేలా ఇకపై నడుచుకుంటానని సంజనా అన్నారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన 'విజనరీ వౌస్' కి సంజనా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు



## సల్మాన్ 60వ బర్త్‌డే.. చిరంజీవి స్పెషల్ విషెస్

బాలీవుడ్ స్టార్ హీరో సల్మాన్ ఖాన్ నేడు (డిసెంబర్ 27న) 60వ పుట్టినరోజు జరుపుకుంటున్నాడు. ఈ సందర్భంగా అతడికి పలువురు ప్రముఖులు పర్సనల్‌గా, సోషల్ మీడియా వేదికగా బర్త్‌డే విషెస్ తెలియజేస్తున్నారు. తాజాగా టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవి తన స్నేహితుడికి ఎక్స్ (ట్విటర్) వేదికగా విషెస్ తెలియజేశారు.

హ్యాపీ బర్త్‌డే

నా ప్రియమైన సోదరుడికి 60వ పుట్టినరోజు శుభాకాంక్షలు. ఈ అద్భుతమైన మైలురాయిని చేరుకున్న సల్లూభాయ్‌కు నా హృదయపూర్వక శుభాకాంక్షలు. ఈ ఏడాది ఆయురారోగ్యాలతో పాటు అపారమైన సంతోషం, ప్రేమ పొందాలని మనసారా కోరుకుంటున్నాను. నువ్వు లక్షలాదిమందికి ఒక ఇన్‌స్పిరేషన్.. నిన్ను స్నేహితుడని పిలవడం మాలాంటివారికి దక్కిన అదృష్టం.

ఎంజాయ్ చెయ్

నువ్వు మరెన్నో విజయాలు అందుకోవాలి, సుఖసంతోషాలతో గడపాలి. ఈ ప్రత్యేకమైన రోజును హ్యాపీగా ఎంజాయ్ చెయ్ అంటూ సల్లూ భాయ్‌తో దిగిన ఫోటో షేర్ చేశారు. కాగా చిరంజీవి నటించిన 'గాడ్ ఫాదర్' మూవీలో సల్మాన్ ఖాన్ అతిథి పాత్రలో కనిపించాడు. సినిమాల విషయానికి వస్తే చిరంజీవి ప్రస్తుతం 'విశ్వంభర', 'మన శంకర వరప్రసాద్‌గారు' మూవీస్ చేస్తున్నారు. సల్మాన్.. 'బ్యాటిల్ ఆఫ్ గల్వాన్' మూవీ చేస్తున్నాడు.

## రూ. 1800 కోసం ఆ పని చేశా.. ఈ క్షణం చనిపోయినా ఓకే : అరియానా



అరియానా గ్లోరీ.. తెలుగు ప్రేక్షకులకు పరిచయం అక్కర్లేని పేరు ఇది. ఆర్జీవీని ఇంటర్వ్యూలో చేసి బోల్డ్ యాంకర్ గా గుర్తింపు తెచ్చుకున్న అరియానా, ఆ క్రేజ్‌తోనే బిగ్ బాస్ షోలో కంటెస్టెంట్‌గా ఎంపికైంది. బిగ్‌బాస్ నాలుగో సీజన్‌లో పాల్గొని..తనదైన ఆటతీరుతో అందరిని ఆకట్టుకుంది. ఈ షో నుంచి బయటకు వచ్చిన తర్వాత పలు వెబ్ సిరీస్‌లు, సినిమాలతో పాటు టీవీ షోలు కూడా చేస్తూ బీజీ అయిపోయింది. తాజాగా ఈ బోల్డ్ బ్యూటీ ఓ టీవీ చానల్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో తన సినీ కెరీర్‌తో పర్సనల్ లైఫ్ గురించి ఆసక్తికర విషయాలు షేర్ చేసుకుంది.

అందుకే పేరు మార్చుకున్నా నా అసలు పేరు అరియానా కాదు. మా అమ్మనాన్నలు నాకు అర్చన అని పేరు పెట్టారు. అయితే కష్టాలు ఎక్కువ అవ్వడంతో నేనే పేరు మార్చుకున్నా. అరియానా పేరుతో ఇప్పుడు హ్యాపీగా ఉన్నాను. మన జీవితంలో ఏం జరగాలో ముందే రాసిపెట్టి ఉంటుంది. నేను అనుకోకుండా యాంకర్ అయ్యాను. ఒక రోజు నేను, మా చెల్లి టీవీ చూస్తుంటే.. యాంకర్స్ కావలెనన్న ప్రకటన వచ్చింది. అది చూసి నేను ఆడిషన్స్‌కి వెళ్లాను. అదృష్టం కొద్ది సెలెక్ట్ అయ్యాను. అక్కడ నుంచి చిన్న చిన్న అవకాశాలతో ఈ స్థాయికి చేరుకున్నాను. డబ్బుల కోసం నేను రకరకాల జాబులు చేశా. లైన్‌లో నిలబడి పన్నీరు చల్లేందుకు కూడా వెళ్లాను. అప్పుడు నాకొచ్చే జీతం రూ. 1800 మాత్రమే. రూమ్ రెంట్ రూ. 3000. ఒకసారి అద్దె కట్టేందుకు డబ్బులు జమ చేయగా.. ఓ అమ్మాయి దొంగతనం చేసింది. దీంతో చాలా ఇబ్బంది పడ్డా. డబ్బులు సరిపోకపోవడంతో ఒకేసారి ఐదారు జాబులు చేశా. ఇప్పుడు నేను బెటర్ పొషిషన్‌లో ఉన్నాను. ఇక నీకు ఏ దేవుడు అంటే ఇష్టం అని యాంకర్ అడిగిన ప్రశ్నకు సమాధానం చెబుతూ.. 'మా అమ్మ నన్ను క్రిస్టియన్‌లా పెంచింది. కానీ ఈ మధ్య నాకు సుబ్రహ్మణ్య స్వామి అంటే చాలా ఇష్టం పెరిగింది. ఆయన ప్రత్యక్షమై ఏం కావాలని అడిగితే.. నన్ను తీసుకెళ్లిపో అని చెబుతా. దేవుడే వచ్చి అడిగాక ఇంకేముంది?. నేను ఇప్పుడు చాలా హ్యాపీగా ఉన్నా. ఇప్పటికిప్పుడు చనిపోయినా నాకు ఓకే' అని అరియానా ఎమోషనల్‌గా చెప్పుకొచ్చింది.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,